లక్ష్యం
సమస్యమీది...! పరిష్కారం మాది..!
'లక్ష్యం దిన పత్రిక' పాఠకుల అభిరుచి మేరకు ఓ వినుత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టనుంది.
మీ ప్రాంత అభివృద్ధి నేపథ్యంలో వెనుకుబాటుతనానికి కారణాలు ఫోటోతో ఒక చిన్న కామెంట్ పెడితే రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఆయా ప్రాంత 'లక్ష్యం' పాత్రికేయ బృందం పరిశీలించి వార్త రూపంలో పత్రికాముఖంగా సమస్యను రాజకీయ, అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కార దిశగా కృషి చేస్తుంది.
ప్రజాచైతన్యమే లక్ష్యం గా ....
మీ ముందుకు వస్తున్నది. ఇంక ఎందుకు ఆలస్యం..!
జనరల్ మేజర్, గ్రూప్ లక్ష్యం ఆఫ్ మీడియా
సంప్రదించవలసిన మొబైల్ నెంబర్ : 7093410700

ప్రజా చైతన్యమే...
# లక్ష్యం
తెలుగు దినపత్రిక

లక్ష్యం విలేఖరులు కావలెను లక్ష్యం TV NEWS
లక్ష్యం దిన పత్రిక 13 వసంతాలు పూర్తిచేసుకొని14 వ వసంతంలో అడుగిడిన నేపధ్యంలో " తెలుగు రాష్ట్రాల్లో అపార అభిమానం పొంది ఎందరో పాఠకుల మానస పుత్రికగా వెలుగొందుతున్న లక్ష్యం తెలుగ దిన పత్రికకు"
తెలుగు రాష్ట్రాల్లో జిల్లా వారీగా బ్యూరో ఇంచార్జీలు కావలెను.
లక్ష్యం మాస పత్రికకు & లక్ష్యం టీవి కి జిల్లాలవారీగా బ్యూరో ఇంచార్జీలు కావలెను.
ప్రజా చైతన్యమే... లక్ష్యం తెలుగు దినపత్రిక
జనరల్ మేజర్, గ్రూప్ లక్ష్యం ఆఫ్ మీడియా
సంప్రదించవలసిన మొబైల్ నెంబర్ : 7093410700

ఎడిటర్ ఇన్ చీఫ్-మధుసూదనరావు చల్లా
Cell : 6302222748, 9492569010
Simultaneously circulated in Amaravathi, Hyderabad, Vijayawada, Nellore, Ongole, Guntur, Krishna, Chittoor, Kadapa & all Districts of Andhra Pradesh & Telangana.
సంపుటి:1 సంచిక:193 గురువారం 4-9-2025 పేజీలు : 8 వెల: 3/-

LEGAL AFFAIRS
All legal Affairs About Lakshyam Telugu Daily, Should be filled in Guntur Courts Only

### ఆర్థిక వనరులు పెంచుకునేలా

# ప్రత్యేక కార్యాచరణ



- బలహీనంగా ఉన్న స్థానిక సంస్థలకు ఊతమిస్తాం
- ఆదాయార్జన ఆధారంగా పంచాయతీల కేటగిరీ
- 5వ రాష్ట్ర ఆర్థిక సంఘం సమావేశంలో సీఎం చంద్రబాబు
- పంచాయతీ రికార్డుల ఆన్‌లైన్‌కు డిప్యూటీ సీఎం సూచన
- 2025-29 కాలానికి రాష్ట్ర ఆర్థిక సంఘం సిఫార్సులు



అమరావతి, సెప్టెంబర్ 3: (లక్ష్యంన్యూస్)
స్థానిక సంస్థల బలోపేతానికి కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాలు అందించే ఆర్థిక సాయంతో పాటు సొంత ఆదాయ వనరులు పెంచుకోవడం ద్వారా వేగంగా అభివృద్ధి సాధించడంపై అధికారులు దృష్టి పెట్టాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సూచించారు. వెనకబడిన, తలసరి ఆదాయం తక్కువ ఉన్న స్థానిక సంస్థలను కేటగిరీలుగా విభజించాలని ఆదేశించారు. దీంతో వాటికి ప్రత్యేక సాయం అందించే వీలు కలుగుతుందన్నారు. స్థానిక సంస్థల వర్గీకరణ ప్రక్రియను నిర్ణీత కాల వ్యవధిలో పూర్తి చేయాలని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సూచించారు. ఇందుకు అవసరమైన చట్టసవరణ చేయాల్సి ఉంటుందని అధికారులు తెలిపారు. బుధవారం సచివాలయంలో 5వ రాష్ట్ర ఆర్థిక సంఘం సభ్యులు ముఖ్యమంత్రితో సమావేశమయ్యారు. ఈ సమావేశంలో ఆర్థిక సంఘం సిఫారుసులను సీఎంకు అందజేశారు. స్థానిక సంస్థల బలోపేతానికి ఆర్థిక-ఆర్థికేతర అంశాలపై ఆర్థిక సంఘం సిఫార్సులు చేసింది.

**స్థానిక సంస్థల స్వయం సమృద్ధే లక్ష్యంగా**

ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ... 'పంచాయతీల అభివృద్ధికి ఏటా నరేగా సహా వివిధ రూపాల్లో సమకూరుతున్న నిధుల మొత్తాన్ని క్రోడీకరించాలి. పంచాయతీల నిర్వహణకు ఏ మేరకు అవసరాలు ఉన్నాయో గుర్తించాలి. ఈ ప్రక్రియను పూర్తి చేస్తే ఏ విధంగా సాయం అందించాలి...? స్థానిక సంస్థల్ని ఏ విధంగా బలోపేతం చేయాలి...? అనే అంశాలపై విధి విధానాలు రూపొందించడానికి వీలు కలుగుతుంది. ఉపాధి హామీ పథకం కింద పెద్ద ఎత్తున కేంద్రం నుంచి నిధులు వస్తున్నాయి. అయితే ఆ మేరకు ఆస్తుల కల్పన జరుగుతుందో, లేదో అనే విషయాన్ని నిరంతరం పరిశీలించుకోవాలి. స్థానిక సంస్థలు స్వయం సమృద్ధి సాధించేలా అధికారులు ప్రయత్నించాలి. ఇదే విధంగా పట్టణ స్థానిక సంస్థలనూ ఆర్థికంగా బలోపేతం చేస్తూ, మరిన్ని ఆదాయార్జన మార్గాలను అన్వేషించాలి. కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న ఫైనాన్స్ కమిషన్ నిధులతో పాటు, రాష్ట్ర ప్రభుత్వం కూడా మ్యాచింగ్ గ్రాంట్ ఇచ్చే నిధులను కొంత మేర పెంచితే వాటిని స్థానిక సంస్థలు సద్వినియోగం చేసుకోవాల్సి ఉంటుంది. అలాగే, వనరులు తక్కువగా ఉండి... సామాజికంగా వెనకబడి ఉన్న స్థానిక సంస్థల్ని ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వం పైన ఉంది. ఇదే సమయంలో స్థానిక సంస్థలు బాధ్యతాయుతంగా వ్యవహరించేలా అవగాహన కల్పించాలి. నిధులు తీసుకోవడంతో పాటు, వాటిని సద్వినియోగం చేసుకునేలా స్థానిక ప్రజాప్రతినిధులు వ్యవహరించాలి.

**ప్రజలకు ప్రత్యక్షంగా సేవలందించేది**

స్థానిక సంస్థలు. దీనిని దృష్టిలో పెట్టుకుని స్థానిక సంస్థల్లో పని చేసే ఉద్యోగులు, ప్రజాప్రతినిధులు విధులు నిర్వర్తించాలి. స్థానిక సంస్థల్లో విధులు నిర్వహించే వారు సమర్ధవంతంగా పని చేస్తే... ప్రభుత్వానికి మంచి పేరు వస్తుంది. ఆర్థిక సంవత్సరం చివరికి పంచాయతీల్లోనూ, పట్టణాభివృద్ధి సంస్థల్లోనూ ఆడిటింగ్ పూర్తి చేయాలి.' అన్నారు.

**ఆదాయాలు-బకాయిల లెక్కలు తేల్చండి..**

2019 నుంచి 2024 మధ్య కాలంలో స్థానిక సంస్థలు ఆస్తి పన్నుల వసూళ్లు ఎంత జరిగాయి...? ఇంకెంత బకాయిలు ఉన్నాయో...? లెక్కలు తేల్చాలని అధికారులకు ఉప ముఖ్యమంత్రి సూచించారు. ప్రజలు చెల్లించే పన్నుల వివరాలు ప్రతీది ఆన్‌లైన్ చేయాలని నిర్దేశించారు. గ్రామాల్లో పౌల్ట్రీ పరిశ్రమలకు సంబంధించిన వివిధ అంశాలపై పూర్తి స్థాయిలో అధ్యయనం చేయాలని చెప్పారు. గ్రామ ప్రజలకు, పౌల్ట్రీ పరిశ్రమలకు ఇబ్బందిలేని విధానాన్ని తీసుకురావాలన్నారు.స్థానిక సంస్థల రిసోర్స్ గ్యాప్-రాష్ట్ర ఆర్థిక సంఘం నివేదికఆర్థికంగా రాష్ట్రం కొన్ని సవాళ్లు ఎదుర్కొంటోందని 5వ రాష్ట్ర ఆర్థిక సంఘం పేర్కొంది. 2023-24 ఆర్థిక సంవసత్సరాన్ని పరిశీలిస్తే రాష్ట్ర సొంత ఆదాయం కన్నా జీతాలు, పెన్షన్లు, వడ్డీ చెల్లింపులకు ఖర్చు పెట్టే మొత్తం 111 శాతంగా ఉందని వెల్లడించింది. అంతేకాకుండా... రాజధాని నిర్మాణం, సూపర్ సిక్స్ సంక్షేమ పథకాల అమలు వంటి లక్ష్యాలు ఉన్నాయని స్పష్టం చేసింది. 2025-26 నుంచి 2029-30 వరకు పంచాయతీరాజ్ సంస్థల రిసోర్స్ గ్యాప్ రూ.7,033 కోట్లు ఉంటుందని ఆర్థిక సంఘం లెక్క తేల్చింది. అలాగే ఇదే కాలానికి పట్టణ స్థానిక సంస్థల రిసోర్స్ గ్యాప్ రూ.2,016 కోట్లుగా ఉంది. అలాగే ఆస్తి పన్నుల డిమాండ్-కలెక్షన్ మధ్య భారీ వ్యత్యాసం ఉందని చెప్పింది.విద్యుత్ బిల్లులు చెల్లించని గత ప్రభుత్వంజూన్ 2024 వరకు గత ప్రభుత్వం చెల్లించకుండా వదిలేసిన గ్రామ పంచాయతీల విద్యుత్ బిల్లులు రూ.5,851.58 కోట్లు ఉన్నాయి. గ్రామ పంచాయతీలకు వివిధ రూపాల్లో నిధుల సమీకరణ రూ.2,617 కోట్లుగా ఉంది. ఇందులో అత్యధికంగా సెంట్రల్ ఫైనాన్స్ కమిషన్ అందిస్తున్న గ్రాంట్స్ రూపంలోనే ఉన్నాయి. ఆ తర్వాత ఆస్తి పన్నులతో ఎక్కువ నిధులు సమకూరుతున్నాయి. పంచాయతీరాజ్ సిబ్బందికి ఏటా జీతాల రూపంలో రూ.393.77 కోట్లు, మున్సిపల్ సిబ్బందికి రూ.1,672.45 కోట్లు ప్రభుత్వం ఖర్చు చేస్తోంది. ఈ సమావేశంలో రాష్ట్ర 5వ ఆర్థిక సంఘం ఛైర్ పర్సన్ రత్నకుమారి, సభ్యులు ప్రసాదరావు, కృపారావు సహా ఆర్థిక, పంచాయతీరాజ్, మున్సిపల్ శాఖలకు చెందిన ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

### జవాన్ల సాహసాలను..

# సువర్ణాక్షరాలతో లిఖించాలి




(న్యూఢిల్లీ నుంచి)
కేంద్ర హోం మంత్రి అమిత్‌షా ఆపరేషన్ బ్లాక్ ఫారెస్ట్ లో భద్రతా బలగాల సాహసాలను ప్రశంసించారు. నక్సల్స్ వ్యతిరేక ఆపరేషన్లలో భద్రతా బలగాల సాహసాలను చరిత్ర లో సువర్ణాక్షరాలతో లిఖించాలని అన్నారు . హోం మంత్రి బుధవారం నాడు తన నివాసంలో సీఆర్‌పీఎఫ్, ఛత్తీస్‌గఢ్ పోలీసులు, డీఆర్‌జీ, కోబ్రా బెటాలియన్లను, మరియు వారి కుటుంబ సభ్యులను సన్మానించారు. అమిత్‌షా ఈ విషయాన్ని సోషల్ మీడియా 'ఎక్స్'లో పోస్ట్ చేశారు. ఆపరేషన్ బ్లాక్ ఫారెస్ట్‌లో నక్సల్స్‌తో పోరాడిన సీఆర్‌పీఎఫ్, ఛత్తీస్‌గఢ్ పోలీసులు, డీఆర్‌జీ, కోబ్రా జవాన్లను వారి కుటుంబ సభ్యులతో సహా కలుసుకుని సన్మానించినట్టు ఆ పోస్ట్‌లో అమిత్‌షా తెలిపారు ఈ విషయాన్ని అమిత్‌షా సోషల్ మీడియా 'ఎక్స్'లో పోస్ట్ చేశారు.

# చైనా విక్టరీ డే వేడుకలు..

## - హాజరైన 26దేశాల అధ్యక్షులు

(చైనా నుంచి)
బీజింగ్‌లో సైనిక కవాతు జరిగింది. ఈ వేడుకకి రష్యా అధ్యక్షుడు పుతిన్, ఉత్తర కొరియా అధ్యక్షుడు కిమ్ జోంగ్ ఉన్, చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ సహా 25 దేశాధినేతలంతా హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి ఉత్తర కొరియా నేత కిమ్ బుల్లెట్ ప్రూఫ్ రైల్లో ప్రయాణించి బీజింగ్ చేరుకున్నారు. కొందరు అధికారులతో కలిసి ప్రయాణం సాగించారు. 2023 తర్వాత దేశం విడిచి రావడం ఇదే తొలిసారి. అమెరికా, దాని మిత్ర దేశాల నుంచి తీవ్ర ఒత్తిడి ఉన్న కారణాన ఉత్తర కొరియా.. చైనా, రష్యా మద్దతు కోసం



ప్రయత్నిస్తోంది. ఇందులో భాగంగానే రష్యాకు కిమ్ సైనికులను కూడా పంపించారు.

# మాజీ మంత్రి ధర్మాన హితవు..



**రాజమండ్రి (లక్ష్యంన్యూస్)**
రాజమండ్రి సెంట్రల్ జైల్లో రిమాండ్ లో ఉన్న వైసిపి ఎంపీ మిధున్ రెడ్డిని ములాఖాత్ లో కలిసి వచ్చిన మాజీ మంత్రి ధర్మాన ప్రసాదరావు మీడియాతో మాట్లాడుతూ మిధున్ రెడ్డిని దోషిగా పోలీసులు అధికారులు, రాజకీయ నాయకులు నిర్ధారించకూడదని హితవు పలికారు. కూటమి ప్రభుత్వం ప్రత్యర్థులు అందరినీ దోషులుగా చూపించాలని ప్రయత్నిస్తుందని ధర్మాన ప్రసాదరావు ఆరోపించారు. మిథున్ రెడ్డికి బెయిల్ వస్తుందని ఆశిస్తున్నానని అన్నారు. మిథున్ రెడ్డికి రాజకీయంగా చాలా మంచి భవిష్యత్తు ఉందని ఆశాభావం వ్యక్తం చేశారు. నాయకులు అరెస్టులు రాజకీయాల్లో సహజమేనని అన్నారు. బెయిల్ రాకుండా చేయడం కోసమే ఛార్జ్ షీట్ వేయట్లేదని అన్నారు.

# జీఎస్టీ కౌన్సిల్ 56వ సమావేశం..

(న్యూఢిల్లీ నుంచి )
జీఎస్టీ కౌన్సిల్ 56వ సమావేశం బుధవారం నాడు రాజధాని ఢిల్లీలో ప్రారంభమైంది. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అధ్యక్షతన జరిగే 2 రోజుల సమావేశంలో వస్తువులు సేవల పన్ను (జీఎస్టీ) రేట్ల ప్రతిపాదనలు సంస్కరణలపై చర్చించనున్నారు. ఈ సమావేశానికి ముందే, ప్రతిపక్షాలు పాలించే 8 పెద్ద రాష్ట్రాలు తమ ఉమ్మడి వ్యూహాన్ని రూపొందించడానికి జీఎస్టీ కౌన్సిల్‌లో ముఖ్య సమావేశాన్ని నిర్వహించాయి.తమిళనాడు, తెలంగాణ, పంజాబ్, పశ్చిమ బెంగాల్, హిమాచల్ ప్రదేశ్, కర్ణాటక, జార?ండ్ రాష్ట్రాల ఆర్థిక మంత్రులు లేదా ప్రతినిధులు ప్రతిపక్షాల ఈ సమావేశంలో పాల్గొన్నారు. ప్రతిపక్ష రాష్ట్రాలు ఒక ఉమ్మడి ఎజెండా లో ఉన్నాయి, దీనిని వారు కౌన్సిల్ సమావేశంలో పూర్తి శక్తితో లేవనెత్తడానికి సిద్ధమవుతున్నారు. రాష్ట్రాల అతిపెద్ద, అతి ముఖ్యమైన డిమాండ్ ఏమిటంటే GST పరిహార సెస్సును కొనసాగించడం.వాస్తవానికి, జూలై 1, 2017న దేశంలో GST అమలులోకి వచ్చినప్పుడు, అనేక రాష్ట్రాలు తమ పాత పన్నులు రద్దు చేయబడుతున్నందున తాము భారీ పన్ను నష్టాలను చవిచూస్తామని భయపడ్డాయి. ఆ సమయంలో, GST అమలు తర్వాత వారి ఆదాయం ఏటా 14 శాతం కంటే తక్కువ పెరిగితే, ఆ నష్టాన్ని కేంద్ర ప్రభుత్వం రాబోయే 5 సంవత్సరాలకు (అంటే జూన్ 2022 వరకు) భర్తీ చేస్తుందని కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలకు తెలిపింది. కానీ కరోనా మహమ్మారి పరిస్థితుల దృష్ట్యా, దీనిని మార్చి 2026 వరకు పొడిగించారు.కరోనా కాలంలో రాష్ట్రాలకు సహాయం చేయడానికి కేంద్ర ప్రభుత్వం ? 2.69 లక్షల కోట్ల రుణం తీసుకుంది. ఈ రుణాన్ని తిరిగి చెల్లించడానికి, పరిహార సెస్‌ను మార్చి 2026 వరకు పొడిగించారు. కానీ ఇప్పుడు బలమైన GST వసూళ్ల కారణంగా, ప్రభుత్వం అక్టోబర్ 2025 నాటికి ఈ రుణాన్ని తిరిగి చెల్లించే మార్గంలో ఉంది. అటువంటి పరిస్థితిలో, ఈ సమావేశంలో, పరిహార సెస్‌ను 2025 అక్టోబర్ 31 వరకు నిలిపివేయవచ్చు. మరి, ప్రతిపక్ష రాష్ట్రాలు తమ ఆర్థిక పరిస్థితి ఇంకా బాగా లేదని చెబుతున్నాయి. కేంద్ర ప్రభుత్వం ఈ పరిహారాన్ని ఆపివేస్తే, వారి సంక్షేమ పథకాలను నిర్వహించడం మరియు అభివృద్ధి పనులు చేయడం కష్టమవుతుంది. అందువల్ల, ఈ 8 రాష్ట్రాలు కలిసి 'పరిహార సెస్' వ్యవస్థను రాబోయే కొన్ని సంవత్సరాలు పొడిగించాలని GST కౌన్సిల్‌లో గట్టిగా డిమాండ్ చేస్తాయి..

### అమరావతిలో పొట్టి శ్రీరాములు

# స్మృతివనంఏర్పాటు..



2లో

- ప్రాణత్యాగం చేసి కోట్లాది మంది తెలుగు వారికి దారిచూపిన వ్యక్తి పొట్టి శ్రీరాములు
- పొట్టి శ్రీరాములు గారి స్మృతివనం ఏర్పాటుకు అన్ని విధాల సహకరిస్తాం
- విగ్రహం ఏర్పాటు కేవలం కమిట్ మెంట్ మాత్రమే కాదు.. నాకో ఎమోషన్!
- ఆయన్ను స్ఫూర్తిగా తీసుకుని అనుకున్నది సాధించాలి
- అమరావతిలో పొట్టి శ్రీరాములు కాంస్య విగ్రహం, స్మృతివనం, ఆడిటోరియం నిర్మాణానికి శంకుస్థాపన చేసిన మంత్రి నారా లోకేష్

**అమరావతి (లక్ష్యంన్యూస్)**
ప్రాణత్యాగం చేసి కోట్లాది మంది తెలుగువారి దారిచూపిన వ్యక్తి పొట్టి శ్రీరాములు గారని, పొట్టి శ్రీరాములు గారి స్మృతివనం ఏర్పాటుకు అన్ని విధాల సహకారం అందిస్తామని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం, అమరజీవి పొట్టి శ్రీరాములు మమోరియల్ ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో అమరావతిలోని తుళ్లూరు-పెదపరిమి మధ్య ప్రభుత్వం కేటాయించిన 6.8 ఎకరాల విస్తీర్ణంలో 58 అడుగుల పొట్టి శ్రీరాములు కాంస్య విగ్రహంతో పాటు ఆడిటోరియం, స్మృతివనం నిర్మాణానికి మంత్రి నారా లోకేష్ శంకుస్థాపన చేశారు. అనంతరం అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళలు అర్పించారు. జ్యోతి ప్రజ్వలన చేశారు. పొట్టి శ్రీరాములు గారిపై రూపొందించిన ఏవీని వీక్షించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన బహిరంగ సభలో మంత్రి లోకేష్ ప్రసంగిస్తూ.. వాసవీమాతాకి జై. మహాత్మాగాంధీ గారు దేశానికి స్వాతంత్ర్యం సాధిస్తే.. పొట్టి శ్రీరాములు గారు తెలుగుజాతికి గుర్తింపు సాధించిన వ్యక్తి. గాంధీ గారిని ఫాదర్ ఆఫ్ నేషన్ అంటే.. పొట్టి శ్రీరాములు గారిని ఫాదర్ ఆఫ్ లింగ్విస్టిక్ స్టేట్స్ అంటారు. కొన్నిదీపాలు వెలుగునిస్తాయి. కొన్ని దీపాలు దారిచూపిస్తాయి. ప్రాణత్యాగం చేసి కోట్లాది మంది తెలుగు ప్రజల కోసం దారిచూపించిన దీపం పొట్టి శ్రీరాములు గారు. ఈ రోజు ఆయన 58 అడుగుల విగ్రహం ఏర్పాటుకోసం మనందరం శంకుస్థాపన చేసేందుకు వచ్చాం. విగ్రహంతో పాటు ఆడిటోరియం, మెమోరియల్, మ్యూజియం, మినీ థియేటర్ ను 6.8 ఎకరాల్లో మన అమరావతి ప్రజా రాజధానిలో ఏర్పాటుచేసేందుకు ఇక్కడకు విచ్చేశాం.

పొట్టి శ్రీరాములు గారి ప్రాణత్యాగం వల్లే ఆంధ్ర రాష్ట్రం ఏర్పడిందికేవలం విగ్రహం ఏర్పాటు మాత్రమే కాకుండా.. మొత్తం ప్రాజెక్టు పూర్తిచేసే బాధ్యత తీసుకోవాలని దూండి రాకేష్ ను కోరుతున్నా. 58 అడుగుల విగ్రహం ఎందుకు అని మనం అనుకోవచ్చు. దీనివెనుక చరిత్ర ఉంది. పొట్టి శ్రీరాములు గారు భాషా ప్రయుక్త రాష్ట్రం కోసం 58 రోజుల పాటు ఆమరణ నిరాహార దీక్ష చేశారు. ఆయన ప్రాణత్యాగం వల్లే ఆంధ్ర రాష్ట్రం ఏర్పడింది. దీంతో పాటు నెహ్రూ గారు ఫజల్ అలీ కమిషన్ ఏర్పాటుచేశారు. ఆ కమిషన్ వల్ల తమిళనాడు, కేరళ, కర్ణాటక, మహారాష్ట్ర, గుజరాత్ రాష్ట్రాలు కూడా ఏర్పడ్డాయి. పొట్టి శ్రీరాములు త్యాగం వల్ల ఒక్క ఆంధ్ర రాష్ట్రమే కాకుండా భాషా ప్రయుక్త

### నాణ్యతా లోపం లేకుండా

# పనులు చేపట్టాలి



**అమరావతి (లక్ష్యంన్యూస్)**
ట్రాన్స్ కో ప్రాజెక్టులు త్వరితగతిన పూర్తి చేసి నిర్మాణ వ్యయం తగ్గించాలని, ప్రాజెక్టులు పూర్తి చేసేందుకు కాంట్రాక్టర్లతో సమావేశం నిర్వహించాలని అధికారులకు మంత్రి గొట్టిపాటి రవికుమార్ సూచించాను. ప్రాజెక్టు నిర్మాణ పనుల్లో నాణ్యతా లోపం లేకుండా పనులు చేపట్టాలని, రూ.6వేల కోట్లతో చేపట్టిన ప్రాజెక్టులు 2027నాటికి పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు . సీఆర్డీఏలో అండర్ గ్రౌండ్ కేబుల్ వ్యవస్థ విషయంలో ఆయా శాఖల అధికారులతో సమన్వయం చేసుకుని ముందుకెళ్లాలని, సీఆర్డీఏ పరిధిలో జరిగే నిర్మాణాలకు అత్యాధునిక టెక్నాలజీని వినియోగించాలని అన్నారు ఆక్వా రైతులకు చేయూతనిచ్చేలా సబ్ స్టేషన్ల నిర్మాణం చేపట్టాలని చెప్పడం జరిగింది. ప్రధానంగా ఉత్తరాంధ్ర ప్రాంతంలో ప్రజలు ఎదుర్కొంటున్న ట్రిప్పింగ్ సమస్యకు పరిష్కారం చూపాలని ఆదేశించారు విశాఖపట్నంలో ఏర్పాటు కానున్న డేటా సెంటర్లు, ఇతర పరిశ్రమలకు నాణ్యమైన విద్యుత్ అందించేందుకు చర్యలు చేపట్టాలని, విజయవాడ, వైజాగ్ లో ఏర్పాటుకానున్న మెట్రోకు కావాల్సిన విద్యుత్ సౌకర్యంపై అధికారులతో చర్చించారు. 20,30 ఏళ్ల నాటి పాత సబ్ స్టేషన్లలో మెయింటినెన్స్ పై దృష్టి సారించాలని, విద్యుత్ శాఖలో ఖాళీల భర్తీపై అధికారులతో చర్చించారు. ఇప్పటికే విద్యుత్ శాఖలో ఖాళీల భర్తీకి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సుముఖత వ్యక్తం చేయడం జరిగింది. రాష్ట్రంలో మెరుగైన విద్యుత్ వ్యవస్థను ఏర్పాటు చేసి, నాణ్యమైన విద్యుత్ ను అందించడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందిఅనిఅన్నారు.

# సంపాదకీయం

## అగ్రరాజ్యానికి సైలెంట్‌గాషాక్

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత్‌పై విధించిన 50% సుంకాలు ఎగుమతి రంగాన్ని తీవ్రంగా ప్రభావితం చేస్తున్నాయి. ఈ సుంకాలు భారత వస్త్రాలు, రసాయనాలు, ఆభరణాలు, ఆక్వా రంగాలపై గణనీయమైన ఒత్తిడిని తెచ్చాయి. అయినప్పటికీ, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈ సుంకాలపై బహిరంగంగా స్పందించకుండా, నిశ్శబ్దంగా వ్యూహాత్మక చర్చలకు పరిమితమయ్యారు. మోదీ కాళ్లబేరానికి వస్తాడని భావించిన ట్రంప్‌కు భంగపాటే ఎదురైంది. ఇది భారత దీర్ఘకాలిక వ్యూహాత్మక స్వయంప్రతిపత్తిని గుర్తు చేసింది. భారత్ అమెరికా ఒత్తిడికి లొంగకుండా ఇతర దేశాలతో సంబంధాలను బలోపేతం చేసే దిశగా అడుగులు వేస్తోంది. దీంతో సైలెంట్‌గా అగ్రరాజ్యానికి షాక్ ఇవ్వబోతోంది.అగ్రరాజ్యానికి కోపం వస్తే చాలు ఒకప్పుడు ఇండియా ఇబ్బంది పడేది. అగ్రరాజ్యం ఇబ్బంది పడకుండా నడుచుకునేది. తన ఇబ్బంది పడినప్పటికీ అగ్రరాజ్యానికి ఏమీ కాకుండా చూసుకునేది. శ్వేత దేశం నుంచి అధ్యక్షుడు లేదా ఆ స్థాయి వ్యక్తులు వస్తే ఇండియాలో ఒక రకమైన వాతావరణం నెలకొనేది. అధ్యక్షుడి సేవలో తరించేందుకు మన దేశ వ్యవస్థలు పోటీపడేవి. రాష్ట్రపతి, ప్రధానమంత్రి.. ఇతర మంత్రులు వంగి వంగి సలాం చేసేవారు. అయితే ఇప్పుడు పరిస్థితి మారిపోయింది. అగ్రరాజ్యం అంటే సులభంగా తీసుకునే స్థాయికి భారత్ వచ్చేసింది.ట్రంప్ రెండోసారి అధ్యక్షుడు అయిన తర్వాత అగ్రరాజ్యం విధివిధానాలలో పూర్తిగా మార్పులు వచ్చాయి. ముఖ్యంగా వాణిజ్యం విషయంలో ట్రంప్ అడ్డగోలుగా నిర్ణయాలు తీసుకుంటున్నారు. భారత్ అంటే చాలు మండిపడుతున్నారు. టారిఫ్ ల శాతాన్ని పెంచుకుంటూ పోతున్నారు. మొదట్లో అమెరికా తీసుకుంటున్న నిర్ణయం వల్ల మనదేశంలో ఇబ్బందికరమైన వాతావరణం తలెత్తింది. అగ్రరాజ్యం విధిస్తున్న షరతులను భారత్ ఎలా తట్టుకుంటుంది అనే అనుమానం అందరిలోనూ మొదలైంది. అయినప్పటికీ భారత్ 7.8% వృద్ధిరేటును నమోదు చేయడం విశేషం. ఇదే విషయాన్ని సగర్వంగా భారత ప్రధాని ప్రపంచ వేదికల ముందు చెప్పడం గమనార్హం.. సెమికాన్ ఇండియా 2025 సదస్సులో భారత ప్రధాని చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు ప్రపంచ వ్యాప్తంగా చర్చనీయాశంగా మారిపోయాయి. గ్లోబల్ పరంగా చూసుకుంటే ఒక రకమైన వాతావరణం ఉంది. కొనుగోలు శక్తి తగ్గిపోయింది. ఉత్పత్తి కూడా పడిపోయింది. నిరుద్యోగం తారస్థాయికి చేరుకుంది. ఇలాంటి స్థితిలో భారత్ సూపర్ వృద్ధిరేటును నమోదు చేయడం గొప్ప విషయమని భారత ప్రధాని పేర్కొన్నారు. కొంతమంది విచ్ఛిన్నకారులు ఆర్థికంగా ఇబ్బంది పెట్టడానికి ప్రయత్నించినప్పటికీ భారత్ స్థిరంగా నిలబడిందని ప్రధానమంత్రి కొనియాడారు.మేక్ ఇన్ ఇండియాలో భాగంగా మైక్రో ప్రాసెసర్ చిప్ లను తయారుచేసి భారతదేశం ప్రపంచ దేశాలకు షాక్ ఇచ్చింది. భారతదేశం విక్రం 32 బిట్ ప్రాసెసర్, 4 చిప్స్ తయారు చేసింది. ఇది తొలి మైక్రో ప్రాసెసర్ చిప్.. దీనిని ఇస్రో సెమీ కండక్టర్ ల్యాబ్ డెవలప్ చేసింది.. వాహక నౌకల్లో.. కఠినమైన పరిస్థితుల్లో పనిచేసే విధంగా దీనిని రూపొందించారు. సెమీ కండక్టర్ ఎకో సిస్టం ను ఇది పెంపొందిస్తుంది.. అయితే దీనిని కేవలం 3.5 సంవత్సరాల వ్యవధిలోనే భారత్ రూపొందించడం పట్ల ప్రధాని హర్షం వ్యక్తం చేశారు. ఇక మన దేశంలో ఐదు సెమీ కండక్టర్ల నిర్మాణం అత్యంత వేగంగా జరుగుతోంది. దీనివల్ల టెక్నాలజీ మీద భారత్ మరింత గ్రిప్ సాధించనుంది. అగ్రరాజ్యం షరతులు విధించినప్పటికీ.. భారత్ ఏ మాత్రం భయపడలేదు. అంతే కాదు తన ఉత్పత్తులను ఇతర దేశాలకు ఎగుమతి చేసుకునే మార్గాలను సుగమం చేసుకుంది. అందువల్లే మోడీలో ఈ స్థాయిలో కాన్ఫిడెన్స్ పెరిగింది. అది భారతదేశాన్ని మరింత ఆర్థికంగా శక్తివంతంగా మార్చేందుకు సహకరిస్తోంది.శాంఘై సహకార సంస్థ (ఎస్‌సీవో) సమావేశంలో భారత ప్రధాని నరేంద్ర మోదీ పాల్గొనడం, భారత్?చైనా సంబంధాల్లో కొత్త అధ్యాయాన్ని సూచిస్తుంది. 2020లో గల్వాన్ లోయలో జరిగిన ఘర్షణ తర్వాత దెబ్బతిన్న భారత్?చైనా సంబంధాలు, ఇటీవలి కాలంలో స్థిరీకరణ దిశగా సాగుతున్నాయి. ఈ సమావేశంలో మోదీ, చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్‌లు పరస్పర విశ్వాసం, ఆర్థిక సహకారం ఆధారంగా సంబంధాలను బలోపేతం చేయాలని నిర్ణయించారు. ఈ సందర్భంగా, రెండు దేశాలు సరిహద్దు వివాదాలపై చర్చలను కొనసాగించడం, విమానాలు పునరుద్ధరించడం, వీసా నిబంధనలను సడలించడం వంటి చర్యలను చేపట్టాయి. ఈ చర్యలు ట్రంప్ సుంకాలకు ప్రతిస్పందనగా భారత వ్యూహాత్మక ఆలోచనను ప్రతిబింబిస్తాయి, ఇది అమెరికాపై ఆధారపడకుండా ఆసియా, ఆగ్నేయాసియా దేశాలతో వాణిజ్య సంబంధాలను విస్తరించే దిశగా సాగుతోంది.2020 గల్వాన్ లోయ ఘర్షణలో భారత సైనికులు ప్రదర్శించిన పోరాట పటిమ చైనాకు భారత సైనిక సామర్థ్యాన్ని స్పష్టం చేసింది. గడ్డకట్టే చలిలోనూ భారత సైనికులు చూపిన ధైర్యం, చైనాతో సమాన స్థాయిలో చర్చలు జరిపేందుకు భారత్‌కు ఆత్మవిశ్వాసాన్ని ఇచ్చింది. ఈ ఘటన తర్వాత, ఇరు దేశాల మధ్య సరిహద్దు వివాదాలపై చర్చలు కొనసాగుతున్నాయి, ఇవి శాంతి, స్థిరత్వాన్ని కాపాడే దిశగా ముందుకు సాగుతున్నాయి. ఈ సందర్భంలో, భారత్ తన సైనిక, ఆర్థిక శక్తిని ఉపయోగించి, చైనాతో సమతుల్య సంబంధాలను నిర్మించే ప్రయత్నంలో ఉంది, అదే సమయంలో అమెరికా ఒత్తిడిని తట్టుకుంటోంది.భారత్ తలొగ్గకపోవడంతో ట్రంప్ ఇప్పుడు మరో ఎత్తుగడ వేశారు. భారత్?ఇజ్రాయెల్ మధ్య ఆయుధ సాంకేతికత బదిలీని నియంత్రించాలని భావిస్తున్నప్పటికీ, భారత్ ఇప్పటికే ఇజ్రాయెల్ డ్రోన్‌లను ఆపరేషన్ సిందూర్ వంటి కార్యక్రమాల్లో విజయవంతంగా ఉపయోగించింది. ఇది భారత్ యొక్క సాంకేతిక సామర్థ్యాన్ని, ఇజ్రాయెల్‌తో బలమైన భాగస్వామ్యాన్ని సూచిస్తుంది. అదే విధంగా, ట్రంప్ యూరోపియన్ యూనియన్‌ను భారత్‌పై సుంకాలు విధించమని ప్రోత్సహిస్తున్నప్పటికీ, యురోపియన్ యూనియన్ దీనికి సుముఖంగా లేదు. 2002 గుజరాత్ అల్లర్ల తర్వాత అమెరికా, యురోపియన్ యూనియన్ ఆంక్షలు విధించినప్పటికీ, 2007లో యూరోపియన్ యూనియన్ ప్రతినిధులు గుజరాత్‌లో పర్యటించి, అమెరికా ఒత్తిడి లేకుండా వాణిజ్య ఒప్పందాలు కుదుర్చుకున్నారు. ప్రస్తుతం, రష్యా నుంచి దిగుమతి చేసుకున్న గ్యాస్‌ను భారత్ యురోపియన్ యూనియన్‌కు ఎగుమతి చేస్తోంది, ఇది యూరోపియన్ యూనియన్‌తో బలమైన వాణిజ్య సంబంధాలను సూచిస్తుంది. ఈ నేపథ్యంలో, ట్రంప్ సుంకాల వ్యూహం యూరోపియన్ యూనియన్‌పై ప్రభావం చూపే అవకాశం తక్కువ.భారత్ గతంలో 1998 అణు పరీక్షల తర్వాత, 2002 గుజరాత్ అల్లర్ల తర్వాత అమెరికా, యూరోపియన్ యూనియన్ ఆంక్షలను ఎదుర్కొంది. అయినప్పటికీ, ఈ ఆంక్షలను అధిగమించి, 2014లో అమెరికా మోదీని రెడ్ కార్పెట్‌తో స్వాగతించింది. ఈ చరిత్ర భారత్ విదేశీ ఒత్తిళ్లను తట్టుకునే సామర్థ్యాన్ని చూపిస్తుంది. ప్రస్తుత ట్రంప్ సుంకాల సవాల్‌ను కూడా భారత్ వ్యూహాత్మకంగా ఎదుర్కొంటోంది. ఎస్‌సీవో సమావేశంలో చైనాతో సంబంధాలను బలోపేతం చేయడం, ఆగ్నేయాసియా దేశాలతో వాణిజ్యాన్ని విస్తరించడం, ఇజ్రాయెల్, యూరోపియన్ యూనియన్‌లతో సహకారాన్ని కొనసాగించడం ద్వారా భారత్ తన స్వయంప్రతిపత్తిని నిరూపిస్తోంది.?

## విజయవంతంగా వినాయక చవితి వేడుకలు



బాపట సెప్టెంబర్3

(లక్ష్యంన్యూస్ )

బాపట్ల పట్టణం, 17వ వార్డు, ఎస్ ఎన్ పి అగ్రహారంలో శ్రీ వెంకటేశ్వర స్వామి గుడి వద్ద మాస కళ్యాణ్ చక్రవర్తి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయక చవితి వేడుకలు విజయవంతంగా ముగిశాయి. ఈ వేడుకల కోసం శ్రీ లక్ష్మీ గణపతి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుని వద్ద భక్తులు ఐదు రోజుల పాటు ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆరవ రోజు కమిటీ సభ్యులు 1700 మందికి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం వినాయకుని నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమానికి సహకరించిన దాతలకు, 13, 17 వార్డుల ప్రజలకు, మహిళలకు శ్రీ లక్ష్మీ గణపతి ఉత్సవ కమిటీ తరపున మహిళా టీమ్ ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపింది. ఈ కార్యక్రమంలో మనాలి రాజా, కత్తుల మేఘనాథ్, దూళిపూడి నాగరాజు, ఓబినేని చింటూ, సూర్య, గంగు శిరీష్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు ప్రపంచ పేపర్ బోయ్స్ దినోత్సవం




నగరం నిద్రపోతున్న వేళ... తొలి కోడి కూతకు ముందే అతడు మేల్కొంటాడు.రవి కిరణాలు ప్రసరించక మునుపే.. ఎముకలు కొరికే చలిలోనూ ప్రపంచాన్ని గుప్పిట పట్టి ఆ సంగతులన్నింటినీ ఇంటింటికీ చేరవేస్తాడు. తానెవరో కూడా కన్పించక... ఇలా వచ్చి, అలా వెళ్లిపోతాడు. పేరుకు మాత్రమే అతడు పేపర్ బాయ్...కానీ, అతడో సామాజిక సారథి.. వార్తా పత్రికలను పాఠకులకు చేర్చే నిత్య నూతన వారధి. అతనికి కూడా ఒక రోజు వుందోచ్.. ఈరోజు ప్రపంచ పేపర్ బోయ్స్ దినోత్సవం. తొలి పేపర్ బాయ్‌గా గుర్తింపు పొందిన బార్నీ ఫ్లాహెర్టీ జయంతిని పురస్కరించుకొని ప్రతి ఏటా సెప్టెంబరు 4న అంతర్జాతీయ పేపర్‌బాయ్ దినోత్సవం జరుపుతున్నారు. మొట్టమొదటి పేపర్ బాయ్ అమెరికాకు చెందిన బార్నీ ఫ్లాహెర్టీ. ఆ రోజుల్లో పేపర్ వెయ్యాలంటే అక్కడి ప్రజలు నామోషీగా భావించేవారు. బార్నీ మాత్రం డిగ్నిటీ ఆఫ్ లేబర్ అన్నట్టు తన పరిస్థితికి తగ్గట్టు తాను పేపర్ బాయ్‌గా చేస్తే తనకు ఖర్చులకు డబ్బులు వస్తాయని అనుకున్నాడు. అనుకున్నదే తడవుగా పేపర్ బాయ్ గా చేరిపోయాడు. 1833 నాటికి అతడి వయస్సు 10 సంవత్సరాలు. ఆయన అప్పట్లో న్యూయార్క్ సన్ పేపర్ వేసేవాడు. తెల్లవారకముందే దిన పత్రిక ఇంటికి చేరవేస్తుండడంతో ఇతర పేపర్ల వినియోగదారులు సైతం బార్నీ వేసే న్యూయార్క్ సన్ పేపర్‌నే కోరుకున్నారు. దీంతో అనతికాలంలోనే ఆ పత్రిక చందాదారులు రెట్టింపయ్యారు. బార్నీ అనంతరం మరికొందరు పేపర్ బాయ్‌గా చేరినా వారందరికీ అతడే ఆదర్శంగా నిలిచారు. బార్నీ సేవలు గుర్తించిన పత్రికా యాజమాన్యం అతడికి మరిన్ని బాధ్యతలు అప్పగించింది. పేపర్ బాయ్‌గా చాలా మంది పాఠకుల హృదయాల్లో స్థానం సంపాదించిన బార్నీ పుట్టినరోజు (సెప్టెంబర్ 4)ను ఆయా పత్రికా సంఘాల నాయకులు పేపర్ బాయ్స్ డే గా ప్రకటించారు. నాటి నుంచి ప్రపంచంలోని అన్ని పత్రికల యాజమాన్యాలు బార్నీ పుట్టిన రోజున పేపర్ బాయ్స్‌డేగా ఫాలో అవుతున్నాయి. ఇదిలా ఉండగా అమెరికాలోని హ్యూస్టన్‌లో టెక్సాస్ ప్రెస్ అసోస్సియేషన్ 125 వార్షికోత్సవం సందర్భంగా బార్నీ గౌరవార్థం అతడి కాంస్య విగ్రహాన్ని 2005లో ఏర్పాటు చేసింది. కత్తిమీద సాములాంటిదే పేపర్‌బాయ్ పని అంటే.. ఏదో పేపర్లు తీసుకొని ఉదయం ఇళ్ల వద్ద వేసి వెళ్లిపోతారని అనుకుంటారు అంతా. అయితే ఇందులో ఉన్న ఇబ్బందులు అన్నీ ఇన్నీ కావు. ఎందరో పాత్రికేయులు రేయింబవళ్లు శ్రమించి సేకరించిన వార్తలను సబ్‌ఎడిటర్లు సరిచేసి ముద్రణ ఆమోదయోగ్యంగా మలుస్తారు. ఆ తర్వాత ముద్రించబడ్డ దిన పత్రికలను పాఠకులకు చేరవేయాల్సిన బాధ్యత పేపర్‌బాయ్‌లదే. తెల్లవారు జామున 3.30 గంటలకు ముందే పేపర్‌బాయ్‌లు నిద్రలేచి సైకిల్‌పై బయలుదేరి పేపర్ కట్టలు వచ్చే పాయింట్లకు చేరుకుంటారు. దినపత్రికలను సర్దుకున్నాక పై అంతస్థులో ఉన్న ఇళ్లకు పేపర్‌ను ఎగర వేసేందుకు తాడుతోనూ, పేపర్‌నే పొట్లంగా మలిచి ఆ కట్టలను సైకిల్‌పై సర్దుకుని బయలు దేరుతారు. తమ ఖాతాదారులకు పత్రికలు వేసుకుంటూ ముందుకు సాగిపోతారు. పేపర్ వేసే క్రమంలో సైకిల్ లేదా ద్విచక్ర వాహనం మరమత్తులకు గురవడం, ఆరోగ్యం బాగలేక నిద్రలేవడం ఆలస్యమైతే ఇక తిట్ల దండకాలే. బిల్లులు సకాలంలో వసూలు చేయకపోతే ఏజెంట్లు జీతాలు ఇవ్వడంలో ఇబ్బందులకు గురిచేయడం ఇలా చాలా బాధలే ఉన్నాయి.... ఎందరో మహనీయులు: భారత రాష్ట్రపతిగా పనిచేసిన డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం విద్యార్థి దశలో పేపర్‌బాయ్‌గా పని చేశారు. తన విద్యార్థి దశలో పుస్తకాల ఖర్చుల కోసం తెల్లవారుజామునే లేచి ఇంటింటా పేపరు వేసేవారు. ఇక ప్రఖ్యాత జ్ఞానపీఠ్ అవార్డు గ్రహీత రావూరి భరద్వాజ కూడా పేపర్‌బాయ్‌గా పని చేశారు. స్వాతంత్రోద్యమం ఉవ్వెత్తున జరుగుతున్న రోజుల్లో బాలగంగాధర్ తిలక్ సైతం పీపుల్స్‌వార్ పత్రికకు కొన్నాళ్లపాటు పేపర్‌బాయ్‌గా పనిచేశారు. ఇలా చెప్పుకుంటూ పోతే ఎందరో మహనీయులు, మహాను బావులు పేపర్‌బాయ్‌లుగా పనిచేసిన వారే.

# స్వరాజ్య అనే పదం మొట్టమొదట వాడిన ధీరుడు దాదాభాయ్ నౌరోజీ

### -భారత జాతీయ కాంగ్రెస్ వ్యవస్థాపకులలో నౌరోజీ ఒకరు

### -నేడు ఈ స్వాతంత్ర్య సమరయోధుని జయంతి



భారత జాతీయ కాంగ్రెస్ స్థాపించక ముందునుంచే స్వాతంత్ర్యం కోసం గళమెత్తిన ధీరుడు, స్వరాజ్య అనే పదం మొట్టమొదట వాడిన గొప్ప స్వాతంత్ర్య సమరయోధుడు దాదాభాయ్ నౌరోజీ.దాదాభాయ్ నౌరోజీ మంచి విద్యావేత్త, మేధావి, పత్తి వ్యాపారి, తొలితరం రాజకీయ, సామాజిక నాయకుడు. ఇతను 1892 నుండి 1895 వరకు పార్లమెంట్ సభ్యుడిగా యునైటెడ్ కింగ్‌డమ్ హౌస్ ఆఫ్ కామన్స్ లో కొనసాగాడు. ఇతను అలాంటి గౌరవం పొందిన మొదటి ఆసియా వ్యక్తి. ఈయన ను గ్రాండ్ ఓల్డ్ మాన్ ఆఫ్ ఇండియా అని అంటారు. నౌరోజీ భారత జాతీయ కాంగ్రెస్ వ్యవస్థాపకులలో ఒకడు. నౌరోజీ, ఎ. ఓ. హ్యూమ్, దిన్షా ఎదుల్జీ వాచాతో కలిసి భారత జాతీయ కాంగ్రెస్ ను స్థాపించాడు.1886 నుండి 1887 వరకు, 1893 నుండి 1894 వరకు మరియు 1906 నుండి 1907 వరకు మూడు సందర్భాలలో దాని అధ్యక్షుడిగా పనిచేశాడు.ఇతను రాసిన పుస్తకం పావర్టీ అండ్ అన్‌బ్రిటిష్ రూల్ ఇన్ ఇండియా అనే పుస్తకం భారతదేశం నుండి బ్రిటన్ కు తరలిస్తున్న నిధుల గురించి మాట్లాడిన మొదటి పుస్తకం. భారతదేశంలో తొలితరం పారిశ్రామికవేత్తయైన జె.ఆర్.డి.టాటా లాంటి వారికి ఆయన మార్గదర్శి.నౌరోజీ 1825 సెప్టెంబరు 4 న, అప్పటి బొంబాయి రాష్ట్రంలోని నవసార (ప్రస్తుతం గుజరాత్) అనే ప్రాంతంలో ఒక పార్శీ కుటుంబంలో జన్మించాడు. అతని తండ్రి పలన్ జీదోరోజి జొరాష్ట్రియన్ మతపురోహితుడు. ఎల్ఫిన్ స్టోన్ పాఠశాలలో చదివాడు. బరోడా మహారాజు మూడవ శాయాజీరావు గైక్వాడ్ సహాయంతో కళాశాల విద్యనభ్యసించాడు. ఆయన 11 సంవత్సరాల వయసులో గుల్బాయిని వివాహం చేసుకున్నారు.తర్వాత తాను చదివిన కళాశాలలోనే గణిత శాస్త్రం, తత్వశాస్త్రం బోధించే ఆచార్యుడిగా నియమితుడయ్యాడు.విద్యారంగంలో కొనసాగుతూనే వాణిజ్యంలోకి కూడా అడుగుపెట్టాడు. వ్యాపార నిమిత్తం 1855 లో ఇంగ్లండు వెళ్ళిన నౌరోజీ భారతదేశపు స్థితిగతులను ఆంగ్లేయులకు విడమరిచి చెప్పాడు. అక్కడ కొంతమంది భాగస్వాములతో కలిసి కామా అండ్ కంపెనీ అనే సంస్థను ప్రారంభించాడు. ఆ కాలంలో బ్రిటన్ లో తొలి భారతీయ కంపెనీ అదే. ఆ కంపెనీ మద్యం, నల్లమందు వ్యాపారం చేస్తుండటంతో కొద్దికాలానికి అందులోనుంచి బయటకు వచ్చాడు. 1859 లో తానే స్వంతంగా దాదాభాయి నౌరోజీ కాటన్ ట్రేడింగ్ కంపెనీని ప్రారంభించాడు. ఆ బాధ్యతలు నిర్వహిస్తూనే లండన్ యూనివర్శిటీ కళాశాలలో గుజరాతీ ఆచార్యుడిగా నియమితుడయ్యాడు.భారతదేశపు రాజకీయాలు, సంస్కృతి, సాహిత్యం మొదలైన విషయాలు చర్చించేందుకు లండన్ ఇండియన్ సొసైటీని ప్రారంభించాడు. భారతీయులు పడుతున్న కష్టాలు గురించి తెలుసుకునేందుకు ఈస్టిండియా అసోసియేషన్ ఏర్పాటు చేశాడు. ఈ సంఘాల ద్వారా భారతీయులు పడుతున్న కష్టాలను గురించి ఆంగ్లేయులపై ఒత్తిడి తేవాలని అతని ఆలోచన. వివిధ సంఘాలను ఏకం చేసి 1885 లో భారత జాతీయ కాంగ్రెస్ ని ప్రారంభించడంలో ముఖ్యమైన పాత్ర పోషించాడు. దానికి మూడు సార్లు అధ్యక్షుడిగా పనిచేశాడు.ఒక కుటుంబంలో సమస్య వస్తే పిల్లలు తండ్రి వైపు ఎలా చూస్తారో, భారతదేశానికి సమస్య వస్తే అతని వైపు చూస్తుందని గాంధీ నౌరోజీని ప్రశంసించాడు.1892 లో నౌరోజీ లండన్ వెళ్ళి అక్కడి లిబరల్ పార్టీ తరపున పార్లమెంటుకు ఎన్నికయ్యాడు. అలా ఎన్నికైన తొలి భారతీయుడు. పార్లమెంటులో భారతీయుల స్థితిగతులను గురించి వివరిస్తూ, అక్కడి వారికి స్వయంప్రతిపత్తి కలిగించాలని తన గళం వినిపించాడు. బ్రిటన్ భారతదేశం నుంచి సంపదను తరలించుకుపోతూ దేశాన్ని ఎలా దివాలా తీయిస్తుందో ఒక పుస్తకం రాశాడు. ఆ ప్రభావంతో ఆంగ్లేయ ప్రభుత్వం భారత్ లో పరిపాలనా సంస్కరణలు చేపట్టింది. కాంగ్రెస్ లో రెండు వర్గాలుగా ఉన్న అతివాదులు, మితవాదులకు ఇష్టమైన వ్యక్తిగా పేరు పొందాడు. బాలగంగాధర తిలక్, గోపాలకృష్ణ గోఖలే లకు రాజకీయ గురువు.ఇతను 1917 జూన్ 30 న 91 ఏండ్ల వయసులో బొంబాయిలో మరణించాడు. నౌరోజీకి భారతదేశంలో.. యునైటెడ్ కింగ్‌డమ్ రెండింటిలోనూ మరణానంతరం గుర్తింపు లభించింది. 2014లో బ్రిటిష్ ప్రభుత్వం దాదాభాయ్ నౌరోజీ అవార్డులను ప్రవేశపెట్టింది, దీనిని యూకే-భారతదేశ సంబంధాలకు చేసిన కృషిని గౌరవించటానికి ఏర్పాటు చేసింది.ఇండియా పోస్ట్ 1963,1997, 2017లో ఆయన ఫోటోతో పోస్టల్ స్టాంపులను విడుదల చేసి ఆయనను స్మరించుకుంది.

# అమరావతిలో పొట్టి శ్రీరాములు స్మృతివనంఏర్పాటు..

(మొదటిపేజీ తరువాయి )





రాష్ట్రాలు మనదేశంలో ఏర్పడ్డాయి. సమాజంలో మార్పు కోసం అహర్నిశలు పోరాడారుఆయన ఆమరణ నిరాహార దీక్ష వల్ల దేశంలోనే పెను మార్పులువచ్చాయి. ఆయన కేవలం భాషా ప్రయుక్త రాష్ట్రాల కోసమే పోరాడలేదు. సమాజంలో మార్పు కోసం అహర్నిశలు పోరాడారు. మన దళిత సోదరులు ఆలయ ప్రవేశం కోసం పోరాడారు. వివిధ సామాజిక అంశాలపై ఐదు సార్లు నిరాహార దీక్షలు చేశారు. ఆయన ఏకంగా సబర్మతి ఆశ్రమానికి వెళ్లి గాంధీ తాత దగ్గర నుంచి అహింసను ఆయుధంగా చేసుకున్నారు. గాంధీ తాతనే పొట్టి శ్రీరాములు లాంటివారు పది మంది ఉంటే చాలు.. దేశానికి స్వాతంత్ర్యం ఒక్క ఏడాదిలోనే వచ్చేదని చెప్పారు. నమ్ముకున్న సిద్ధాంతం కోసం జీవితం త్యాగం చేసిన వ్యక్తి పొట్టి శ్రీరాములు గారునాలా లాంటి చాలా మంది మార్కుల కోసం పొట్టి శ్రీరాములు గారి గురించి పాఠ్యాంశాల్లో చదువుకున్నాం. కానీ ఆయన చేసిన కార్యక్రమాల వెనుక ఎంతో ఆలోచన, త్యాగం ఉందని గమనించాలి. మనం చాలా నేర్చుకోవాల్సి ఉంది. నమ్ముకున్న సిద్ధాంతం కోసం జీవితం త్యాగం చేశారు. ఈ రోజు ఒక్క మార్కు తక్కువ వస్తే ఆత్మహత్యలు చేసుకునే రోజులు. పొట్టి శ్రీరాములు గారి దగ్గర నుంచి పట్టుదల, కమిట్ మెంట్ నేర్చుకోవాలి. మనం ఏదైనా సాధించాలనుకుంటే తొలి అడుగు వేస్తే సమాజం మొత్తం మన వెనుక ఉంటుంది. ఇప్పుడు ప్రదర్శించిన వీడియోలో చూశాం. ఆయన దీక్షకు కూర్చొన్నప్పుడు చాలామంది రాలేదు. ఎప్పుడైతే ఆయన ఆరోగ్యం క్షీణించడం మొదలుపెట్టిందో ఆంధ్ర రాష్ట్రం మొత్తం ఆయన వెనుక వచ్చింది. చివరకు అంత్యక్రియలకు కూడా ఎవరినీ రానివ్వకుండా చేస్తే ఆనాటి పెద్దలు చేసే పరిస్థితి. పొట్టి శ్రీరాములు గారిని స్ఫూర్తిగా తీసుకుని అనుకున్నది సాధించాలి

ఇన్ని దశాబ్దాలైనా ఈ రోజు ఆయన్ను గుర్తుచేసుకుంటున్నామంటే.. ఆయన చేసిన త్యాగం వల్లే. మనం ఏ కార్యక్రమం చేసిన ఆయన్ను గుర్తుచేసుకోవాలి. ఆయన్ను స్ఫూర్తిగా తీసుకుని మనం అనుకున్నది సాధించాలి. పొట్టి శ్రీరాములు గురించి మాట్లాడుకుంటున్నప్పుడు ఆర్యవైశ్య సామాజిక వర్గం నుంచి కొణిజేటి రోశయ్య గారు నాకు గుర్తుకువస్తారు. రోశయ్య తాత ఎప్పుడైతే గవర్నర్ అయ్యారో ఏడాదికోసారి ఆయనతో మాట్లాడేవాడిని. రాజకీయాల్లో మీరు లేని లోటు తెలుస్తోందని ఆయనతో చెప్పా. మిమ్మల్ని చూసి పెరిగానని, ఏవిధంగా అసెంబ్లీలో పోరాడారో.. రాజశేఖర్ రెడ్డి గారికి, చంద్రబాబు గారికి మధ్య యుద్ధం జరుగుతుందంటే ఒక్కమాటతో దానిని చల్లబరిచేవారు, అది మీ గొప్పతనం, రాజకీయాల్లో ఇప్పుడు లేకుండా పోయిందని చెప్పాను. పొట్టి శ్రీరాములు గారి చరిత్రపై రీసెర్చ్ చేయాల్సిన అవసరం ఉందిరాష్ట్రం కోసం చాలా మంది పనిచేశారు. వారిని మనం గుర్తుచేసుకోవాల్సిన అవసరం ఉంది. ఈ రోజు స్మృతివనం ద్వారా మనం కేవలం వీడియోస్, ఫోటోస్ మాత్రమే కాకుండా ఒక చైయిర్ కూడా ఏర్పాటుచేసి పొట్టి శ్రీరాములు గారు సమాజానికి ఏవిధంగా పనిచేశారో, దానిపై రీసెర్చ్ చేయాల్సిన అవసరం ఉంది. దానికి వేదికపై ఉన్న పెద్దల సహకారం కోరుతున్నా. ఇప్పుడు ప్రదర్శించిన వీడియోలో పెద్దగా ఫోటోలు లేవు. ఆయన ఫోటోలన్నీ సేకరించాలి. లైబ్రరీ నుంచి బుక్స్ తీసుకువచ్చి వాటిని కాపాడుకోవాల్సిన అవసరం ఉంది. స్మృతివనం నిర్మించడమే కాదు.. ఒక చైయిర్ ఏర్పాటుచేసి ఆయన చరిత్రపై రీసెర్చ్ కూడా చేయాల్సిన అవసరం ఉంది.విగ్రహం ఏర్పాటు కేవలం కమిట్ మెంట్ మాత్రమే కాదు.. నాకో ఎమోషన్!పాదయాత్ర చేస్తున్నప్పుడు అమరావతిలో పొట్టి శ్రీరాములు విగ్రహం ఏర్పాటుచేయాలని ఆర్యవైశ్య సోదరులు కోరారు. అప్పుడే హామీ ఇవ్వడం జరిగింది. ఇది కమిట్ మెంట్ మాత్రమే కాదు.. ఇది నాకో ఎమోషన్. చేయాలనే తపన. పాదయాత్రలో మిమ్మల్ని కలిసిన తర్వాతనే ఆయన గురించి తెలుసుకున్నాను. అందుకే ఒక ఎమోషన్ తో మేం అందరం పనిచేస్తున్నాం. అన్నిరకాలుగా ట్రస్ట్ కు మేం సహకరిస్తాం, నిలబడతాం. కలిసికట్టుగా ముందుకు వెళ్లి ఎవరూ ఊహించనట్లుగా అద్భుతమైన స్మృతివనం ఏర్పాటుచేయాలని కోరుకుంటున్నాను. అమర్ రహే పొట్టి శ్రీరాములు గారు. ఆర్యవైశ్య కార్పొరేషన్ ఛైర్మన్ డూండి రాకేష్ మాట్లాడుతూ.. అమరావతిలో అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహం ప్రతిష్ఠించాలని, ఆడిటోరియం నిర్మించాలని చంద్రబాబు గారిని, మంత్రి నారా లోకేష్ ను కోరిన వెంటనే అంగీకరించారు. ఆ బాధ్యతను మంత్రి నారాయణ మీద వేసుకుని సీఆర్డీయే అధికారులతో మాట్లాడి స్థలం కేటాయించారు. వాసవీ కన్యాకాపరమేశ్వరి అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలని కోరితే చంద్రబాబు గారిని ఒప్పించి, పెనుగొండ పంపించి పట్టువస్త్రాలు సమర్పించిన ఘనత ఎన్డీయే కూటమిది. పొట్టి శ్రీరాములు గారి కాంస్య విగ్రహం కోసం అమరావతి నడిబొడ్డున 6.8 ఎకరాల స్థలం కేటాయించారు. రాబోయే మార్చి 16న 58 అడుగుల కాంస్య విగ్రహాన్ని మంత్రి నారా లోకేష్ తో ఆవిష్కరింపజేస్తామని మాట ఇస్తున్నా.మంత్రి టీజీ భరత్ మాట్లాడుతూ... మంత్రి లోకేష్ గారు గేమ్ చేంజర్. పొట్టి శ్రీరాములు గారి విగ్రహాన్ని ఆవిష్కరించాలని రాకేష్ కి ఆలోచన రావడం గొప్ప విషయం. ఇందుకు ధన్యవాదాలు. మా టీజీవీ గ్రూప్ తరపున మొదటి విరాళం రూ.కోటి అందిస్తున్నాం. ఇతర ఏ సహకారం కావాలన్నా అందిస్తాం. గత ఎన్నికల్లో 95 శాతం మంది ఆర్యవైశ్యులు కూటమికి ఓటేశారు. ఇతర రాష్ట్రాల్లో ఎక్కడా లేనివిధంగా నాకు కూడా మంచి శాఖ కేటాయించి గుర్తింపు ఇచ్చారు. మంత్రి పి.నారాయణ మాట్లాడుతూ.. హరిజనుల కోసం పొట్టి శ్రీరాములు గారు ఉద్యమాలు చేశారు. 58 రోజుల పాటు నిరాహార దీక్ష ఆంధ్ర రాష్ట్రం కోసం ప్రాణత్యాగం చేశారు. అలాంటి వ్యక్తికి విగ్రహం ఏర్పాటుచేయాలని లోకేష్ గారు సీఎం గారికి చెప్పగా వెంటనే ఆదేశాలు జారీ చేయడం జరిగింది. 6.8 ఎకరాలు కేటాయిస్తూ నిర్ణయం తీసుకోవడం జరిగింది. 2026 మార్చి 16 నాటికి స్మృతివనం నిర్మాణం పూర్తిచేస్తామని చెబుతున్నారు. సీఆర్డీయే తరపున అన్ని విధాల సహకారం అందిస్తాం. అనంతరం పొట్టి శ్రీరాములు గారి వారసులు నలుగురిని స్టేజి పైకి ఆహ్వానించి మంత్రి లోకేష్ వారిని శాలువాతో ఘనంగా సత్కరించారు. శంకుస్థాపన కార్యక్రమాన్ని పురస్కరించుకుని మంత్రి లోకేష్ కు రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ ఛైర్మన్ డూండి రాకేష్ పొట్టి శ్రీరాములు జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో మంత్రులు పి.నారాయణ, టీజీ భరత్, ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్ కుమార్, కుడా ఛైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులను
# వినియోగించుకోవాలి: వెంకట మురళి



**బాపట్ల సెప్టెంబర్3(లక్ష్యంన్యూస్)**
ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులను వినియోగించి ప్రజలు ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి అన్నారు. బుధవారం, స్థానిక కలెక్టరేట్లోని వీక్షణ సమావేశ మందిరంలో, ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులపై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,ప్రజా భాగస్వామ్య ప్రకృతి వ్యవసాయ విభాగం మరియు డి ఆర్ డి ఏ -వెలుగు వారు సమన్వయంతో ప్రతి మండల కేంద్రంలో మరియు జిల్లా కేంద్రంలో ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తుల విక్రయ కేంద్రాలను ప్రారంభించాలని ఆయన అన్నారు. పురుగుమందు అవశేషాలు లేని ఆరోగ్యకరమైన ఆకుకూరలు, కూరగాయలు, ఆహార ధాన్యాలు, పప్పు ధాన్యాలు, నూనెలు, మొదలగు గృహ వినియోగానికి అవసరమైన అన్ని ఉత్పత్తులను ప్రకృతి వ్యవసాయం చేసే రైతుల నుండి సేకరించి ఈ కేంద్రం లో విక్రయించాలని ఆయన తెలిపారు.విత్తనం విత్తిన నుండి పంట ఇంటికి వచ్చేవరకు ప్రకృతి వ్యవసాయ విధానంలో పండించిన పంటలకు రైతు సాధికార సంస్థ ద్వారా ఆర్గానిక్ సర్టిఫికేషన్ ఇవ్వడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఆర్గానిక్ సర్టిఫికేషన్ పొందిన వారి నుండి మాత్రమే ఈ ఉత్పత్తులను సేకరించాలని ఆయన తెలిపారు. ప్రజలు ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులను ఉపయోగించుట ద్వారా క్యాన్సర్ మధుమేహం, రక్తహీనత మరియు సంతానలేమి వంటి అనేక అనారోగ్యాల నుండి రక్షణ పొందవచ్చునని ఆయన తెలిపినారు.ప్రకృతి వ్యవసాయ విభాగం ద్వారా అమలు చేయుచున్న కార్యక్రమాల పై జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి సంబంధిత అధికారులను ఆరా తీశారు. ఆంధ్రప్రదేశ్ ప్రజా భాగస్వామ్య ప్రకృతి వ్యవసాయ విభాగం వారు నేషనల్ మిషన్ ఆన్ నేచురల్ ఫార్మింగ్ క్రింద గుర్తించిన 170 క్లస్టర్లలో అమలు చేయబోవుచున్న ప్రకృతి వ్యవసాయ కార్యక్రమాల విధివిధానాలపై జిల్లా వ్యవసాయ అధికారి జిల్లా కలెక్టర్ కు తెలిపారు.గతంలో 174 గ్రామ పంచాయతీలలో ప్రకృతి వ్యవసాయ కార్యక్రమాలు అమలు జరుగుతున్నాయని మరల కొత్తగా 273 గ్రామపంచాయతీలలో ప్రకృతి వ్యవసాయ కార్యక్రమాలను అమలు చేయడానికి ప్రణాళికలు రూపొందించడం జరుగుతుందని, ఈ కొత్త గ్రామపంచాయతీలలో పొదుపు సంఘాల ద్వారా గ్రామస్థులను కలసి ప్రకృతి వ్యవసాయ కార్యాచరణ ప్రణాళిక రూపొందించడం జరుగుతుందని జిల్లా వ్యవసాయ అధికారి సుబ్రహ్మణ్యేశ్వర రావు జిల్లా కలెక్టర్ కు వివరించారు. ఈ కార్యక్రమాల అమలుకు డి.ఆర్.డి.ఏ, వెలుగు, వ్యవసాయ, ఉద్యానవన మరియు పశుసంవర్ధక శాఖ అందరూ సమన్వయంతో పని చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో రైతు సాధికార సంస్థ, ఆంధ్రప్రదేశ్ ప్రజా భాగస్వామ్య ప్రకృతి వ్యవసాయ సంక్షిప్త మార్గదర్శిని, ప్రకృతి వ్యవసాయ విధానాల కరపత్రాలను జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఉద్యానవన శాఖ అధికారి ఫేక్ కలీం, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి వేణుగోపాల్, జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ సయ్యద్ అక్తర్ హుస్సేన్, ప్రకృతి వ్యవసాయ విభాగం అడిషనల్ డి పి యం జె. మోహన్, డి ఆర్ డి ఎ డి పి యం సరిత మరియు ప్రకృతి వ్యవసాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గోమాతలను హింసిస్తే చూస్తూ ఊరుకోము ఎమ్మార్పీఎస్ఎస్



**నరసరావుపేట సెప్టెంబర్ 03 (లక్ష్యం న్యూస్)::**
పల్నాడు జిల్లా నరసరావుపేట ఎమ్మార్పీఎస్ఎస్ కార్యాలయంలో జరిగిన సమావేశం లో మాదిగ రిజర్వేషన్ పోరాట సాధన సమితి బుంగ సంజయ్ మాదిగ ఆదేశాలు మేరకు పెదకూరపాడు అమరావతి మండలం అత్తులూరి గ్రామం కి చెందిన తుడుము కోటయ్య అనే వ్యక్తి ఆవులు పాకలు పీకి వేసిన వారి పై విచారణ జరిపి చట్ట ప్రకారము వారి పై చర్యలు తీసుకోవాలని ఉమ్మడి గుంటూరు,పల్నాడు జిల్లా అధ్యక్షులు చింతిరాల మీరయ్య మాదిగ డిమాండ్ చేసినారు అనంతరం మీడియాతో మాట్లాడుతూ గత 25 సంవత్సరాల నుంచి ఆ స్థలములో పాక వేసుకొని జీవనం సాగిస్తున్న ఎస్సీ మాదిగ కుటుంబం పై అన్యాయంగా కనీసం కొద్ది నెలలు గడువు కూడా ఇవ్వకుండా అన్యాయంగా ఆ గ్రామ అధికారులు పడవేయటం చాలా దారుణమైన పరిస్థితి ఏర్పడినది ఆ క్రమంలో నిజంగా ఆస్పత్రికి సంబంధించిన స్థలమైతే హాస్పిటల్ లో సెలక్షన్ అయిన నాటికి ఖాళీ చేయాలని చెప్పటం న్యాయం అలా జరగకుండా ఏదో ఒక నోటీస్ పేరు ఇచ్చి సమాధుల మధ్యలో ఉన్న ఆ పాక లో ఉన్నటువంటి నోరులేని జీవాలను బయటకు త్రోసివేసి అన్యాయంగా నోరులేని ఆవులను నిలువుల బజార్లో నిలబెట్టిన ఘనత ఈ అధికారుల ది ఇప్పటికీ ఐదు రోజుల నుంచి ఎండకి ఎండుతూ వానకు తడుస్తూ నోరులేని గోమాతలు అల్లాడిపోతుంటే ఆ గ్రామంలో ఉన్న అధికారులకి కనిపించట్లేదా ఆ నోరులేని జీవాలను అవి ఎండకి ఏమైనా జరిగితేవ ఎవరిది బాధ్యత అని ప్రశ్నించారు లేని పక్షంలో వచ్చే సోమవారం పల్నాడు జిల్లా కలెక్టరేట్లో జరగబోయే ప్రజా పరిష్కార వేదికలో ఖచ్చితంగా ఆవులను తీసుకొని గేటు ముందు కూర్చొని జిల్లా మొత్తానికి పిలుపునిచ్చి కచ్చితంగా ధర్నా చేస్తానని తెలిపారు ఎవరైతే అన్యాయంగా నిలబడి ఆ పాక తొలగించారు ఆ అధికారి కోటయ్య కు రెండు నెలల వ్యవధి ఇవ్వాలని లేనిపక్షంలో పెదకూరపాడు నియోజకవర్గ అమరావతి మండలం అత్తులూరు గ్రామం నుంచి ఎమ్మార్పీఎస్ఎస్ ఉద్యమాన్ని జిల్లా వ్యాప్తంగా తీసుకెళ్లి పల్నాడు జిల్లా నరసరావుపేట లో కలెక్టరేట్ ముందు ఆవులతో కలిసి జిల్లా వ్యాప్తంగా పిలిపించి ధర్నా నిర్వహిస్తామని తెలియజేశారూ ఈ కార్యక్రమంలో తుడుము



కోటయ్య, తుడుము నిర్మల, ఎమ్మార్పీఎస్ఎస్ రాష్ట్ర కమిటీ కంభంపాటి రమేష్, పాల్గొన్నారు.

# మహిళా శక్తిని చాటి చెప్పండి

- నేటి స్త్రీశక్తి కార్యక్రమాన్ని జయప్రదం చేయండి
- సీఎం చంద్రబాబుతోనే మహిళా సాధికారత
- ఈ విషయాన్ని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లండి
- పార్టీ కేడర్ సమావేశంలో గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్



**గుంటూరు సెప్టెంబర్ 3 లక్ష్యం ప్రతినిధి**
మహిళా సాధికారత కూటమి ప్రభుత్వంలోనే సాధ్యమని, స్త్రీశక్తి పథకం ద్వారా నారీమణుల ఆత్మగౌరవాన్ని పెంపొందించామని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే, అసెంబ్లీ మైనారిటీస్ కమిటీ చైర్మన్ నసీర్ అన్నారు. గురువారం గుంటూరు తూర్పు నియోజకవర్గ స్త్రీశక్తి కార్యక్రమానికి సంబంధించిన సన్నాహక సమావేశాన్ని బుధవారం స్థానిక తూర్పు శాసనసభ్యుల వారి కార్యాలయంలో కూటమి నేతలతో ఎమ్మెల్యే నసీర్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ సీఎం చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మహిళల ఆర్థికాభివృద్ధికి పెద్ద పీట వేశారని తెలిపారు. సూపర్ సిక్స్ పథకాలు చెప్పింది చెప్పినట్టు అమలు చేసిన ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కుతుందని అన్నారు. స్త్రీశక్తి పథకం అమలు ద్వారా బస్సుల్లో ఉచిత ప్రయాణానికి నాంది పలికారని, దీని ద్వారా మహిళా లోకం చాలా సంతోషంగా ఉందని అన్నారు. విద్యార్థినులు, మహిళా ఉద్యోగులకు స్త్రీశక్తి పథకం ద్వారా ప్రతి నెలా రూ.4 వేలు నుంచి రూ.5 వేల వరకు లబ్ధి చేకూరుతుందని తెలిపారు. రాష్ట్రంలో మహిళాభ్యుదయానికి ఉచిత కుట్టుశిక్షణతోపాటు కుట్టుమిషన్ల పంపిణీ చేస్తున్నట్లు వెల్లడించారు. దీని ద్వారా ఆయా కుటుంబాలకు మహిళలే ఆర్థిక దన్నుగా నిలుస్తున్నారని అన్నారు. ఈ విషయాలను గుంటూరు తూర్పు నియోజకవర్గ ప్రజలకు తెలియజేస్తూ స్త్రీ శక్తి కార్యక్రమానికి అధిక సంఖ్యలో తరలివచ్చేలా అవగాహన కల్పించాలని సూచించారు. ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి లబ్ధిదారులకు అందేలా చూడాల్సిన బాధ్యత పార్టీ కేడర్ దేనని స్పష్టం చేశారు. గుంటూరు తూర్పు నియోజకవర్గంలో మహిళలకు రుణాలు, ప్రభుత్వ పథకాలు చేరువయ్యేలా ప్రతి నిత్యం కృషి చేస్తున్నామని వివరించారు.

## మంగళగిరి-తాడేపల్లి పట్టణం
# ఓడిఎఫ్ ధృవీకరణకు సన్నాహాలు

**మంగళగిరి సెప్టెంబర్ 03 ( లక్ష్యం న్యూస్ ప్రతినిధి)**
మంగళగిరి తాడేపల్లి నగర పాలక సంస్థ కార్యాలయంలో బుధవారం జరిగిన సమీక్షా సమావేశంలో నగర పాలక సంస్థ కమిషనర్ ఆలీం భాష పట్టణాన్ని బహిరంగ మలవిసర్జన రహిత ప్రాంతంగా ప్రకటించేందుకు చేపట్టిన చర్యలపై చర్చ జరిగింది. విస్తృత సర్వే ఆధారంగా పట్టణాన్ని తాత్కాలికంగా ఓడిఎఫ్గా గుర్తించారు.ఈ స్థితిని శాశ్వతంగా ధృవీకరించేందుకు ప్రజల సూచనలు, పరిశీలనలు కీలకమని అధికారులు తెలిపారు. ఇందుకోసం సెప్టెంబర్ 14వ తేదీ వరకు గడువు నిర్ణయించారు. ఈ కాలంలో ఎక్కడైనా బహిరంగ మలవిసర్జన జరిగిన సంఘటనలు గమనించినా, లేదా ఏవైనా అభ్యంతరాలు ఉన్నా, వాటిని వ్రాతపూర్వకంగా లేదా హెల్ప్లైన్ నంబర్ 08645-295192కు తెలియజేయవలసిందిగా కోరారు.ప్రజల నుండి అందిన నివేదికలను పరిశీలించిన అనంతరం, సెప్టెంబర్ 15న ఓడిఎఫ్ స్థితిపై తుది ప్రకటన విడుదల కానుంది. ఎటువంటి సంఘటనలు నమోదు కాని పక్షంలో, పట్టణాన్ని శాశ్వతంగా ఓడిఎఫ్గా ప్రకటించి, ఉల్లంఘనలపై ప్రస్తుత చట్టాల ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని నగర పాలక సంస్థ కమిషనర్ ఆలీం భాష స్పష్టం చేశారు. పట్టణాన్ని పరిశుభ్రంగా, శాశ్వత ఓడిఎఫ్ స్థితిలో నిలుపుటకు ప్రతి పౌరుడు సహకరించాలని నగరపాలక సంస్థ కమిషనర్ అలీమ్ భాష విజ్ఞప్తి చేశారు.



## చింతయపాలెంలో
## ఘనంగా పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలు



**బాపట్ల సెప్టెంబర్3(లక్ష్యం న్యూస్)**
జనసేన పార్టీ అధినేత, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలు బాపట్ల నియోజకవర్గం, కర్లపాలెం మండలం, చింతయపాలెం గ్రామంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బాపట్ల నియోజకవర్గ జనసేన నాయకుడు విన్నకోట సురేష్ మరియు ఉమ్మడి గుంటూరు జిల్లా కార్యదర్శి గుంటుపల్లి తులసి కుమారి ముఖ్య అతిధులు గా హాజరయ్యారు. గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు, పిల్లలు కలిసి పవన్ కళ్యాణ్ పట్ల తమ అభిమానాన్ని చాటుకుంటూ, ఆయన చిత్రపటాన్ని ఏర్పాటు చేసి కొణిదల పవన్ కళ్యాణ్, నామధేయంతో జనకుల గోత్రనామాలతో పూజలు చేసి అనంతరం భారీ కేక్ను ఏర్పాటు చేశారు. విన్నకోట సురేష్ చేతుల మీదుగా కేక్ కట్ చేసి గ్రామ ప్రజలందరికి కేక్ లు పంచిపెట్టారు. అనంతరం గుంటుపల్లి తులసి కుమారి పవన్ కళ్యాణ్ చిత్రపటానికి పాలాభిషేకం చేసి తమ భక్తిని చాటుకున్నారు. ఈ సందర్భంగా విన్నకోట సురేష్ విద్యార్థులకు నోట్బుక్స్, పెన్నులు పంపిణీ చేసి వారిని ప్రోత్సహించారు. అనంతరం విన్నకోట సురేష్ మాట్లాడుతూ, పవన్ కళ్యాణ్ మీద చింతయపాలెం ప్రజలు చూపుతున్న అభిమానానికి కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే రోజుల్లో గ్రామంలో జనసేన పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన గ్రామ పెద్దలకు ప్రజలకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. భవిష్యత్తులో బాపట్ల నియోజకవర్గంలో జనసేన పార్టీ ఒక మహాశక్తిగా మారుతుందని, ఇందుకోసం అందరూ కలిసికట్టుగా కృషి చేయాలని ఆయన ఆకాంక్షించారు. ఈ వేడుకలు గ్రామ ప్రజల్లో ఉత్సాహాన్ని నింపాయి. ఈ కార్యక్రమంలో జనసేన కర్లపాలెం మండల అధ్యక్షుడు గొట్టిపాటి శ్రీకృష్ణ చింతయపాలెం గ్రామ అధ్యక్షుడు పెదమల్లు వెంకటేశ్వరరావు పెదమల్లు గంగరాజు, పెదమల్లు తాతయ్య, పెదమల్లు ఉదయ్ చంద్రావు, తోట శివరామకృష్ణ( చిన్న ), గోడంశెట్టి సత్యనారాయణ, మోహన్ రావు, ఏనుగు సుబ్బారావు, హైలు, శివరామకృష్ణ, వెంకటేశ్వరరావు,పండు వెంకయ్య, పానకాలు, పెదమల్లు అంకమ్మరావు, కోట నాగేశ్వరరావు, సాంబశివరావు, రౌతు మల్లికార్జున రావు, తన్నీరు కృష్ణమూర్తి, పెదమలు రజిని, తోట దుర్గా దేవి మరియు జనసేన వీర సైనికులు, మహిళా నాయకులు, టిడిపి బిజెపి నాయకులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## కాజ గ్రామం లో
# స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ



**మంగళగిరి సెప్టెంబర్ 03**
**( లక్ష్యం న్యూస్)**
ప్రజలకు సేవలను అత్యంతవేగంగా అందించడంలో సీఎం చంద్రబాబు దేశానికే ఆదర్శమని మండల టీడీపీ అధ్యక్షులు పల్లబోతుల శ్రీనివాసరావు అన్నారు. మంగళగిరి మండలం కాజ లో స్మార్ట్ రేషన్ కార్డులను అధికారులు, కూటమి నాయకులు పంపిణీ చేశారు. స్మార్ట్ రేషన్ కార్డులు అందుకున్న లబ్దిదారులు సీఎం చంద్రబాబు నాయుడు,కూటమి ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు.ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు పల్లబోతుల శ్రీనివాసరావు మాట్లాడుతూ టెక్నాలజీ అందిపుచ్చుకుని రాష్ట్ర ప్రజలకు అందించడంలో సీఎం చంద్రబాబు నాయుడు ప్రథమస్థానంలో ఉంటారని తెలిపారు.స్మార్ట్ రేషన్ కార్డుల ఆలోచన ద్వారా రాష్ట్రంలో కోట్ల మంది ప్రజలకు సులభరీతిలో సేవలు అందనున్నాయని చెప్పారు. గత ప్ర భుత్వంలో అడ్డగోలు ఆంక్షలు పెట్టి నిరుపేదల రేషన్ కార్డులు తీసేసిందని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో మంగళగిరి మండల తహసీల్దార్ దినేష్ రాఘవేంద్ర ,రాష్ట్ర పద్మశాలి వెల్ఫేర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ శ్రీ నందం అబద్ధయ్య, మంగళగిరి ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం చైర్ పర్సన్ గాదె పిచ్చిరెడ్డి, జనసేన, గ్రామ అధ్యక్షులు అప్పికట్ల వెంకటరత్నం నాయుడు, దానబోయిన రామరాజు , బిజెపి గ్రామ అధ్యక్షులు కారుమూరి శ్రీనివాస రెడ్డి, కుక్కమళ్ళ దానియేలు , చింకా కోటేశ్వర్రావు , కుక్కమళ్ళ విక్రమ్ బాబు , బి వి ఎల్ నారాయణ,రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## యువనేత బోగి
# జన్మదిన వేడుకలు...



**మంగళగిరి సెప్టెంబర్ 03 ( లక్ష్యం న్యూస్)**
పాత మంగళగిరి శ్రీకృష్ణ చైతన్య వృద్ధుల ఆశ్రమంలో నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు బోగి వినోద్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక తెలుగు యువత నాయకులు కట్టెపోగు రాజీవ్ ఆధ్వర్యంలో బుధవారం వృద్ధులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా రాష్ట్ర పద్మశాలియ కార్పొరేషన్ డైరెక్టర్ కందుల నాగార్జున హాజరై అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం నాగార్జున మాట్లాడారు. యువత అధ్యక్షుడిగా వినోద్ పట్టణ, నియోజకవర్గ పరిధిలో యువతను చైతన్యం చేస్తూ నాడు రాష్ట్ర మంత్రివర్యులు నారా లోకేష్ చేపట్టిన యువ గళం పాదయాత్ర విజయవంతం అవ్వడానికి ఎంతో కృషి చేశారన్నారు. గత ఏడాది జరిగిన ఎన్నికలలో పార్టీ విజయానికి అహర్నిశలు పనిచేశారన్నారు. ఈ కార్యక్రమంలో రేవేంద్రపాడు ఎంపీటీసీ సభ్యులు కొప్పుల మధుబాబు, తెలుగు యువత నాయకులు ఎండీ ఆరిఫ్, కె కాశీ విశ్వనాథ్, షేక్ అన్వర్, కలకోటి శివ, దేవరకొండ సాయి, రవి, ఛాను, నితిన్, సాయి, క్రోసూరు రామ్ గోపాల్, తుళ్లూరు సాయి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ కాళీయ మర్దన మహాగణపతి కు ప్రత్యేక పూజలు



**మాచర్ల లక్ష్యం ప్రతినిధి :**
స్థానిక ఓల్డ్ టౌన్ లోని చిన్న రామాలయం వీధిలో శ్రీ సీతారామ గణేష్ సేవకమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన శ్రీ కాళీయ మర్దన మహాగణపతి విగ్రహానికి సీనియర్ తెలుగు దేశం పార్టీనాయకులు యనమల కేశవరెడ్డి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. అర్చకులు కొండవీటి రాఘవచార్యులు శ్రీ కాళియ మర్దన మహాగణపతి స్వామి విశిష్టతను వివరించారు. గత 24సంవత్సరాలుగా సీతారామ గణేష్ సేవ కమిటీ ఆధ్వర్యంలో వినాయక చవితి ఉత్సవాలు ఏర్పాటు చేయడం సంతోష కరమనీ, కమిటీ నిర్వాహకులను కేశవరెడ్డి అభినందించారు. గురువారం స్థానిక వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవాలయంలో మహా అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు కమిటీ నిర్వాహకులు ఓరుగంటి పురుషోత్తం, బత్తినపాటీ వాసవిదత్, తెలిపారు. ఆరవ తేదీన సాయంత్రం స్వామివారి లడ్డు వేలంపాట, అనంతరం లక్కీ డీప్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు రాత్రి 7 గంటలకు కాళీయమర్దన మహాగణపతి విగ్రహాన్ని ప్రత్యేక వాదం అలంకరించి మేళ తాళాలు, కనకతప్పట్లతో నిమజ్జన కార్యక్రమం నిర్వహిస్తామన్నారు.

# ప్రభుత్వ కార్యాలయాల నిర్మాణ పనులను

## పరిశీలించిన ఎమ్మెల్యే జిఎంఆర్.

**పటాన్చెరు సెప్టెంబర్ 03 (లక్ష్యం ప్రతినిధి)**
ప్రజలకు మెరుగైన పరిపాలన అందించడంలో భాగంగా నియోజకవర్గ కేంద్రమైన పటాన్చెరులో ఆధునిక వసతులతో.. విశాలమైన ప్రాంగణాలలో శాశ్వత ప్రాతిపదికన ప్రభుత్వ కార్యాలయాలు నిర్మిస్తున్నామని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. బుధవారం పటాన్చెరు డివిజన్ పరిధిలోని బ్లాక్ ఆఫీస్ ప్రాంగణంలో 16 కోట్ల రూపాయలతో నిర్మిస్తున్న పీవీ నరసింహారావు ఆడిటోరియం, రెండు కోట్ల రూపాయలతో నిర్మిస్తున్న ఇంజనీరింగ్ బిల్డింగ్ పనులను ఆయన స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు ఏకీకృత భవనంలో సేవలు అందించేలా..పంచాయతీరాజ్, నీటిపారుదల శాఖ, ఆర్ అండ్ బి, గ్రామీణ నీటిపారుదల శాఖల కార్యాలయాల కోసం రెండు కోట్ల రూపాయలతో జి ప్లస్ వన్ పద్ధతిలో ఐదువేల చదరపు అడుగుల విస్తీర్ణంలో చేపడుతున్న భవన నిర్మాణ పనులు తుది దశకు చేరుకున్నాయని తెలిపారు. ఇంజనీరింగ్ శాఖలకు సంబంధించిన అన్ని విభాగాలు ఒకే చోట ఒకే భవనంలో ప్రజలకు సేవలు అందిస్తాయని తెలిపారు. 16 కోట్ల రూపాయలతో అత్యాధునిక వసతులతో నిర్మిస్తున్న పీవీ నరసింహారావు ఆడిటోరియం నిర్మాణ పనులను ఎమ్మెల్యే జిఎంఆర్ పరిశీలించారు. నిర్దేశించిన గడువులోగా పనులను పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. నియోజకవర్గ స్థాయిలో సభలు, సమావేశాలు, సమీక్ష సమావేశాలు, సదస్సులు నిర్వహించుకునేందుకు వీలుగా రెండు అంతస్తులో ఆధునిక వసతులతో ఆడిటోరియం నిర్మిస్తున్నామని తెలిపారు. ఒకేసారి రెండు అంతస్తుల్లో రెండు వేల మంది ప్రతినిధులతో సమావేశాలు నిర్వహించుకోవచ్చని తెలిపారు. ఆడిటోరియం ఎదురుగా మాజీ ప్రధాని పీవీ నరసింహారావు కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేయబోతున్నట్లు తెలిపారు. ఈ ఆడిటోరియం నియోజకవర్గానికి తలమానికంగా మారుతుందని తెలిపారు. అనంతరం గౌతమ్ నగర్ లోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల భవనాన్ని పరిశీలించారు. పెరుగుతున్న విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా అనుగుణంగా నూతన భవనం నిర్మించేందుకు ప్రణాళిక రూపొందిస్తున్నట్లు తెలిపారు. వచ్చే నెల రోజుల్లోగా



ఆడిటోరియం, ఇంజనీరింగ్ భవనం, సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి పనులను పూర్తి చేసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతులు మీదుగా ప్రారంభించేందుకు సన్నహాలు చేస్తున్నామని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ విభాగం డిఈ సురేష్, నీటిపారుదల శాఖ డి ఈ రామస్వామి, జిహెచ్ఎంసి ఈఈ సురేష్,. డిఈ కృష్ణవేణి, ఏఈ శివకుమార్, మండల విద్యాశాఖ అధికారి నాగేశ్వరరావు నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి తల్లి ఈగల్ అంబాసిడర్ అవ్వాలి - డ్రగ్స్ పై అవగాహన కార్యక్రమం లో

## ఏపీ ఈగల్ చీఫ్ ఐజి ఆకే రవికృష్ణ, ఐపిఎస్

**మంగళగిరి తాడేపల్లి సెప్టెంబర్ 03**

**( లక్ష్యం న్యూస్ ప్రతినిధి)**

కోనేరు లక్ష్మయ్య యూనివర్సిటీ లో డ్రగ్స్ పై అవగాహన కార్యక్రమమునకు ముఖ్య అతిధి గా ఏపి ఈగల్ చీఫ్ ఇన్స్పెక్టర్ జనరల్ అఫ్ పోలీస్ శ్రీ ఆకే.రవికృష్ణ, ఐపిఎస్

– విద్యా ప్రయాణం లో కొత్త ఆరంభం మొదలైంది, మీ కలల దిశగా అడుగులు వేసే సమయం వచ్చింది, చేసు మార్గాలను ఎంచుకొని అవకాశాన్ని దుర్వినియోగం చేసుకోవద్దు.

–చెడు స్నేహాలు, ఒత్తిడి లేదా ఆసక్తి తో మత్తుపదార్థాలతో మొదలై తర్వాత డ్రగ్స్ కి బానిసై జీవితాన్ని పూర్తిగా నాశనం చేసే స్థాయికి తీసుకెళ్తుంది.

–ఒక్కసారి ఈ డ్రగ్స్ అనే చీకటి లోకంలోకి అడుగు పెట్టాక, బయటకు రావడం చాలా కష్టం.

– DRUGS ODHU BRO అనే నినాదం తో ముందుకు సాగి రాబోవు తరాలకి ఆదర్శంగా నిలవాలి.

–గంజాయి, డ్రగ్స్ పై ఉక్కుపాదం మోపుటకు ఈగల్ (EAGLE- Elite Anti Narcotics Group for Law Enforcement) వ్యవస్థను ఏర్పాటు చేసాము.

–ఇతర జిల్లాల నుండి గంజాయి రవాణా అరికట్టుటకు ఇంటర్ స్టేట్ చెక్ పోస్ట్ లు ఏర్పాటు చేశాము.

–విజయవాడ లో ఇంజనీరింగ్ చదివే ఒక అమ్మాయి మరొక అబ్బాయి తో కలిసి బెంగుళూరు వెళ్ళి అక్కడి నుండి MDMA, LSD డ్రగ్స్ తీసుకొని విశాఖపట్నం వస్తుండగా పోలీసులకు దొరికి జైలులో శిక్ష అనుభవిస్తున్నారు.

– NDPS చట్టం 1985 కింద నేరానికి పాల్పడుతూ దొరికితే 10 నుండి 20 సంవత్సరముల వరకు శిక్ష పడే అవకాసం ఉంది , బెయిల్ కూడా రాదు.

– FINANCIAL INVESTIGATION జరిపి ముద్దాయి మరియు వారి బంధువులు, సంబంధికుల బ్యాంక్ ఖాతాలు, స్థిరాస్తులు, వాహనాలు మరియు ఇతర ఆర్థిక వనరులపై దర్యాప్తు చేసి అక్రమ సొమ్మును గుర్తించి సీజ్ (జప్తు) చేస్తాము.

– PIT NDPS ACT (Prevention of Illicit Traffic in NDPS Act, 1988) ప్రకారం మత్తు పదార్థాల అక్రమ రవాణా, నిల్వ, విక్రయాల పై నేరపూరిత కార్యకలాపాల్లో పాల్గొనేవారిని ఒక సంవత్సరం వరకు నిర్బంధంలో ఉంచే అధికారం పోలీసు విభాగానికి ఉంటుందని తెలిపారు.

–ఏపి లోని 70 లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తుని దృష్టి లో పెట్టుకొని 60,000 విద్యాసంస్థల్లో ఈగల్ క్లబ్స్ ఏర్పాటు చేయడం జరిగిందని, ఈగల్ క్లబ్ లో 4 గురు విద్యార్థులు, 4 విద్యార్థినిలు, 2 ఉపాధ్యాయులు కలిగి ఉండి తమ విద్యాసంస్థల్లో గంజాయి, డ్రగ్స్ మూలాలు ఉన్నచో ఈగల్ లేదా పోలీసులకు సమాచారం ఇస్తారని తెలిపారు.

– ఈగల్ క్లబ్స్ ద్వారా టీచింగ్ లా కార్యక్రమము నిర్వహిస్తు దీనిలో ప్రధానంగా విద్యార్థులకు %చీణూూ% చట్టం 1985 గురించి తెలియజేస్తూ గంజాయి, డ్రగ్స్ పై అవగాహన కల్పిస్తూ NDPS చట్టం యొక్క తీవ్రత, శిక్ష కాలము, పాస్పోర్ట్ నిరాకరణ, ప్రభుత్వ/ ప్రైవేటు ఉద్యోగాల నిరాకరణ, స్టేట్ మరియు సెంట్రల్ క్రైమ్ రికార్డులైన CCTNS/NIDHAAN సేవా పోర్టల్లో పేరు నమోదు మొదలగు వాటి పై అవగాహన కల్పించడం జరుగుతుంది.

– ఆపరేషన్ చైతన్యం– 375 గ్రామాల్లో గంజాయి పంటను డ్రోన్ సర్విలేన్స్ ద్వారా, కార్డెన్ సెర్చ్ క్యాంపెయన్స్, ఆల్టర్నేటివ్ క్రాప్స్ ద్వారా గంజాయి సాగ అరికట్టడం జరిగింది.

– ఆపరేషన్ గరుడ లో భాగంగా నియమాలకు విరుద్ధంగా NRX డ్రగ్స్ అమ్మే వారి పై చర్యలు చేపడుతున్నాం.

–ఆపరేషన్ సేఫ్ క్యాంపస్ జోన్ – టొబాకో ఫ్రీ విద్యాసంస్థలు 100 యార్డ్స్ పరిధిలో పొగాకు ఉత్పత్తులు అమ్మే వారి పై చర్యలు చేపడుతున్నాం

– రాష్ట్రంలో ఉన్న ప్రతి తల్లిని కూడా విజ్ఞప్తి చేసేదేమనగా మీ





పిల్లల పై దృష్టి పెట్టండి, ఒకవేళ వాళ్ళు అర్ధరాత్రి ఇంటికి వస్తున్న, చదువులో వెనుకబడుతున్న, ఒంటరిగా గదిలో లేక వాష్ రూమ్ లో ఎక్కువసేపు గడుపుతున్న అనుమానించండి. వారిని రక్షించుకోవడం కోసం అనుమానించడం తప్పు కాదు, అదేవిధంగా వారు లేనప్పుడు వాళ్ళ గదిని కూడా పరిశీలించండి అనుమానాస్పదంగా ఏదన్న ఎండిన ఆకు, పౌడర్, సిగరెట్ పైపులు గాని దొరికితే కనుక 1 9 7 2 కి సమాచారం అందించి వారి భవిష్యత్తుని కాపుడుకోండి.

–ఈ కార్యక్రమము లో KL యూనివర్సిటీ యాజమాన్యం మరియు 1000 మంది విద్యార్థులు పాల్గొన్నారు

# పోటాపోటీగా

## డాన్స్ బేబీ డాన్స్ పోటీలు.

**- రూ.5 వేలు ప్రథమ బహుమతిని కైవసం చేసుకున్న దీక్షితరెడ్డి**



బహుమతులు కైవసం చేసుకున్న విద్యార్థులు

**మాచర్ల లక్ష్యం ప్రతినిధి :**
వినాయక చవితి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మంగళవారం రాత్రి ఓల్డ్ టౌన్ లోనే చిన్న రామాలయం వీధిలో శ్రీ సీతారామ గణేష్ సేవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన డాన్స్ బేబీ డాన్స్ పోటీలు పోటాపోటీగా జరిగాయి. ఈ పోటీలలో ప్రథమ బహుమతి రూ5 వేలు కృష్ణవేణి టాలెంట్ స్కూల్ విద్యార్థి టీ. దీక్షిత్ రెడ్డి సాధించారు. రెండవ బహుమతి రూ.3 వేలు బావని, వైష్ణవి, జాహ్నవి, మూడవ బహుమతి రూ.2 వేలు ఓ. లక్ష్మీ, కన్సేషనల్ బహుమతులు దీక్షిత, అమ్మలు సాధించారు. న్యాయ నిర్ణేతలుగా డాన్స్ మాస్టర్ శ్రీను, రాము వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ మాచర్ల చెన్నకేశవ అధ్యక్షులు డా. గుర్రం రాజశేఖర్ రెడ్డి, ప్రతిభ కళాశాల డైరెక్టర్లు నాగులవలి, నారాయణ, ఆర్య వైశ్యసంఘ నాయకులు కంభంపాటి అనిల్ కుమార్, కమిటీ నిర్వాహకులు ఓరుగంటి పురుషోత్తం, బత్తినపాటి వాసవి దత్, నాగరాజు, లక్ష్మణ్ కుమార్, వేముల భార్గవ్, పులక సాయి, చంద్రపట్ల సాయి తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి

**– న్యూటన్స్ కాలేజీలో రాష్ట్ర స్థాయి జూనియర్ క్రికెట్ పోటీలు**



రాష్ట్ర స్థాయి జూనియర్ క్రికెట్ పోటీలను ప్రారంభిస్తున్న జున్నా శ్రీనివాసరెడ్డి

**మాచర్ల లక్ష్యం ప్రతినిధి :**
విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని న్యూటన్స్ ఆఫ్ ఇనిస్టిట్యూట్స్ సెక్రటరీ జున్నా శ్రీనివారెడ్డి అన్నారు. మాచర్ల పట్టణ సమీపంలోని న్యూటన్స్ ఆఫ్ ఇనిస్టిట్యూట్స్‌లో బుధవారం రాష్ట్ర స్థాయి జూనియర్ క్రికెట్ పోటీలను కళాశాల సెక్రటరీ జున్నా శ్రీనివారెడ్డి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జున్నా శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి క్రీడలకు ప్రాధాన్యత ఇవ్వాలని అప్పుడే జీవితంలో మరింత ఉన్నత స్థితికి చేరుకోగలుగుతారని తెలిపారు. క్రీడల ప్రాముఖ్యత, శారీరక ఆరోగ్యం, క్రమశిక్షణ, జట్టు భావన, విద్యార్థి జీవనంలో క్రీడలు కలిగించే విలువల గురించి వివరించారు. విద్య అనేది మనిషికి జ్ఞానాన్ని ఇచ్చి ఎలా మెరుగుపరుస్తుందో అదే విధంగా క్రీడలు కూడా మన జీవితానికి ఎన్నో పాఠాలు నేర్పిస్తాయన్నారు. మొదటి రోజు పోటీల్లో 10 జట్లు పాల్గొన్నాయి. మొత్తం 40 జట్లు తలపడుతున్నాయి. విజేతలకు రూ.25, 20, 15 వేలు చొప్పున నగదు బహుమతులను ఇవ్వనున్నారు. ఈకార్యక్రమంలో కళాశాల డైరక్టర్ జున్నా పద్మజ, ప్రిన్సిపాల్ జగదీశ్వర్‌రెడ్డి, కళాశాల అద్యాపకులు, ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

# నాగార్జునసాగర్ ప్రాజెక్ట్ క్రస్ట్ గేట్లు మూసివేత



**విజయపురిసౌత్: సెప్టెంబర్ 03 బుధవారం**

**(లక్ష్యం న్యూస్)**

శ్రీశైలం నుంచి సాగర్ జలాశయానికి కు వచ్చే వరద తగ్గడంతో నాగార్జునసాగర్ ప్రాజెక్టు క్రస్ట్ గేట్లను బుధవారం అధికారులు మూసివేశారు.సాగర్ పూర్తి స్థాయి నీటి మట్టం 590 అడుగులు కాగా ప్రస్తుతం 586.10 అడుగుల వద్ద కొనసాగుతోంది.సాగర్ పూర్తి స్థాయి నీటి నిల్వ 312.5050 టీఎంసీలు ఉండగా ప్రస్తుతం 300.8385 టీఎంసీల్లో కొనసాగుతోంది.ప్రధాన విద్యుదుత్పాదన కేంద్రంద్వారా 34,307 క్యూసెక్కులువిడుదలవుతుండగా, కుడి కాల్వ ద్వారా 10,000 క్యూసెక్కులు,ఎడమ కాల్వ ద్వారా 5,654క్యూసెక్కులు,ఎస్ఎల్బీసి ద్వారా 2400 క్యూసెక్కులు, లో లెవెల్ కెనాల్ కు 300క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు.సాగర్ నుంచి మొత్తం అవుట్ ఫ్లో గా 52,661క్యూసెక్కుల నీరు దిగువకు విడుదల అవుతోంది.సాగర్ కు ఇన్ఫ్లో గా 52,661 క్యూసెక్కుల వరద వచ్చి చేరుతోంది.సాగర్ కుడి, ఎడమ,ప్రధాన జల విద్యుత్ కేంద్రాల ద్వారా విద్యుత్ ఉత్పత్తి కొనసాగుతోంది.

# సింగిల్ నెంబర్ ఆడుతున్న వ్యక్తులను అరెస్ట్



**నరసరావుపేట సెప్టెంబర్ 03**

**(లక్ష్యం న్యూస్)::**

పల్నాడు జిల్లా నరసరావుపేట లో సింగల్ నెంబర్ ఆడుతున్న వ్యక్తులను 1 పట్టణ, 2 పట్టణం పోలీసు సిబ్బంది అరెస్టు చేశామని డిఎస్పి తెలిపారు వివరాలు షేక్.మస్తాన్ వలి పరిమి వెంకటేశ్వర్లు, అను వారు నరసరావుపేట పట్టణం లోని చిత్రాలయ సెంటర్ నందు సింగల్ నంబరు ఆడుతుండగా నరసరావుపేట 2 వ పట్టణ పోలీసు స్టేషన్ సీఐ ఎం.హైమారావు కి సమాచారం రాగా అశోక్ బాబు ఎస్ఐ ని మరియు సిబ్బందిని పంపించగా ఎస్ఐ అశోక్ కుమార్ సిబ్బందితో కలిసి చిత్రాలయ సెంటర్ కు వెళ్లి అక్కడ సింగల్ నంబరు ఆడుతున్న పై ఇద్దర్ని అదుపులోనికి తీసుకొని వారి వద్ద నుండి రూ.6580/– లు మరియు సింగిల్ నంబరు కి సంబందించిన స్లిప్పులను స్వాధీన పరుచుకున్నారు.మరియు గుడిపాటి.వెంకటేశ్వర రావు, షేక్ నన్ను బాజీ అను వారు నరసరావుపేట పట్టణం లోని ఏంజెల్ టాకీస్ కు దక్షిణం వైపున గల రోడ్డులో సింగల్ నంబరు ఆడుతుండగా నరసరావుపేట 1 వ పట్టణ పోలీసు స్టేషన్ సిఐ ఎం.వి చరణ్ కి సమాచారం రాగా కే.అరుణ డబ్ల్యూ ఎస్ ఐ ని మరియు సిబ్బందిని పంపించగా డబ్ల్యూ ఎస్ ఐ కే.అరుణ సిబ్బందితో కలిసి ఏంజెల్ టాకీస్ కు దక్షిణం వైపున గల రోడ్డులో వెళ్లి అక్కడ సింగల్ నంబరు ఆడుతున్న పై ఇద్దర్ని అదుపులోనికి తీసుకొని వారి వద్ద నుండి రూ.44,900/– లు మరియు సింగిల్ నంబరు కి సంబందించిన స్లిప్పులను స్వాధీన పరుచుకున్నారు. సింగల్ ఆడేవారిని అరెస్టు చేయడంలో ప్రతిభ కనబరిచిన 2వ పట్టణ సిఐ %వీ%. హైమారావు, 1వ పట్టణ సీఐ ఎం వి.చరణ్ ఎస్సై %ు%. అశోక్ బాబు, అరుణ మరియు సిబ్బందిని డి.ఎస్.పి ప్రత్యేకంగా అభినందనలు తెలియజేసారు.షేక్ ఖాజా షరీఫ్ %o/శీ% మహబూబ్, 55సంలు, %జ%/ ముస్లిం, ఇస్లాంపేట, నరసరావుపేట, షేక్ గౌసే పీరా, %ూ/హ% నాగుల్ మీరా, 58 సం.లు, %జ%/ ముస్లిం,రామిరెడ్డిపేట,నరసరావుపేట మరియు కొంత మంది పరారిలో ఉన్నారు వారిని కుడా పట్టుకుని చట్టపరమైన చర్యలు తీసుకుంటాము, మరియు దొరకని వారి కోసం బృందాలను ఏర్పాటు చేసినాము అని నరసరావుపేట డిఎస్పి తెలిపారు.

# ఆత్మకూరులో గణేష్ నిమజ్జనోత్సవం...






**మంగళగిరి సెప్టెంబర్ 03 ( లక్ష్యం న్యూస్ ప్రతినిధి)**
ఆత్మకూరు కొత్తపాలెంలో వినాయక చవితిని పురస్కరించుకొని యువ గణేష్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బాల గణపతి విగ్రహ వద్ద బుధవారం అన్నదానం కార్యక్రమం, నిమజ్జనోత్సవం ఘనంగా జరిగాయి. మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం, సాయంత్రం బాల గణపతి నిమజ్జనోత్సవం జరిగింది. తొలుత స్వామివారి 27 కిలోలు, ఐదు కిలోల లడ్డూల బహిరంగ వేలం పాట నిర్వహించారు. 27 కిలోల లడ్డును 75 తాళ్లూరు గ్రామానికి చెందిన తాటిపాముల తిరుమలరావు 1,01,116 రూపాయలకు, 5 కిలోల లడ్డును చిల్లపల్లి జగదీష్ 26,116 రూపాయలకు పాట పాడి లడ్డూలను దక్కించుకున్నారు. పెద్ద లడ్డు పాడిన తిరుమలరావుకు యూత్ ప్రతినిధులు స్వామివారి పది తులాల వెండి ప్రతిమను బహుకరించారు. అనంతరం మేల తాళాలు, కనకతప్పట్లు, బాణాసంచా కాల్పుల మధ్య ఊరేగింపు ఉత్సాహంగా సాగింది. గ్రామ వీధులలో స్వామివారి ఊరేగింపు నిర్వహించారు. ఆయా కూడలి ప్రాంతాలలో భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై స్వామివారిని దర్శించుకుని టెంకాయలు కొట్టి, కర్పూర నీరాజనాలు సమర్పించారు. బాల బాలికలు, యువకులు, పెద్దలు పెద్ద సంఖ్యలో పాల్గొని రంగులు చల్లుకుంటూ, జై గణేష్ మహారాజ్ అంటూ, జయ జయ నాదాలు చేస్తూ ఊరేగింపు అత్యంత ఉత్సాహంగా సాగింది. అనంతరం రేవేంద్రపాడు వంతెన వద్ద బకింగ్ హామ్ కాలువలో స్వామివారిని నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో యూత్ ప్రతినిధులు యర్రగొండ మణికంఠ, తేలు ఫిరోజ్, ఉడతా మల్లేశ్వరరావు, కొండా ఋషేంద్ర, వెంగళ సాయి, చిల్లపల్లి ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

## మాచర్ల కిడ్స్ పాఠశాల

# ఉపాధ్యాయులకు ఘన సన్మానం



**మాచర్ల : సెప్టెంబర్ 03 బుధవారం ( లక్ష్యం న్యూస్)**
ప్రవేట్ టీచర్స్, లెక్చరర్స్, ప్రొఫెసర్ యూనియన్ టీచర్స్ డే సెలబ్రేషన్స్ గుంటూరు విద్యానగర్ లోని హర్ష ఐఐటి మెడికల్ అకాడమీ లో ఘనంగా జరిగాయి. మాచర్ల పట్టణంలోని కెసిపి యాజమాన్యం నిర్వహించే కిడ్స్ పాఠశాల ఉపాధ్యాయులైనటువంటి శ్రీ యస్. పవన్ కుమార్ ఫిజికల్ సైన్స్ అసిస్టెంట్ మరియు శ్రీ సిహెచ్ ఆనందరావు సోషల్ సైన్స్ అసిస్టెంట్ ను పి టి ఎల్ యు రాష్ట్ర అధ్యక్షులు కే బాబ్జి మరియు మాజీ ఎమ్మెల్సీ ఏఎస్ రామకృష్, సన్మానించారు. మాచర్ల కిడ్స్ పాఠశాల నుండి యస్. పవన్ కుమార్ మరియు సిహెచ్ ఆనందరావు ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎన్నిక కావడం చాలా గర్వంగా ఉందని కెసిపి యాజమాన్యం మరియు కిడ్స్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ రామకృష్ణ శాస్త్రి, వారిని అభినందించారు

# బాచుపల్లి లో బడా గణేష్ ని దర్శించుకున్న

## ఎమ్మెల్సీ బండ ప్రకాష్ ముదిరాజ్





**కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 03 ( లక్ష్యం ప్రతినిధి )**
కుత్బుల్లాపూర్ నియోజక వర్గం బాచుపల్లి మండలం బాచుపల్లిలో లో శ్రీ సిద్ది వినాయక నవరాత్రుల ఉత్సవ కమిటీ నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాచుపల్లి గణేష్ టెంపుల్ దగ్గర మాజీ సర్పంచ్ మాజీ కార్పొరేటర్ రాష్ట్ర నాయకులు ఆగం పాండు ముదిరాజ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసినటువంటి ( 30 )ఫీట్ల భారీ వినాయకుడునీ బుధవారం ఎమ్మెల్సీ బండా ప్రకాష్ ముదిరాజ్ దర్శించుకున్నారు ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ బాచుపల్లి లో ఏర్పాటు చేసినటువంటి భారీ వినాయకుని దర్శించుకోవడం చాలా సంతోషకరమని అన్నారు ఈ కార్యక్రమంలో పృథ్వి, ఆగం నవీన్, వినోద్,నాగరాజు, సాయి కుమార్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# గణేష్ ఉత్సవాలు ఐక్యతకు ప్రతీకగా

## : బీఆర్ఎస్ నాయకులు శంభీపూర్ క్రిష్ణ




**కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 0 3 (లక్ష్యం ప్రతినిధి)**
వినాయక చవితి ఉత్సవాల ఈరోజు కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలోని గండిమైసమ్మ బహదూర్పల్లి, గగిల్లాపూర్ తండా గ్రామాలలో పలు అసోసియేషన్ సభ్యులు వారు ఏర్పాటు చేసిన గణనాథులని దర్శించుకున్న కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు శంభీపూర్ క్రిష్ణ గారు. ఈ సందర్భంగా వారు ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారు మాట్లాడుతూ ఆ విఘ్నేశ్వరుడి ఆశీస్సులు ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలని వేడుకున్నారు. భక్తిశ్రద్ధలతో వినాయక నిమజ్జనాలు జరుపుకోవాలని యువతకు తెలిపారు. అనంతరం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాలని వారు ప్రారంభించారు ఈ కార్యక్రమంలో తాజా మాజీ కౌన్సిలర్లు ఎల్లుగారి సత్యనారాయణ, మహేందర్ యాదవ్, భారత్ కుమార్, శంకర్ నాయక్, సీనియర్ నాయకులు కొర్ర రవీందర్ నాయక్, 27వ వార్డు ప్రెసిడెంట్ అమర్ సింగ్, మాజీ వార్డు సభ్యులు బాలకృష్ణ, దుండిగల్ మునిసిపల్ యూత్ ప్రెసిడెంట్ మైసిగారి శ్రీకాంత్, వైస్ ప్రెసిడెంట్ శ్రీకాంత్ యాదవ్, మరియు స్థానిక నాయకులు, అసోసియేషన్ సభ్యుల, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు..

# ఘనంగా గణనాథుడి నిమజ్జన కార్యక్రమం.



**కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 03 ( లక్ష్యం ప్రతినిధి )**
గాజులరామారం డివిజన్ పరిధిలోని దేవేందర్ నగర్ పోచమ్మ బస్తిలో ఏకదంతా యూత్ అసోసియేషన్ వారు నెలకొల్పిన గణనాథుడి నిమజ్జన కార్యక్రమం మంగళవారం అంగరంగ వైభవంగా సాగింది. గణనాథుడి నవరాత్రుల్లో భాగంగా గత ఏడు రోజుల పాటు విశేష పూజలు అందుకున్న గణనాథుడిని కూకట్ పల్లి ఐడిఎల్ చెరువులోని నిమజ్జనం చేశారు. నిమజ్జన కార్యక్రమం భాగంగా ఉత్సవ కమిటీ సభ్యులు లడ్డు వేలం పాటను నిర్వహించారు. ఈ లడ్డు వేలంలో మొదటి లడ్డును వేలం పాట నిర్వహించగా అదే బస్తికి చెందిన రాగుల శేఖర్ అనే వ్యక్తి 32 వేలకు లడ్డును కైవసం చేసుకోగా, రెండో లడ్డును గాజులరామారంకు చెందిన జెల్లా శివ అనే వ్యక్తి 18 వేల రూపాయలకు దక్షించుకున్నాడు. లడ్డు లక్కీ డ్రాలో మొదటి విజేతగా ద్వారకానగర్ చెందిన సాయి, రెండో విజేతగా సింహాద్రి, మూడో విజేతగా ఉపేందర్ లక్కీ డ్రా ద్వారా లడ్డూలను దక్కించుకున్నాను. ఈ కార్యక్రమంలో ఏకదంతా యూత్ అసోసియేషన్ సభ్యులు, పెద్దలు, బస్తివాసులు, పలు జర్నలిస్టులు పాల్గొన్నారు.

### హిందూ దేవాలయాలకు

# స్వయం ప్రతిపత్తి ఇవ్వాలి..



**పెద్దకాకాని సెప్టెంబర్ 3 లక్ష్యం ప్రతినిధి**
ఆంధ్రప్రదేశ్లో హిందూ దేవాలయాల స్వయం ప్రతిపత్తికై నూతన చట్టాన్ని తయారు చేసే విషయంలో నూతన డ్రాఫ్ట్ ప్రతిని ప్రభుత్వానికి అందజేయ విషయమై ఆంధ్రప్రదేశ్ కు వచ్చిన విశ్వహిందూ పరిషత్ అఖిల భారత సంఘటన కార్యదర్శి శ్రీ మిలింద్ పరండేజి ఈరోజు గుంటూరు పర్యటన నిమిత్తం ఉదయం జిల్లా అధ్యక్షుడు డాక్టర్ నిరంజన్ గారి ఇంటి వద్ద నూతనం గా నియమింపబడ్డ కార్యవర్గం, అలాగే గుంటూరులోని ప్రముఖులతో సమావేశం నిర్వహించారు తరువాత ఆంధ్రప్రదేశ్ గణేష్ ఉత్సవ కమిటీ నిర్వహిస్తున్న గణేష్ మండపాలను సందర్శించడం జరిగినది. ఈ కార్యక్రమాన్ని గుంటూరు జిల్లా విశ్వహిందూ పరిషత్ అధ్యక్షులు డాక్టర్ నిరంజన్ గారు ఉపాధ్యక్షులు లక్ష్మీనారాయణ గారు రాష్ట్ర నాయకులు గోపి కృష్ణ గారు జిల్లా కార్యదర్శి మాధవ శర్మ గారు బజరంగ్దళ్ ప్రముఖ్ మొహేష్ గారు జిల్లా కమిటీ సభ్యులు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.

# గణేష్ విగ్రహాల వద్ద భక్తులకు అన్నదానం



**విజయపురిసౌత్: సెప్టెంబర్ 03 బుధవారం (లక్ష్యం న్యూస్)**
గణేష్ నవ రాత్రులను పురస్కరించుకుని స్థానిక ఓల్డ్ కరెంట్ ఆఫీస్ రహదారి వద్ద నెలకొల్పిన వినాయక విగ్రహం వద్ద భక్తులకు బుధవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అర్చకులు హనుమంత చార్యులు ఆధ్వర్యంలో స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. నేడు లడ్డు వేలంపాట నిర్వహించి అనంతరం నిమజ్జన కార్యక్రమం నిర్వహించనున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు. అలాగే శ్రీ సీతా రామాలయం, సాగర్ క్యాంపు లో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహాల భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కొమర రామారావు, యూ. లక్ష్మీ టీచర్, వి. రంగస్వామి, వెంకటేశ్వరరావు, పులుసు వీరారెడ్డి, దామరవరపు మురళి మోహన్, బొజ్జా ఆంజనేయులు, డా. ఎస్ కే సైదా, షేక్ బషీర్, గ్రంధి అనిల్ తదితరులు పాల్గొన్నారు

# రికార్డు స్థాయిలో ఏపీకి ఎరువుల కేటాయింపు

**- ఏపీకి అదనంగా మరో 53 వేల మెట్రిక్ టన్నుల యూరియా**
**- ఖరీఫ్ లో 5.65 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా**
**- రబీకి 9 లక్షల మెట్రిక్ టన్నుల యూరియాను సిద్ధం చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం**

**అమరావతి : (లక్ష్యంన్యూస్)**
గతంలో ఎన్నడూ లేనంతగా రాష్ట్రానికి ఎరువుల కేటాయింపు జరుగుతోంది. ప్రస్తుత కేటాయింపులకు అదనంగా 53 వేల మెట్రిక్ టన్నుల యూరియాను కేంద్ర ప్రభుత్వం ఇచ్చింది. ఈ యూరియా నౌకల ద్వారా కాకినాడ, గంగవరం, కృష్ణపట్నం పోర్టులకు చేరుకుంది. యూరియా, డీఏపీ, కాంప్లెక్స్ ఎరువుల విషయంలో గత ఏడాది కంటే ఈ ఏడాది గణనీయంగా విక్రయాలు పెరిగాయని వ్యవసాయ శాఖ తెలిపింది. రాష్ట్రంలో ఉన్న పరిస్థితిని కేంద్రానికి ఎప్పటికప్పుడు వివరిస్తూ ఉండడంతో రాష్ట్రానికి ఎక్కువ కేటాయింపులు జరుపుతూ కేంద్రం నిర్ణయం తీసుకుందని అధికారులు చెప్పారు. కేంద్రం ఇచ్చిన ఎరువులు, యూరియా నిల్వలను మార్క్‌ఫెడ్ సమన్వయంతో రైతులకు సమయానికి అందేలా ప్రభుత్వం కృషి చేస్తోందని స్పష్టం చేశారు. కాకినాడ పోర్టుకు 17,154 మెట్రిక్ టన్నులు, కృష్ణపట్నం పోర్టుకు 9,200 మెట్రిక్ టన్నులు, గంగవరం పోర్టుకు 26,547 మెట్రిక్ టన్నుల యూరియా చేరుకుంది. ఈ సరఫరాతో పాటు గత 10 రోజుల్లో రాష్ట్రానికి 22 వేల మెట్రిక్ టన్నుల యూరియా చేరగా..వచ్చే 10 రోజుల్లో అదనంగా 30 వేల మెట్రిక్ టన్నులు రానున్నట్టు వ్యవసాయ శాఖ తెలియచేసింది. దీనికి తోడు దేశీయంగా వివిధ కంపెనీల నుంచి సరఫరా అయ్యే ఎరువులు కూడా అందుబాటులో ఉన్నాయని, రైతులకు ఎరువుల సమస్య తలెత్తే అవకాశం లేదని వ్యవసాయ శాఖ అధికారులు



వెల్లడించారు. ఖరీఫ్ సీజన్ కు ఇప్పటి వరకూ 5.65 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా రైతులకు సరఫరా అయినట్టు వ్యవసాయశాఖ తెలిపింది. అటు వచ్చే రబీ సీజన్ కు కూడా మరో 9 లక్షల మెట్రిక్ టన్నుల్ని సిద్ధం చేస్తున్నట్టు వెల్లడించింది.

# కాంగ్రెస్ పార్టీది దండుపాళ్యం బ్యాచ్

**- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు**

**హైదరాబాద్ సెప్టెంబర్ 3 (లక్ష్యంన్యూస్)**
కాంగ్రెస్ పార్టీది దండుపాళ్యం బ్యాచ్ అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇది ఎత్తుకుపోయే బ్యాచ్ తప్ప ఇచ్చే బ్యాచ్ కాదని కేటీఆర్ విమర్శించారు. ఖమ్మం జిల్లాకు చెందిన కాంగ్రెస్ నేత ఊకంటి ప్రభాకర్ రావుతో పాటు 300 మంది కార్యకర్తలు కేటీఆర్ సమక్షంలో చేరారు. దమ్మున్న నాయకుడు ఉంటే దమ్మిడి లేకున్నా సంక్షేమ పథకాలు ఆగవు. చిత్తశుద్ధి గల్ల ప్రభుత్వం ఉంటే పనులు చేస్తది తప్ప సాకులు వెతకదు. ఈ సన్నాసులకు ప్రభుత్వం నడపడం చేతకాదు. ఎంతసేపు ఢిల్లీకి మూటలు పంపండం.. పదవులు కాపాడుకోవాలనే సోయి తప్ప ఇంకోటి లేదు. చివరకు కేసీఆర్‌ను తిట్టాలి అదే వారి పని అని కేటీఆర్ ధ్వజమెత్తారు. బీజేపీ ఎంపీ రఘునందన్ రావు పార్లమెంట్‌లో తెలంగాణలో అప్పులు ఎంత అని ప్రశ్న వేసిండు. పదేండ్లలో కేసీఆర్ ప్రభుత్వం చేసిన అప్పు, వదిలిపెట్టిపోయిన అప్పు మూడున్నర లక్షల కోట్లు అని కేంద్రం చెప్పింది. అందులో కేసీఆర్ రాకంటే ముందు 72 వేల కోట్ల అప్పు ఉంది. ఆయన వచ్చిన తర్వాత 2 లక్షల 80 వేల కోట్ల అప్పు చేసిండు. ఇది మాత్రమే అప్పు అంటూ కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్‌లో స్పష్టంగా చెప్పింది. అయినా కాంగ్రెస్ నేతలకు సిగ్గులేదు. ఒకడు ఆరు లక్షలు అంటడు.. ఇంకొకడు ఏడు లక్షలు అంటడు. ఇంకోడు ఎనిమిది లక్షలు.. నోటికి ఎంత వస్తే అంత మాట్లాడుతున్నాడు.. ఆధారం, ప్రామాణికం, పత్రం అడిగితే లేదంటరు. ఉపన్యాసాలు అదరగొట్టాలి.. మీడియా మేనేజ్‌మెంట్ చేసుకోవాలి.. ఇదే కాంగ్రెస్ నేతల పని. వారి మీదికి దృష్టికి రాకుండా.. డైవర్షన్ గేమ్ ఆడుతున్నారు. కాళేశ్వరం, ఫార్ములా రేస్, విద్యుత్ అంశాల మీద సొల్లు పురాణం తప్ప ప్రజలకు పనికొచ్చే పని చేయలేదు అని కేటీఆర్ నిప్పులు చెరిగారు. పంచాయతీ ఎన్నికలు అయినా, ఢిల్లీ ఎన్నికలు అయినా ఎగరాల్సింది గులాబీ జెండానే. కేసీఆర్ నాయకత్వంలో ముందుకు పోవాలి. చిన్నచిన్న సమస్యలు ఉంటాయి.. వాటిని పకక్కన పెట్టాలి. తెలంగాణ ప్రజల కోసం కేసీఆర్ మళ్లీ సీఎం కావాలి. ప్రజలు ఇవాళ కేసీఆర్‌ను గుర్తు చేసుకుంటున్నారు ఎందుకంటే.. మన మధ్యన ఒక పెద్దాయన ఉంటే ఆయన విలువ తెలియదు. ఆయన ఆ



పోజిషన్‌లో లేనప్పుడే తెలుస్తుంది. ఎప్పుడైనా చీకటిని చూస్తనే వెలుగు విలువ తెలుస్తుంది. గాడిదను చూస్తేనే గుర్రం విలువ తెలుస్తుంది. ఇవాళ గాడిదులు ఎవరైతే ఉన్నారో వారిని చూసిన తర్వాత కేసీఆర్ విలువ ప్రస్ఫుటంగా తెలుస్తుంది. కాంగ్రెస్ పార్టీకి ఓటేసి మోసపోయామని రైతులు బాధపడుతున్నారు. ఆడబిడ్డల పెళ్లిళ్లకు ఇస్తామన్న తులం బంగారం ఇవ్వడం లేదు.. చివరకు ఇనుము కూడా ఇవ్వరు. ఇది ఎత్తుకుపోయే బ్యాచ్ తప్ప ఇచ్చే బ్యాచ్ కాదు. ఇది దండుపాళ్యం బ్యాచ్.. బంగారం ఇచ్చే బ్యాచ్ అసలే కాదు. ఒక్కొక్క వర్గాన్ని చైతన్యవంతం చేసి.. గెలుపు దిశగా పయనించాలి అని కేటీఆర్ పిలుపునిచ్చారు.

### భారత రక్షణ వ్యవస్థను మరింత పటిష్ఠం చేసే దిశగా

# కేంద్ర ప్రభుత్వం కీలక చర్యలు

**-గగనతల రక్షణ వ్యవస్థగా పేరుగాంచిన ఎస్-400 ఎయిర్ డిఫెన్స్ మిస్సైల్ సిస్టమ్ కొనుగోలుకు సిద్ధం**



**న్యూ ఢిల్లీ సెప్టెంబర్ 3 (లక్ష్యంన్యూస్)**
పాక్‌తో ఉద్రిక్తతల వేళ భారత రక్షణ వ్యవస్థను మరింత పటిష్ఠం చేసే దిశగా కేంద్ర ప్రభుత్వం కీలక చర్యలు తీసుకుంటోంది. ఇందులో భాగంగానే ప్రపంచంలోనే అత్యంత శక్తిమంతమైన గగనతల రక్షణ వ్యవస్థగా పేరుగాంచిన ఎస్-400 ఎయిర్ డిఫెన్స్ మిస్సైల్ సిస్టమ్ అదనపు యూనిట్స్‌ని రష్యా నుంచి మరిన్ని కొనుగోలు చేసేందుకు సిద్ధమైంది. ఈ విషయమై మాస్కోతో చర్చలు ప్రారంభించింది. ఈ మేరకు రష్యా అధికారులను ఊటంకిస్తూ అక్కడి మీడియా వెల్లడించింది. భారత్ అదనపు ఎస్-400 వ్యవస్థల కొనుగోళ్లకు రష్యా తో చర్చలు జరుపుతున్నట్లు పేర్కొంది. భారత్ ఇప్పటికే ఎస్-400 వ్యవస్థలను ఉపయోగిస్తున్న విషయం తెలిసిందే. ఇటీవలే పాకిస్థాన్‌తో ఘర్షణల సమయంలో ఈ ఎస్-400 గగనతల రక్షణ వ్యవస్థ సమర్థవంతంగా పనిచేసింది. పాకిస్థాన్ డ్రోన్లు, మిసైల్స్‌తో దాడికి ప్రయత్నించగా ఎస్-400 సహాయంతో వాటిని భారత్ విజయవంతంగా కూల్చివేసింది. సరిహద్దుల్లో మోహరించిన ఎస్-400 మిస్సైల్ సిస్టమ్ అడ్డుకున్న విషయం తెలిసిందే. ఖచ్చితత్వంతో సరిహద్దు నుంచి వైమానిక ముప్పును ఎదుర్కోవడంలో ఈ వ్యవస్థ సమర్థవంతంగా పని చేసిన నేపథ్యంలో.. భారత్ తన వైమానిక రక్షణ సామర్థ్యాన్ని మరింత విస్తరించేందుకు నిర్ణయం తీసుకుంది. చైనా నుంచి పెరుగుతున్న సైనిక ముప్పును ఎదుర్కొనే లక్ష్యంతో ఎస్-400 ఎయిర్ డిఫెన్స్ మిస్సైల్ వ్యవస్థలను కొనుగోలు చేసేందుకు రష్యాతో ఇండియా 5 బిలియన్ల డాలర్ల ఒప్పందం కుదుర్చుకున్నది. ఈ ఒప్పందం 2018లో కుదిరింది. ఈ ఒప్పందం కింద మొత్తం ఐదు ఎస్-400 వ్యవస్థలను కొనుగోలు చేయాల్సి ఉండగా, కొన్ని కారణాల వల్ల సరఫరాలో జాప్యం జరిగింది. ఈ నేపథ్యంలో భారత్‌కు ఇవ్వాల్సిన మిగిలిన రెండు యూనిట్లను 2026లోగా అందజేసేందుకు కట్టుబడి ఉన్నామని రష్యా ఇటీవలే ప్రకటించిన విషయం తెలిసిందే. ఇప్పుడు ఎస్-400 ఎయిర్ డిఫెన్స్ మిస్సైల్ సిస్టమ్ అదనపు యూనిట్స్ కోసం రష్యాతో భారత్ చర్చలు ప్రారంభించింది. ఎస్-400 రక్షణ వ్యవస్థ అంటే ఏంటి? ఎస్-400 ట్రయాంఫ్ అనేది భూమిపై నుంచి గగనతలానికి ప్రయోగించే క్షిపణి వ్యవస్థ. దీన్ని ఒక ప్రాంతం నుంచి మరొక ప్రాంతానికి కూడా మోహరించవచ్చు. ఆకాశంలో దూసుకొచ్చే శత్రువుల జెట్స్, రాకెట్లను ఇది భూమిపై నుంచే కూల్చివేయగల సామర్థ్యం వీటికి ఉంది. విమానాలు, మానవరహిత వైమానిక విమానాలు, క్రూయిజ్ క్షిపణులను ధ్వంసం చేస్తుంది. ఇది టెర్మినల్ బాలిస్టిక్ క్షిపణి రక్షణ సామర్థ్యాన్ని కూడా కలిగి ఉంటుంది. సోవియట్ యూనియన్ కుప్పకూలిన తక్షణమే వీటిని 1993లో అభివృద్ధి చేయడం ప్రారంభించారు. మిస్సైల్ స్టోరేజ్ కంటైనర్లు, లాంచర్లు, రాడార్లు ఇలా వివిధ రకాల ఆయుధాలతో దీన్ని తయారు చేశారు. 2007వ సంవత్సరంలో ఇది వినియోగంలోకి వచ్చింది. రష్యాకు చెందిన ఈ ఎస్-400 మిస్సైళ్లు.. సర్ఫేస్ టు ఎయిర్ మిస్సైళ్ల రక్షణ వ్యవస్థలో మోస్ట్ అడ్వాన్స్‌డ్ ఆయుధాలుగా పేర్కొంటారు. ఎస్-400 ప్రపంచంలోనే అత్యంత అధునాతనమైన మొబైల్ ఎయిర్ డిఫెన్స్ సిస్టమ్. దీన్ని సులభంగా ఒక ప్రాంతం నుంచి మరో ప్రాంతానికి తరలించేందుకు అవకాశం ఉంటుంది. దాన్ని ఓ వాహనంపై అమర్చవచ్చు. ఒకేసారి మల్టిపుల్ టార్గెట్స్‌ని ధ్వంసం చేస్తుంది. ఒకేసారి 36 టార్గెట్‌లను ట్రాక్ చేసే సామర్థ్యం దీనికి ఉంది. అలాగే, 12 టార్గెట్స్‌పై ఒకే సారి దాడి చేస్తుంది. 600 కిలోమీటర్ల దూరం నుంచే ట్రాక్ చేస్తూ.. 400 కిలోమీటర్ల పరిధిలోనే శత్రువుల మిస్సైల్స్‌ను కూల్చే సత్తా వీటి సొంతం. విమానాలు, డ్రోన్లు, క్రూయిజ్ మిసైల్స్, బాలిస్టిక్ మిసైల్స్ ఇలా వేర్వేరు లక్ష్యాలను ఒకేసారి టార్గెట్ చేసి ఛేదిస్తుంది. వీటి రియాక్షన్ టైమ్ చేలా వేగంగా ఉంటుంది. ఎస్-400 యాంటీ మిస్సైల్ డిఫెన్స్ సిస్టమ్‌ను ఫైర్ చేసేందుకు ఐదు నిమిషాల్లోనే రెడీ చేయొచ్చు. ఇందులో 3డీ ఫేజ్‌డ్ అరే రాడార్ ట్రాకింగ్ సిస్టమ్ ఉంటుంది. స్టాక్‌హోమ్ ఇంటర్నేషనల్ పీస్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ ప్రకారం, 2020-2024 మధ్య కాలంలో భారత్ ఆయుధ దిగుమతుల్లో 36 శాతం వాటా రష్యాదే. బ్రహ్మోస్ క్షిపణులు, సుఖోయ్-30 ఎంకేఐ యుద్ధ విమానాలు, టీ-90 ట్యాంకులు, ఏకే-203 రైఫిళ్ల తయారీ వంటి ఎన్నో కీలక రక్షణ ప్రాజెక్టుల్లో ఇరు దేశాలు దశాబ్దాలుగా కలిసి పనిచేస్తున్నాయి. ఇప్పుడు మరో భారీ డీల్‌కు ఇరు దేశాలు సిద్ధమవడం విశేషం.

# హైడ్రో పవర్ ప్రాజెక్టు రద్దు చేయాలి

**నవయుగ కంపెనీ పాతిన దిమ్మలను పగులగొట్టిన ఆదివాసులు.,**

**అరకులోయ (లక్ష్యంన్యూస్)**
అల్లూరి సీతారామరాజు జిల్లా అరకులోయ మండలం బస్కీ పంచాయితీ 12 గ్రామాల పరిధిలో హైడ్రో పవర్ ప్రాజెక్టు నిర్మాణం కోసం నవయుగ సంస్థ నిర్మించిన సిమెంటు దిమ్మలను ఆదివాసీ సంప్రదాయ ఆయుధాలతో గిరిజన సంఘం ఆధ్వర్యంలో ఆదివాసులు పగులగొట్టి తొలగించారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ హైడ్రో పవర్ ప్రాజెక్టు అనుమతులు జీఓ నెంబర్- 51 రద్దుచేసి అరకులోయ మాడగడ బలి పండుగకు రావాలని డిమాండ్ చేశారు. అరకులోయ మండల వైస్ ఎంపీపీ కిల్లో రామన్న అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పొద్దు బాలదేవ్ బస్కీ పంచాయితీ సర్పంచ్ పాడి రమేష్ ఆదివాసీ గిరిజన సంఘం మండల నాయకులు రామారావు మాజీ ఎంపీటీసీ దశరథ్ మాట్లాడుతూ చిట్టంవలస హైడ్రో పవర్ ప్రాజెక్టు పేరుతో నిర్మించ తలపెట్టిన జల విద్యుత్ ప్రాజెక్టులో బస్కీ పంచాయితీ దేవరాపల్లి, బొడగూడ, ఇరుకుగుడ, గిర్లిగూడ, బంవుసుగుడ, గొందిగూడ, బస్కీ, జకారవలస, పిరిపోదోర్, గొందన, బిజ్జగూడ, బరెంగిబంధ, కొంత్రయిగూడ, కొర్రగూడ, గ్రామాల్లో సుమారు 900 కుటుంబాలు 4 వేలమంది ఆదివాసులు వందల ఎకరాల జిరాతి సాగుభూములు వేల ఎకరాల అటవీ భూములు వందల ఎకరాల కాఫీ, మిరియాల తోటలు జలసమాధి అవుతాయని రాష్ట్ర ప్రభుత్వం ఏకపక్షంగా జిఓ నెంబర్- 51 విడుదల చేసి నవయుగ, అదానీ గ్రూప్ కంపెనీకి ఐదవ షెడ్యూల్ ఏరియాలో ఆదివాసుల హక్కులు చట్టాలు ఉల్లంఘించి అడవులు, భూములు కట్టబెట్టిందని అరకులోయ మండలం మాడగడ బలి పండుగకు వస్తున్న ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ హైడ్రో పవర్ ప్రాజెక్టు అనుమతులు రద్దుచేయించి అరకులోయ పర్యటనకు రావాలని ఆదివాసీ ప్రాంతంలో హైడ్రో పవర్ ప్రాజెక్టు నిర్మిస్తే అభివృద్ధి జరగదని రోడ్లు, పాఠశాల భవనాలు, అంగన్వాడీ భవనాలు, మౌలిక సదుపాయాలు కల్పించాలని ఆదివాసులకు 100 శాతం ఉద్యోగ ఉపాధ్యాయ రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బస్కి పంచాయితీ మాజీ సర్పంచ్ కామరాజు, మాజీ ఎంపీటీసీ నూకరాజు, వార్డు సభ్యులు కొండలరావు, పెసా కమిటీ సభ్యులు అప్పారావు, పంచాయితీ నాయకులు బాబురావు, బుజ్జిబాబు, రవి, సింహాద్రి, హరి, కోదోమ్, గాసి, చందర్, బలరాం తదితరులు పాల్గొన్నారు.

# విశాఖలో గల్లీ బాయ్ గా పవన్

**విశాఖపట్టణం, సెప్టెంబర్ 3, (లక్ష్యంన్యూస్)**
ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కు విశాఖ నగరంతో ఎంతో అనుబంధం ఉంది. సినీ రంగంలో టర్నింగ్ పాయింట్ కు విశాఖపట్నం. రాజకీయాల్లో మార్గదర్శకం చేసింది కూడా ఇదే నగరం. చాలా సందర్భాల్లో ఈ విషయాన్ని చెప్పుకొచ్చారు పవన్ కళ్యాణ్. పవన్ కళ్యాణ్ ఎక్కువగా విశాఖ నగరాన్ని ఇష్టపడటానికి అవే కారణాలు. ఇప్పటి సినిమా హీరోల మాదిరిగా పవన్ కళ్యాణ్ 20 ఏళ్లకే సినిమాల్లోకి రాలేదు. అసలు ఆయన సినిమా రంగంలోకి వచ్చే ఛాన్స్ లేదు. కానీ పవన్ కళ్యాణ్ కు విశాఖ నగరం సినిమాలకు అవకాశం కల్పించింది. అలా సినిమా ఛాన్సుల కోసమే విశాఖ నగరానికి వచ్చిన పవన్ కళ్యాణ్ కు చాలా అనుబంధం ఏర్పడింది. విశాఖ నగరంలో ప్రతి గల్లీ పవన్ కళ్యాణ్ కు తెలుసు. అంత అనుబంధం ఆయనది.సోదరుడు చిరంజీవి సినిమా ఇండస్ట్రీలో మెగాస్టార్. మరో సోదరుడు నాగబాబు నిర్మాతగా ఉన్నారు. మరోవైపు ఆర్టిస్టుగా కూడా రాణిస్తున్నారు. ఆ సమయంలోనే పవన్ కళ్యాణ్ సినిమా ఎంట్రీ ఆలోచన చిరంజీవి భార్యది. అయితే అప్పటికే సిగ్గు, బిడియంతో ఉండేవారు పవన్ కళ్యాణ్. అందుకే యాక్టింగ్ లో శిక్షణ ఇప్పించాలని చిరంజీవి భావించారు. విశాఖ నగరంలో సత్యానంద్ దగ్గర శిక్షణ ఇప్పించారు. చాలామంది హీరోలు సినిమా రంగంలో రాణించారు. అలా పవన్ కళ్యాణ్ విశాఖ నగరంలో అడుగు పెట్టారు. సంగం-శరత్ థియేటర్ల



ప్రాంతంలో అప్పట్లో ఉండేవారు. అలా సత్యానంద్ శిక్షణ లో రాటు తేలిన పవన్ అక్కడ అమ్మాయి.. ఇక్కడ అబ్బాయి సినిమా ద్వారా తెలుగు చిత్ర పరిశ్రమకు పరిచయం అయ్యారు. తొలి సినిమాతో మెగాస్టార్ సోదరుడు గా పరిచయమైన పవన్.. తరువాత వెనుదిరిగి చూసుకోలేదు. సినిమాల జయాపజయాలతో పని లేకుండా.. తనకంటూ ఒక స్టార్ డం ఏర్పాటు చేసుకున్నారు. తెలుగు చిత్ర పరిశ్రమలో పవర్ స్టార్ గా ఎదిగారు. అయితే తనకు నటుడిగా అవకాశం ఇప్పించింది విశాఖ నగరం అని సగర్వంగా చెబుతుంటారు పవన్.రాజకీయంగా కూడా పవన్ కళ్యాణ్ కు మార్గదర్శకం చేసింది విశాఖ నగరం. 2019 ఎన్నికల్లో తొలిసారిగా బరిలో దిగింది జనసేన పార్టీ. అప్పుడే పవన్ కళ్యాణ్ గాజువాక నియోజకవర్గం నుంచి పోటీ చేశారు. అక్కడ త్రిముఖ పోటీలో రెండో స్థానంలో నిలిచారు. ఓటమి చవిచూసినా నియోజకవర్గ ప్రజలకు పల్లెత్తు మాట అనలేదు. పైగా విశాఖ నగరం పై తనకున్న అభిమానాన్ని చాటుకున్నారు. విశాఖ ప్రజలకు చాలా సార్లు అండగా నిలిచారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు విశాఖ పర్యటనకు వస్తే వైసిపి ప్రభుత్వం మూడు రోజులపాటు నిర్బంధించింది. ఆ సమయంలోనే పవన్ కళ్యాణ్ రాజకీయంగా మరింత రాటుదేలారు. రాజకీయంగా బలమైన ఉనికి చాటుకునే ప్రయత్నం చేశారు. వాస్తవానికి ఉభయగోదావరి జిల్లాల కంటే విశాఖలోనే పవన్ అభిమానులు ఎక్కువ. పవన్ వ్యక్తిత్వాన్ని సమర్ధించే వారు ఎక్కువ. అందుకే విశాఖపట్నం ప్రత్యేకంగా ఫోకస్ పెట్టారు పవన్ కళ్యాణ్. జనసేన తరఫున ఎక్కువమంది ఎమ్మెల్యేలు అయ్యారు కూడా ఈ జిల్లాల నుంచే. పార్టీ ఎటువంటి కార్యక్రమాలు మొదలుపెట్టినా విశాఖని ఎంపిక చేసుకుంటారు. సినీ రంగంతో పాటు రాజకీయ రంగాల్లో గుర్తింపు తీసుకొచ్చింది విశాఖ అని సగర్వంగా చెబుతుంటారు. తాజాగా సేనతో సేనాని పేరిట పార్టీ విస్తృతస్థాయి సమావేశాలు కూడా విశాఖ నగరంలోనే నిర్వహించారు. మొత్తానికైతే పవన్ కళ్యాణ్ విశాఖ తో ఉన్న అనుబంధం ఈనాటిది కాదు. మూడు దశాబ్దాల కిందట నాటిది.

# కేసీఆర్.. రూట్ అంతే



**హైదరాబాద్, సెప్టెంబర్ 3, (లక్ష్యంన్యూస్)**
"పార్టీ గీత దాటితే? బహిష్కరణ తప్పదు." ఇదే గత రెండు దశాబ్దాలుగా బీఆర్ఎస్ అనుసరించిన నిబంధన ఈ పార్టీ, బీఆర్ఎస్‌గా మారకముందే టీఆర్ఎస్‌గా ఉన్నప్పటి నుంచే?క్రమశిక్షణ విషయంలో ఒక్క అడుగు కూడా వెనక్కు తగ్గలేదు. గతంలో గాదె ఇన్నయ్య ? నేరుగా బహిష్కరణ.విజయశాంతి ? పార్టీకి వ్యతిరేక వ్యాఖ్యలు? వెంటనే వేటు.ఆలె నరేంద్ర ? హైకమాండ్ ఆదేశం ? వెంటనే ఎక్స్‌పెల్.భూపతి రెడ్డి ? బహిష్కరణ.2021లో ఈటల రాజేందర్ ? నేరుగా వేటు.ఈ ఉదాహరణలన్నీ ఒకే సందేశం ఇస్తాయి: "క్రమశిక్షణ అంటే క్రమశిక్షణే. ఎవరికీ మినహాయింపు లేదు." కానీ ఈసారి మాత్రం ఆ నియమంలో మినహాయింపు కనిపిస్తోంది. ఎందుకంటే? పార్టీ అధినేత కుమార్తె, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత విషయంలో? నేరుగా బహిష్కరణ కాకుండా ? సస్పెన్షన్. ఇదే ఇప్పుడు అందరి దృష్టిని ఆకర్షిస్తోంది.తీహార్ జైలు నుంచి బయటకొచ్చాక కవిత కొంతకాలం లో ప్రొఫైల్. కానీ 2025లో ? ఆమె పూర్తిగా పొలిటికల్ రీఎంట్రీ ఇచ్చారు. అదీ ? వరుస షాకులతో. షాక్ 1 ? బహిరంగ లేఖ.పార్టీ ఆవిర్భావ దినోత్సవాలపై నేరుగా విమర్శ. "కేడర్ అసంతృప్తిగా ఉంది" అంటూ కేసీఆర్‌కే బహిరంగ లేఖ రాయడం. అంతేకాదు? "కేసీఆర్ దేవుడే? కానీ చుట్టూ దెయ్యాలు" అన్న వ్యాఖ్య.షాక్ 2 ? కేటీఆర్‌పై కౌంటర్. కేటీఆర్ "ఇంటర్నల్ మ్యాటర్స్ బయటికి తీసుకురావొద్దు" అన్న వెంటనే? కవిత స్పందన: "వర్కింగ్ ప్రెసిడెంట్‌గా చేయాల్సిన పనులు చేయాలి. కేవలం ట్వీట్లు సరిపోవు." ఈ వ్యాఖ్య సూటిగా పార్టీ నంబర్ 2ని టార్గెట్ చేసింది.షాక్ 3 ? కాళేశ్వరం విచారణ నోటీసులపై ధర్నా. పార్టీ దూరంగా ఉంటే? కవిత ఇందిరాపార్క్‌లో బహిరంగంగా ధర్నా చేశారు. షాక్ 4 ? కేటీఆర్ ఏసీబీ విచారణ ? కవిత జగిత్యాల పర్యటన. ఒకే రోజు, వేరు వేరు సందేశాలు.ఇది కేడర్‌లో "సింబాలిక్ స్ప్లిట్"గా మారింది. షాక్ 5 ? తీన్మార్ మల్లన్న వివాదం. బీసీ రిజర్వేషన్ల సభలో మల్లన్న చేసిన వ్యాఖ్యలకు నేరుగా వార్నింగ్. మండలి చైర్మన్‌కు లేఖ రాసి చర్యలు కోరడం. పార్టీ అయితే? నిశ్శబ్దం.షాక్ 6 ? రెండు సభలు, ఒకే రోజు. జులై 26: ఉప్పల్‌లో కేటీఆర్ బీఆర్ఎస్ సభ, కొంపల్లిలో కవిత జాగృతి సభ. ఒకేరోజు, రెండు వేదికలు ? కేడర్ అయోమయానికి గురయ్యారు.షాక్ 7 ? బీసీ సాధన దీక్ష. బీఆర్ఎస్‌తో సంబంధం లేకుండా, స్వతంత్రంగా దీక్ష. "జై బీసీ, జై జాగృతి" నినాదాలు.షాక్ 8 ? కాళేశ్వరం బాంబు. హరీష్ రావు, సంతోష్ రావుల వల్లే అవినీతి మరక అంటిందని ఆరోపణ."నా తండ్రిపై సీబీఐ విచారణనా?" అంటూ కవిత సంచలన వ్యాఖ్య.ఈ వరుస షాకులన్నీ ఒకే సందేశం ఇచ్చాయి: కవిత ఇప్పుడు కేవలం పార్టీ నాయకురాలు కాదు.స్వతంత్ర రాజకీయ సెంటర్ ఆఫ్ పవర్. ఇప్పుడు ప్రధాన ప్రశ్న: కవిత నెక్స్ట్ స్టెప్ ఏంటి?... మూడు మార్గాలు చర్చలో ఉన్నాయి.జాగృతి కార్డు.తెలంగాణ జాగృతి ఇప్పటివరకూ బీఆర్ఎస్‌కు అనుబంధంగానే ఉంది. కానీ ఇప్పుడు అది స్వతంత్ర వేదికగా మారే అవకాశం ఉంది. జాగృతిని పార్టీగా మార్చే ప్రయత్నం?.. లేదా బలమైన ప్రెషర్ గ్రూప్‌గా నిలబెట్టే ప్రయత్నమా?కాంగ్రెస్ దగ్గరితనం. గత కొన్ని నెలలుగా కాంగ్రెస్ నేతలతో ఆమెకు పరోక్షంగా సమన్వయం ఉన్నట్టుగా చర్చలు. కవిత ? కాంగ్రెస్ కలయిక? ఇది రాజకీయంగా షాకింగ్ అయినా? అసాధ్యం కాదు.స్వతంత్ర దారి. ప్రత్యేకంగా బీసీ రిజర్వేషన్ల కార్డు తీసుకుని? "జై బీసీ ? జై జాగృతి" అనే నినాదాలతో కొత్త ప్లాట్‌ఫార్మ్. ఇది మైనార్టీ, దళిత, బీసీ ఓటర్లలో కొత్త కలయికకు దారితీయొచ్చు.మొత్తం మీద? 2025 సంవత్సరం బీఆర్ఎస్‌కి కవిత కల్లోలనామ సంవత్సరంగా మారిపోయింది.క్రమశిక్షణలో కఠినమైన పార్టీ? ఈసారి సస్పెన్షన్ వరకు మాత్రమే వెళ్ళడం ? అదే పెద్ద రాజకీయ సందేశం. ఇక అసలు సస్పెన్స్ ఒక్కటే మిగిలింది? "కవిత ఎటు దారి తీస్తుంది?"జాగృతి దారినా?కాంగ్రెస్ దగ్గరితనమా?లేదా? కొత్త పార్టీనా?ఏదైతేనేం? కవిత నిర్ణయం? తెలంగాణ రాజకీయ సమీకరణాలను మార్చే స్థాయిలో ఉండనుంది

# అడ్డంగా దొరికిపోతున్న వైసీపీ సోషల్ మీడియా

**విజయవాడ, సెప్టెంబర్ 3, (లక్ష్యంన్యూస్)**
ఒకప్పుడు వైయస్ జగన్ ను విమర్శించే క్రమంలో నారా లోకేష్ ఆభాసు పాలయ్యేవారు.. వైసిపి సోషల్ మీడియా కూడా లోకేష్ ను ఒక ఆట ఆడుకునేది. చినబాబు అని.. పప్పు అని.. మజ్జిగ తీయగా ఉందని ఇలా రకరకాలుగా విమర్శలు చేసేది. ఇప్పుడు ఆ విమర్శలకు లోకేష్ తావు ఇవ్వడం లేదు. అవకాశం ఇవ్వడం లేదు. అంతేకాదు అవకాశం దొరికితే వదిలిపెట్టడం లేదు. ఐదేళ్లు పూర్తిగా రాటు తేలిపోయాడు నారా లోకేష్. పైగా సామాజిక మాధ్యమాలను విపరీతంగా వినియోగించుకుంటూ వైసీపీ మీద తీవ్రస్థాయిలో విమర్శలు చేస్తున్నారు. తాజాగా తన ట్విట్టర్ ఖాతాలో ఓ పత్రికలో వచ్చిన కథనాన్ని ప్రముఖంగా ప్రస్తావిస్తూ వైసీపీ అధినేతను విమర్శించారు టిడిపి యువ నేతతెలుగుదేశం పార్టీ యువ నేత కొత్త రాజకీయాలు చేస్తున్నారు. ప్రతిపక్షాలు ఎన్ని రకాలుగా విమర్శలు చేస్తున్నప్పటికీ.. తనకంటూ బలమైన రాజకీయ పునాదిని వేసుకుంటున్నారు. ఎంతమంది ఎన్ని రకాలుగా వ్యాఖ్యలు చేస్తున్నప్పటికీ వచ్చిన అవకాశాన్ని వదిలిపెట్టడం లేదు. అవకాశం కోసం కొత్త వాతావరణాన్ని సృష్టించుకోడానికి వెనుకాడటం లేదు. అందువల్లే నారా లోకేష్ చాలామందికి నచ్చుతున్నాడు. జనం మెచ్చే నాయకుడిగా ఎదుగుతున్నాడు. బహుశా ఇంతటి మార్పు టిడిపి నేతలు కూడా ఊహించి ఉండరు. ఆ మార్పును తన ఒంట పట్టించుకోని సరికొత్త రాజకీయాలు చేస్తున్నారు నారా లోకేష్.పులివెందుల జడ్పిటిసి స్థానాన్ని కోల్పోయిన తర్వాత వైయస్ జగన్ తొలిసారిగా తన సొంత నియోజకవర్గానికి వచ్చారు. ఈ క్రమంలో పార్టీ నేతలతో భేటీ అయ్యారు. ఓటమికి సంబంధించి సమీక్ష కూడా నిర్వహించారు. నేతలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. సొంత నియోజకవర్గంలోనే ఇలాంటి ఫలితం వస్తే.. ఎలా అని నేతల మీద మండిపడ్డట్టు తెలుస్తోంది. సతీష్ రెడ్డి, అవినాష్ రెడ్డి.. రవీంద్రనాథ్ రెడ్డి.. ఇంకా కొంతమంది సీనియర్ నాయకులతో జగన్ చాలాసేపు భేటీ అయ్యారు. అయితే జగన్ వచ్చిన తర్వాత ఆయనను కలవడానికి కార్యకర్తలు పోటీపడ్డారు. ఈ క్రమంలో తనను కలవడానికి కొంతమందికి మాత్రమే జగన్ అవకాశం ఇచ్చారు. వారికి పార్టీ నాయకులు పాస్ లు జారీ చేశారు..పాస్ లు మాత్రమే జగన్ ను కలిశారు.ఇదే విషయాన్ని ఓ పత్రిక ప్రముఖంగా ప్రస్తావించింది. దానిని ప్రముఖంగా పేర్కొంటూ లోకేష్ వ్యంగ్యంగా విమర్శలు చేశారు. ఎమ్మెల్యేని కలవడానికి పాసులు ఇవ్వడం ఏంటని లోకేష్ మండిపడ్డారు. ఇది ఫ్యాన్ పార్టీ అధినేత స్టైల్ పరిపాలన అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. లోకేష్ చేసిన ట్వీట్ ప్రస్తుతం సోషల్ మీడియాలో సంచలనంగా మారింది.వైసిపి పాసుల వ్యవహారాన్ని ఓవర్గం మీడియా బలంగా ప్రచారం చేయడంతో సమాధానం చెప్పుకోలేని పరిస్థితి ఏర్పడింది.. వాస్తవానికి ఎప్పుడు కూడా ఇటువంటి పాసుల వ్యవహారాన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రాజకీయ నాయకులు ప్రోత్సహించలేదు. ఒకవేళ కార్యకర్తలతో అంతర్గత సమావేశాలు నిర్వహించాలంటే.. ముందుగానే వర్తమానం పంపేవారు. వర్తమానం అందిన కార్యకర్తలతో మాత్రమే నాయకులు మాట్లాడేవారు. అంత తప్ప ఇలా పాసులు ఎన్నడూ ఇవ్వలేదు. దీనినే రాజకీయ విశ్లేషకులు తప్పు పడుతున్నారు.

# ప్రతి పదివేల మందికి ఒక టాయ్ లెట్...




**హైదరాబాద్, సెప్టెంబర్ 3, (లక్ష్యంన్యూస్)**
పబ్లిక్ టాయిలెట్లు సరిగా లేక హైదరాబాద్‌లో ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు. దాదాపు 10 వేల మందికి ఒక టాయిలెట్ మాత్రమే అందుబాటులో ఉంది. ప్రభుత్వం కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నా ఫలితం ఉండటం లేదు. గతంలో ప్రారంభించిన అనేక టాయిలెట్లు దయనీయ స్థితిలో ఉన్నాయి. చెత్త పేరుకుపోయి, తలుపులు విరిగి, పనిరాకుండా పడి ఉన్నాయి. సులభ్ కాంప్లెక్సుల నిర్వహణపై కొంత సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఈ క్రమంలో నార్వే, టర్కీ, జపాన్ వంటి దేశాలు టాయిలెట్ల నిర్వహణ ఎందుకు మెరుగ్గా ఉందిపని మీద బయటకు వెళ్లిన సమయంలో కడుపు ఉబ్బి ఇబ్బంది పడ్డారా? కాంక్రీటు జంగల్‌లో మూత్రం పోయడానికి సరైన టాయిలెట్లు లేకపోవడం వల్ల ఇబ్బందికి గురయ్యారా?.. అయితే ఈ సమస్య ఎదుర్కొన్నది మీరొక్కరే కాదు. దేశవ్యాప్తంగా హైదరాబాద్ లాంటి మహానగరాలు, పట్టణాల్లో ఉన్న అనేక మంది ఇలా ఇబ్బంది పడుతున్నారు. ముఖ్యంగా భాగ్యనగరంలో 1.2 కోట్ల మందికి 1,385 పనిచేసే టాయిలెట్లు మాత్రమే ఉండటం పరిస్థితికి అద్దం పడుతోంది. ప్రభుత్వం ఎన్ని ప్రయత్నాలు చేస్తున్నా.. ఫలితాలు ఇవ్వడం లేదు. ఈ నేపథ్యంలో వందల, వేల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నా.. ఫలితం ఎందుకు రావడం లేదు? ఇలాంటి మౌలిక సదుపాయాల కల్పనలో మేటిగా ఉన్న నార్వే, టర్కీ, జపాన్ లాంటి దేశాల నుంచి మనం ఏం నేర్చుకోవాలి అనే విషయాలు ఇప్పుడు తెలుసుకుందాం.హైదరాబాద్‌లో 2025 ఫిబ్రవరి నాటికి 1,386 పబ్లిక్ టాయిలెట్లు మాత్రమే ఉపయోగంలో ఉన్నాయని గణాంకాలు చెబుతున్నాయి. ఈ లెక్కన పది వేల మందికి ఒక టాయిలెట్ ఉందని నిపుణులు అంచనా వేస్తున్నారు. కానీ అంచనాల ప్రకారం నగరంలో 9000లకు పైగా శౌచాలయాలు ఉండాలి. 2018లో జీహెచ్ఎంసీ 7,500 టాయిలెట్లను నిర్వహించేది. ఇప్పుడు దాదాపు 80 శాతం.. నిర్లక్ష్యం, నిర్వహణ లేకపోవడం వల్ల మరుగున పడ్డాయి. ఇక్కడ గమనించాల్సిన విషయం ఏంటంటే.. హైదరాబాద్‌ను బహిరంగ మలవిసర్జన రహితంగా ఇప్పటికే ప్రకటించడం. మరి భాగ్యనగరం ఓపెన్ డెఫికేష్ ఫ్రీగా ఉందా?నార్వేతో పాటు స్వీడన్, డెన్మార్క్, ఫిన్‌లాండ్, ఐస్‌లాండ్.. యురోపియన్ దేశాల్లో టాయిలెట్లను 'పబ్లిక్ డిగ్నిటీ'గా భావిస్తారు. స్వీడన్‌లో ఉన్న టాయిలెట్లు వాటి ప్రత్యేక డిజైన్‌లు, శుభ్రతకు ప్రసిద్ధి. స్టాక్‌హోమ్ వంటి నగరాల్లో సెల్ఫ్‌క్లీన్ పబ్లిక్ టాయిలెట్లు ఉంటాయి. ఒకరు వాడిన తర్వాత.. వాటికవే ఫ్లష్ చేసుకుంటాయి. డిస్ఇన్ఫెక్ట్ చేసుకుని.. తర్వాత ఉపయోగించే వారికి ఎలాంటి అసౌకర్యం లేకుండా చూసుకుంటాయి.ఫిన్‌లాండ్ రాజధాని హెల్సింకిలో టాయిలెట్లు ఎక్కడెక్కడ ఉన్నాయో ఆన్‌లైన్, యాప్స్ ద్వారా తెలుసుకోవచ్చు. రైల్వే స్టేషన్లు, బస్‌స్టాప్ వంటి ట్రాన్స్‌పోర్ట్ హబ్‌ల్లో టాయిలెట్లను క్లీన్గా మెయింటేన్ చేస్తారు. టర్కీలో స్క్వాట్ స్టైల్ (ఇండియన్ స్టైల్) టాయిలెట్లనే ఉపయోగిస్తారు. పబ్లిక్ ప్రాంతాల్లోనూ ఇలాంటివే ఉంటాయి. వాటిని వెస్ట్రన్ టాయిలెట్లతో మార్చకుండా.. అప్‌గ్రేడ్ చేస్తున్నారు. ఫ్లోర్‌ను వాటంతట అదే క్లీన్ చేసుకునేటట్టు ఏర్పాటు చేస్తున్నారు. సిబ్బందిని ఏర్పాటు చేసి.. ఎప్పటికప్పుడు శుభ్రత ఉండేలా చర్యలు తీసుకుంటున్నారు. ఇక మెయింటెనెన్స్ కోసం 1-2 లిరా (రూ.5-10 ) తీసుకుంటున్నారు. అందుకు తగ్గట్టే మెయింటేనెన్స్ ఉంటోంది. జపాన్‌లో రైల్వే స్టేషన్లు, బస్టాండ్లు, పబ్లిక్ ప్రాంతాల్లో ఉన్న టాయిలెట్లు.. ఇళ్లలో ఎలా ఉంటాయో అలా శుభ్రంగా ఉంచుతారు. వీటిని సరిగా మెయింటేన్ చేయడం అందరి బాధ్యత అని భావిస్తారు.ఈ పరిస్థితిని చక్కదిద్దడానికి ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తున్నా.. ఫలితాలివ్వడం లేదు. హైదరాబాద్ లిమిట్స్‌లో ఉన్న పబ్లిక్ టాయిలెట్లలో.. పని చేయకుండా పడి ఉన్న 1370 టాయిలెట్లను పునరుద్ధరించడానికి 2025 జూన్‌లో ప్రతిపాదనలు సిద్ధం చేసింది జీహెచ్ఎంసీ. దీని ప్రకారం ప్రీ ఫ్యాబ్రికేటెడ్ టాయిలెట్స్, ఆర్‌సీసీ టాయిలెట్లు, ఈ-టాయిలెట్స్, షీ-టాయిలెట్స్, బయో టాయిలెట్స్‌ను అవి ఉన్నచోటునే రీడిజైన్, రీఫర్బిష్ చేస్తారు. బిల్డ్ అండ్ ట్రాన్స్‌ఫర్ మోడ్‌లో ఇలా చేయాలని ఆలోచించాలి. ఈ ప్రతిపాదనలను స్టాండింగ్ కమిటీ అనుమతి కోసం పంపించారు. అయితే జులై నెల చివరలో 525 టాయిలెట్లను పునరుద్ధరిస్తామని అధికారులు చెప్పారు.ప్రస్తుతం హైదరాబాద్‌లోని చాలా టాయిలెట్లు దారుణ పరిస్థితిలో ఉన్నాయి. డోర్లు విరిగిపోవడం, చెత్తతో నిండిపోవడం, నీరు, డ్రైనేజీ సరిగా లేకపోవడం నిరుపయోగంగా పడి ఉన్నాయి. కొన్ని సులభ్ కాంప్లెక్సుల్లో మాత్రమే నిర్వహణ సక్రమంగా ఉంది. పబ్లిక్ టాయిలెట్లు అవసరం రోజురోజుకు పెరుగుతున్నా.. వాటిని సక్రమంగా నిర్వహించడంలో జీహెచ్ఎంసీ ఫెయిల్ అవుతోందనే విమర్శలు వస్తున్నాయి.విదేశాల్లో ఉన్నట్లు.. పట్టణ ప్రాంతాల్లో పబ్లిక్ టాయిలెట్లు ఎక్కడెక్కడ ఉన్నాయో తెలుసుకునే వ్యవస్థ భారత్‌లో ఇప్పటికే ఉంది. గూగుల్ ద్వారా ఈ వివరాలు తెలుసుకోవచ్చు. ఈ మేరకు కేంద్ర హౌసింగ్ అండ్ అర్బన్ అఫైర్స్ మంత్రిత్వ శాఖ గూగుల్‌తో ఒప్పందం చేసుకుంది. స్వచ్ఛ భారత్ మిషన్) టాయిలెట్ అంటే సెర్చ్ చేస్తే.. అవి ఎక్కడెక్కడ ఉన్నాయో చూపిస్తుంది. వీటి నిర్వహణ గురించి కంప్లైంట్ చేయాలంటే జీహెచ్ఎంసీ యాప్, లేదా స్వచ్ఛత యాప్‌లోకి వెళ్లాలి. దీంత ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. ఒక యాప్ లేదా ఆన్‌లైన్ పోర్టల్‌లో అన్ని రకాల పబ్లిక్ టాయిలెట్ల గురించి వివరాలు ఉండాలని, ఫిర్యాదు చేసే వ్యవస్థకు కూడా ఉండాలని ప్రజలు అభిప్రాయపడుతున్నారు.మరోవైపు, వెబ్‌సైట్‌లో సరైన వివరాలు రావడం లేదు. సులభ్, పీఎఫ్‌టీ టాయిలెట్స్, సులభ్ కాంప్లెక్స్ అంటూ ఏ టాయిలెట్ రకం సెలెక్ట్ చేసుకున్నా.. ఒకే రకమైన సమాచారం వస్తోంది. ఇలా.. రూ. వందల కోట్లలో నిధులు ఖర్చు చేస్తున్నా, టెక్నాలజీ అందుబాటులో ఉన్నా హైదరాబాద్ లాంటి నగరాల్లో పబ్లిక్ టాయిలెట్ల పరిస్థితి మెరుగుపడటం లేదు. ప్రభుత్వాలు కేటాయించే నిధులు కాంట్రాక్టర్లు పక్కదారి పట్టించకుండా ఉంటే.. పైన చెప్పుకున్న దేశాల్లోలాగా పబ్లిక్ టాయిలెట్లను శుభ్రంగా ఉంచుకునే ప్రయత్నం చేయగలం.ఇప్పటికే ప్రభుత్వం ఈ దిశగా చర్యలు తీసుకుంటున్నా.. అవి వేగంగా ముందుకు కదలడం లేదు. అందుకే పబ్లిక్ టాయిలెట్ల నిర్వహణను ప్రభుత్వం సీరియస్‌గా తీసుకోవాల్సిన అవసరం ఉంది. ఎందుకంటే.. గతంలో అట్టహాసంగా ప్రారంభించిన పబ్లిక్ టాయిలెట్లు ప్రస్తుతం ఎలా ఉన్నాయో మనం చూస్తునే ఉన్నాయి. ఇలా జరగాలంటే ప్రజల పన్నులకు ప్రభుత్వాలు జవాబుదారీగా ఉండాలి. నియమనిబంధనలు ఉల్లంఘించినవారిపై కఠిన చర్యలు తీసుకోవాలి. పౌరులు కూడా ప్రజా ఆస్తుల పట్ల సామాజిక బాధ్యతతో ప్రవర్తించాలి. పరిశుభ్రత ప్రజా ఉద్యమంగా మారే వరకు.. కడుపు ఖాళీ చేసేందుకు అవస్థలు పడాల్సిందే!

# పార్టీ దిశ గా కవిత అడుగులు

**హైదరాబాద్, సెప్టెంబర్ 3, (లక్ష్యంన్యూస్)**
కేసీఆర్ కుమార్తె, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఇక స్వతంత్రంగా రాజకీయాలు చేయాలని నిర్ణయించుకున్నారు. పార్టీ నుంచి సస్పెండ్ చేస్తూ కేసీఆర్ నిర్ణయం తీసుకోవడంతో ఆ పార్టీ ద్వారా వచ్చిన పదవులన్నింటినీ వదులుకోవాలని డిసైడయ్యారు. అందులో భాగంగా ఎమ్మెల్సీ పదవికి కూడా రాజీనామా చేయాలని అనుకుంటున్నారు. . కవిత ప్రస్తుతం నిజామాబాద్ స్థానిక సంస్థల నుంచి ఎమ్మెల్సీగా ఉన్నారు. కవిత పదవీ కాలం 2028 జనవరి నాలుగో తేదీ వరకూ ఉంది. రెండేళ్ల మూడు నెలల వరకూ పదవీ కాలం ఉంది. కవిత రాజీనామా చేస్తే ఉపఎన్నికలు ఖాయంగా జరుగుతాయని అనుకోవచ్చు. 2022లో జరిగిన నిజామాబాద్ స్థానిక సంస్థల ఎన్నికల్లో కవిత ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అప్పట్లో బీఆర్ఎస్ పార్టీకి తిరుగులేని బలం ఉండటంతో పోటీకి ఎవరూ నిలబడలేకపోయారు. అంతకు ముందు అదే స్థానానికి 2020లో జరిగిన ఉపఎన్నికల్లో ఏకపక్షంగా గెలిచారు.ఇప్పుడు ఎమ్మెల్సీ పదవికి కవిత రాజీనామా చేస్తే మండలి చైర్మన్ వెంటనే ఆమోదించే అవకాశాలు ఉన్నాయి. అంటే ఆ స్థానం ఖాళీ అయిపోతుంది. రెండేళ్లకుపైగా పదవి కాలం ఉన్నందున ఎన్నికల సంఘం ఉపఎన్నిక నిర్వహిస్తుంది. ఆ ఎన్నికలో కవిత పోటీ చేసే అవకాశాలు ఉండకపోవచ్చు. కానీ బీఆర్ఎస్ పార్టీకి అడ్వాంటేజ్ తక్కువగా ఉంటుంది. ఎన్నికల ఫలితాల తర్వాత పార్టీల బలాబలాల్లో పూర్తిగా మార్పు వచ్చింది. నిజామాబాద్ జిల్లాలో బీఆర్ఎస్ పట్టు కోల్పోయింది. బీఆర్ఎస్ అభ్యర్థి పార్లమెంట్ ఎన్నికల్లో మూడో స్థానంలో నిలిచారు. స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులు చాలా వరకూ పార్టీలు మారిపోయారు. బీజేపీ కాంగ్రెస్‌లలో చేరిపోయారు.
ఇప్పుడు స్థానిక సంస్థల ఉపఎన్నికలు వస్తే బీఆర్ఎస్ పార్టీ తన ఓటర్లను కాపాడుకోవడం చాలా కష్టం . అందుకే ఆ పార్టీకి చాలా తక్కువ అవకాశాలు ఉంటాయి. అంటే కవిత రాజీనామా చేస్తే.. ఓ ఎమ్మెల్సీ స్థానం కోల్పోయినట్లు



అవుతుంది. బీజేపీ, కాంగ్రెస్ పార్టీల మధ్యనే పోరాటం జరిగితే.. బీఆర్ఎస్ పరిస్థితి మరింత ఇబ్బందికరంగా ఉంటుంది. కవితకు ఎమ్మెల్సీ పదవి పోతుంది. దాని వల్ల బీఆర్ఎస్ కూ ఒరిగేదేమీ ఉండదు. ఇవన్నీ ఆలోచించి కవిత నిర్ణయం తీసుకుంటారని భావిస్తున్నారు.

# రేవంత్ మైండ్ గేమ్



**హైదరాబాద్, సెప్టెంబర్ 3, (లక్ష్యంన్యూస్)**
తెలంగాణ కాంగ్రెస్ మాత్రం ఒక విషయంలో రాజకీయ చతరతను చాటింది. వ్యూహాత్మకంగా ఎత్తుగడ వేసింది. ముఖ్యంగా రేవంత్ రెడ్డి కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన అవకతవకలపై విచారణను సీబీఐకి అప్పగించడం రెండు పార్టీలను ఇరకాటంలోకి నెట్టడమేనంటున్నారు. తెలంగాణ రాష్ట్రంలో తమకు ప్రత్యర్థి పార్టీలైన బీఆర్ఎస్, బీజేపీలను ఇబ్బందుల్లోకి నెట్టేందుకు మాత్రమే సీబీఐకి కాళేశ్వరం ప్రాజెక్టు విచారణను అప్పగించారన్నది వాస్తవం. కాళేశ్వరం ప్రాజెక్టు లో జరిగిన అక్రమాలపై మరింత లోతుగా దర్యాప్తు చేసేందుకు సీబీఐకి అప్పగించాలని శాసనసభ నిర్ణయించినా ముందుగా ముఖ్యమంత్రి తో పాటు మంత్రులు కూడా సీబీఐకి అప్పగించాలని డిసైడ్ అయి శాసనసభలో చర్చ పెట్టి తీర్మానం చేశారు ఎవరు అవునన్నా కాదన్నా తెలంగాణలో ప్రధాన ప్రత్యర్థి బీఆర్ఎస్. దానిని నేరుగా రాష్ట్ర ప్రభుత్వ దర్యాప్తు సంస్థలచేత విచారణ చేయించి చర్యలు తీసుకుంటే, ఒకవేళ కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన అవకతవకలపై కేసీఆర్ ను అరెస్ట్ చేయడానికి సిద్ధమయితే అది కాంగ్రెస్ ప్రభుత్వానికి రాజకీయంగా నష్టం జరుగుతుంది. బీఆర్ఎస్ కు సానుభూతి పెరుగుతుంది. లక్షా నలభై ఏడు వేల కోట్ల రూపాయలు వ్యయం చేసి నిర్మించి కాళేశ్వరం ప్రాజెక్టును నిర్మించినా చుక్క నీరు అందకపోగా, మేడిగడ్డ కూలిపోయిందన్న రాజకీయ విమర్శల వరకూ కాంగ్రెస్ చేయవచ్చు. అదే చర్యలకు దిగితే అది కారు పార్టీకి సానుభూతిగా మారి తమకు రాజకీయంగా ఇబ్బందులు ఎదురవుతాయి. అదేసమయంలో బీజేపీ కోర్టులోకి బంతి నెట్టాలని కూడా కాంగ్రెస్ చేసిన ప్రయత్నంగా కనిపిస్తుంది. సీబీఐ విచారణ అంటే అది కేంద్ర ప్రభుత్వం అధినంలో ఉంటుంది. సీబీఐ అంటే కేంద్రం చెప్పినట్లే నడుస్తుందని, దాని జేబు సంస్థ అని కూడా చాలా మంది నమ్ముతారు. అందుకోసమే కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన అవకతవకలపై విచారణను కేంద్రం కోర్టులోకి నెట్టేశారు. సీబీఐ విచారణ అంటే సుదీర్ఘకాలం సాగుతుంది. ఈ విషయం అనేక కేసుల్లో వెల్లడియింది. ఈ కేసులో సీబీఐ విచారణలో ఆలస్యం జరిగితే అది బీజేపీ పై కూడా విమర్శలు చేయడానికి ఉపయోగపడుతుంది. అందుకోసమే తన చేతికి మట్టి అంటకుండా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన అవకతవకలపై విచారణను సీబీఐకి అప్పగించారన్న విశ్లేషణలు వెలువడుతున్నాయి. అయితే కాంగ్రెస్ చేసే విమర్శలను, సీబీఐ విచారణను జనం నమ్ముతారా? లేదా? అన్నది పక్కన పెడితే హస్తం పార్టీకి జరిగే రాజకీయ నష్టం మాత్రం తక్కువగా ఉండటానికే ఈ నిర్ణయం తీసుకున్నారన్న విషయం స్పష్టంగా అర్థమవుతుంది. మరొకవైపు బీజేపీ, బీఆర్ఎస్ పొత్తుకు కూడా రేవంత్ రెడ్డి ఈ నిర్ణయంతో చెక్ పెట్టినట్లయింది మరొకవైపు కేంద్ర దర్యాప్తు సంస్థ సీబీఐ పరిధిలో ఉన్న 7,072 అవినీతి కేసుల విచారణ పలు కోర్టుల్లో పెండింగ్ లో ఉందని కేంద్ర నిఘా కమిషన్ తన వార్షిక నివేదికలో వెల్లడించింది. దీనిలో 379 కేసులు ఇరవై ఏళ్లకు పైగా పెండింగ్ లో ఉండటం గమనార్హం. విడుదల చేసిన ఈ నివేదిక ప్రకారం.. గతేడాది డిసెంబరు 31 నాటికి 1,506 కేసులు మూడేళ్లలోపు పెండింగ్ లో ఉన్నాయని పేర్కొంది. ఇది ఎంతగానో ఆందోళన కలిగించే విషయమని కేంద్ర నిఘా కమిషన్ పేర్కొంది. కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన అవకతవకలపై రాష్ట్ర ప్రభుత్వం సీబీఐకి అప్పగించడంతో ఈ కేసు కూడా ఏళ్లు పట్టే అవకాశముందని అర్థమవుతుంది. దీంతో కాళేశ్వరం కేసులో మళ్లీ ఎన్నికల వరకూ ఏమీ తేలే అవకాశం మాత్రం లేదనే చెప్పాలి.
కేంద్రం ఒప్పుకుంటేనేకాళేశ్వరం ప్రాజెక్టుపై విచారణ చేపట్టేందుకు సీబీఐకి అవకాశముంటుందా? అన్న ప్రశ్నకు సీబీఐ మాజీ జాయింట్ డైరెక్టర్ వి.వి. లక్ష్మీనారాయణ తన అభిప్రాయాన్నితెలిపారు.కాళేశ్వరం లో పాత్ర ఉన్నది రాష్ట్రప్రభుత్వ ఉద్యోగులకు మాత్రమేనని, రాష్ట్రప్రభుత్వ ఉద్యోగులను విచారించే అధికారం సీబీఐ కి ఉందదని లక్ష్మీనారాయణ చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం సెక్షన్ 6 నోటిఫికేషన్ ఇచ్చినంత మాత్రాన సీబీఐ విచారణ చేపట్టలేదని ఆయన పేర్కొన్నారు. చి... కేంద్రం కూడా అందుకు ఒప్పుకోవాలని, ఒప్పుకుంటూ కేంద్రం సెక్షన్ 5 నోటిఫికేషన్ జారీ చేస్తేనే సీబీఐ కి అనుమతి వచ్చినట్లుగా భావించాలని లక్ష్మీనారాయణ తెలిపారు. రాష్ట్రప్రభుత్వం ఇచ్చే సాధారణ అంగీకారం వల్ల సీబీఐ కేసు విచారణ చేపట్టడం సాధ్యం కాదని, సుగాలి ప్రీతి విషయంలో కూడా అదే జరిగిందని చెప్పారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నోటిఫికేషన్ ఇచ్చినా.. కేంద్రం సెక్షన్ 5 నోటిఫికేషన్ ఇంకా ఇవ్వలేదు కాబట్టే కేసు నిలిచిపోయిందని లక్ష్మీనారాయణ చెప్పారు.

## ఎంగిలి బతుకమ్మ నుంచి

# సద్దుల బతుకమ్మ వరకు



**హైదరాబాద్, సెప్టెంబర్ 3, (లక్ష్యంన్యూస్)**

దసరా నవరాత్రులతో సమానంగా వైభవంగా జరుపుకునే పండుగ బతుకమ్మ. ప్రకృతితో మనిషికి ఉన్న సంబంధం విడదీయరానిది అని చాటిచెప్పే పండుగ ఇది. శరన్నవరాత్రుల్లో తొమ్మిది రోజులు తొమ్మిది అలంకారాల్లో అమ్మవారిని పూజించినట్టే.. 9 రూపాల్లో బతుకమ్మను పూజిస్తారు. ఏటా మహాలయ అమావాస్య రోజు ప్రారంభమై... అమావాస్య, పాడ్యమి, విదియ, తదియ, చవితి, పంచమి, షష్టి, సప్తమి, అష్టమి వరకూ 9 రోజులు జరుపుకుంటారు. బతుకమ్మ పండుగ ప్రారంభమైన మర్నాటి నుంచి దసరా నవరాత్రులు మొదలవుతాయి. ఈ ఏడాది సెప్టెంబర్ 21 మహాలయ అమావాస్య నుంచి 30 దుర్గాష్టమి వరకూ వరకూ బతుకమ్మ జరుపుకుంటారు

**మొదటి రోజు ఎంగిలి పూల బతుకమ్మ**

మహాలయ అమావాస్య నుంచి బతుకమ్మ మొదలవుతుంది. ఈ రోజు పేర్చే పూలు ముందురోజు తీసుకొచ్చి వాడిపోకుండా నీళ్లలో వేసి మర్నాడు బతుకమ్మ పేర్చుతారు. మొదటి రోజు తమ పూర్వీకులకు అన్నదానం చేసిన తర్వాత బతుకమ్మ పేర్చుతారు..అందుకోసం ఎంగిలిపూల బతుకమ్మ అంటారు. ఈ రోజు బియ్యంతో కలిపి నువ్వులు, బియ్యం పిండి నైవేద్యంగా సమర్పిస్తారు.

**రెండో రోజు అటుకుల బతుకమ్మ**

దసరా నవరాత్రుల మొదటి రోజు...ఆశ్వయుజ మాసం మొదటి రోజున అటుకుల బతుకమ్మ జరుపుకుంటారు. ఈ రోజు తంగేడు, గునుగు, బంతిపూలు, చామంతి, గడ్డిపూలతో రెండు లైన్లలో బతుకమ్మను పేరుస్తారు. ఈ రోజు బెల్లం, అటుకులు నైవేద్యంగా సమర్పిస్తారు.

**మూడో రోజు ముద్దపప్పు బతుకమ్మ**

మూడవ రోజు ముద్దపప్పు బతుకమ్మ జరుపుకుంటారు. ఈ రోజు చామంతి, మందారం, సీతమ్మ జడ, రామబాణం పూలు పేర్చి బతుకమ్మను అందంగా అలంకరిస్తారు. గౌరమ్మకు పూజలు చేసి అనంతరం దగ్గరున్న నీటిలో నిమజ్జనం చేస్తారు. ఈ రోజు ముద్దపప్పు, పాలు బెల్లంతో కలిపి నైవేద్యంగా సమర్పిస్తారు

**నాల్గవ రోజు నాన బియ్యం బతుకమ్మ**

ఆశ్వయుజ మాసం తదియ రోజు నాన బియ్యం బతుకమ్మను పేర్చుతారు. తంగేడు, గునుగు పూలతో పేర్చి గౌరమ్మను పెట్టి పూజిస్తారు. నానబెట్టిన బియ్యం, పాలు బెల్లం నివేదిస్తారు

**ఐదవ రోజు అట్ల బతుకమ్మ**

అశ్వయుజ మాసం చవితి రోజు అట్ల బతుకమ్మను పూజిస్తారు. ఈ రోజు గౌరమ్మకు గోధుమ అట్లు లేదా బియ్యం పిండితో వేసిన దేసెలు నివేదిస్తారు

**ఆరో రోజు అలిగిన బతుకమ్మ**

ఆశ్వయుజ మాసం పంచమి రోజు అలిగిన బతుకమ్మను ఆరాధిస్తారు. ఈ రోజు బతుకమ్మ అలుగుతుందని..ఏమీ తినదని అంటారు. అందుకే నైవేద్యం సమర్పించరు.

**ఏడో రోజు వేపకాయ బతుకమ్మ**

ఆశ్వయుజ శుక్ల షష్టి బతుకమ్మ పండుగ ఏడో రోజు వేపకాయల బతుకమ్మను పూజిస్తారు. ఈ రోజు బియ్యం పిండిని బాగా వేయించి వేప పండ్ల ఆకారంలో తయారు చేసి నివేదిస్తారు

**ఎనిమిదో రోజు వెన్నముద్దల బతుకమ్మ**

ఆశ్వయుజ మాసం శుక్ల పక్షం సప్తమి రోజు వెన్నముద్దల బతుకమ్మను పూజిస్తారు. ఈ రోజు నువ్వులు, వెన్న, నెయ్యి బెల్లం నివేదిస్తారు

**ఆఖరి రోజు సద్దుల బతుకమ్మ**

ఆశ్వయుజ శుక్ల అష్టమి... బతుకమ్మ పండుగలో చివరిరోజు సద్దుల బతుకమ్మ. ఈ రోజు ఊరూవాడా సంబురమే. గౌరమ్మను పూజించి చిన్నా పెద్దా ఆడిపాడి గౌరమ్మను సందడిగా తీసుకెళ్లి నిమజ్జనం చేస్తారు. ఈ రోజు 5 రకాల నైవేద్యాలు సమర్పిస్తారు.

# గులాబీ ఓటమే లక్ష్యమా...



**హైదరాబాద్, సెప్టెంబర్ 4, (లక్ష్యంన్యూస్)**

తెలంగాణ రాజకీయాల్లో ఇప్పుడు కల్వకుంట్ల కవిత ఎపిసోడ్.. ఉత్కంఠ రేపుతోంది. కవిత పార్టీ గీత దాటిందని పేర్కొన్న బీఆర్ఎస్.. ఆమెను సస్పెండ్ చేస్తున్నట్లు సంచలన ప్రకటన విడుదల చేసింది. ఈ నేపథ్యంలోనే ఇప్పుడు కవిత ఏం చేస్తారనేది రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. పార్టీ సస్పెండ్ చేయడంతో.. ఆమె తర్వాతి అడుగులు ఎటు వైపు అనే చర్చ జోరందుకుంది. సొంత పార్టీపై, నేతలపై విమర్శలు గుప్పించిన కవిత.. ఏం సాధించారు.. ఏం సాధించాలని అనుకుంటున్నారు?బీఆర్ఎస్ పార్టీలో గత కొంతకాలంగా ధిక్కార స్వరం వినిపిస్తున్న ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితపై ఎట్టకేలకు వేటుపడింది. పార్టీ వ్యతిరేక వ్యాఖ్యలు, విధానాలు ఎవరు అవలంభించినా.. వారిపై కఠిన చర్యలు తప్పవని గతంలో ఓ సందర్భంలో గులాబీ బాస్ కేసీఆర్ మీడియా ముందే స్పష్టం చేసిన సంగతి తెలిసిందే. అయితే గత కొన్ని రోజులుగా బీఆర్ఎస్ నేతలపై తీవ్ర విమర్శలు గుప్పిస్తున్న కవితపై.. ఇన్ని రోజులుగా ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో.. ఆమె కేసీఆర్ కుమార్తె కావడం వల్లే.. వదిలేస్తున్నారనే వాదనలు వినిపించాయి. ఇప్పుడు ఏకంగా హరీష్ రావు, సంతోష్ రావు లాంటి సీనియర్ నేతలు, కేసీఆర్ కుటుంబ సభ్యులపైనా కవిత సంచలన ఆరోపణలు చేయడం సర్వత్రా ఉత్కంఠకు తెరలేపింది. అయితే ఇప్పటికి కూడా కవిత తన తండ్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కోసమే తన పోరాటం అంటూ వ్యాఖ్యలు చేయడం గమనార్హం.బీఆర్ఎస్ నుంచి తనను సస్పెండ్ చేస్తూ నిర్ణయం తీసుకున్న వేళ.. కల్వకుంట్ల కవిత తదుపరి నిర్ణయంపై ఆసక్తి నెలకొంది. ఆమె పార్టీ సభ్యత్వానికి, ఎమ్మెల్సీ పదవికి కవిత రాజీనామా చేసే అవకాశాలు కనిపిస్తున్నాయి. అయితే గత కొంతకాలంగా గులాబీ పార్టీపై విరుచుకుపడుతూ.. సొంతంగా జాగృతి నేతలతో ఆందోళనలు, నిరసనలు, ప్రకటనలు చేస్తున్న కవిత.. పార్టీలో తాను ఇమడలేకపోతున్నానంటూ పరోక్షంగా సంకేతాలు ఇచ్చారు. ఈ క్రమంలోనే విమర్శలను తీవ్రతరం చేసి.. తాను పార్టీని విడిచిపెట్టడం కాకుండా.. పార్టీయే తనపై వేటు వేసేలా చేసుకున్నారనే చర్చ జరుగుతోంది. ఏది ఏమైనా పార్టీ నుంచి బయటికి వెళ్లాలన్న తన ప్రయత్నంలో ఆమె సక్సెస్ అయిందని రాజకీయ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.పార్టీ సస్పెండ్ చేసిన నేపథ్యంలో ఇప్పుడు కవిత నిర్ణయం ఏంటి అనేది యావత్ తెలంగాణ సమాజం ఉత్కంఠగా ఎదురుచూస్తోంది. ఆమె కొత్తగా పార్టీ పెడతారా లేక ఇతర పార్టీల్లోకి వెళ్తారా అనే చర్చ జరుగుతోంది. తెలంగాణలో బీఆర్ఎస్‌కు ప్రత్యామ్నాయంగా ఉన్న కాంగ్రెస్, బీజేపీలపై కవిత గత కొన్నేళ్లుగా తీవ్ర విమర్శలు చేస్తున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే ఆమె వేరే పార్టీల్లోకి వెళ్లే ప్రసక్తి లేదని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఇక ఇప్పటికే తెలంగాణ జాగృతి వ్యవస్థాపకురాలుగా ఉన్న కల్వకుంట్ల కవిత .. సొంతంగా పార్టీ పెట్టే అవకాశాలే ఎక్కువగా ఉన్నాయని పేర్కొంటున్నారు. అదే జరిగితే తెలంగాణ గడ్డపై మరో కొత్త పార్టీ అవతరించనుందనే వాదనలు వినిపిస్తున్నాయి.మరోవైపు.. బీఆర్ఎస్‌లో ఉండగానే సొంత పార్టీపై బహిరంగంగానే విమర్శలు గుప్పించిన కవిత.. పార్టీ నుంచి బయటికి వెళ్లిన తర్వాత ఆ డోసు మరింత పెంచే అవకాశాలు ఉన్నాయని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. మొదట జగదీష్ రెడ్డి, ఆ తర్వాత హరీష్ రావు, సంతోష్ రావులపై విమర్శలు చేసిన కవిత.. ఆ తర్వాత ఎవరిని టార్గెట్ చేస్తారోననే ఉత్కంఠ నెలకొంది. ఇక పార్టీ నుంచి బయటికి వచ్చిన తర్వాత ఆమె లక్ష్యం ఏంటి అనే ప్రశ్నలు కూడా వెల్లువెత్తుతున్నాయి. బీఆర్ఎస్‌పై ఇప్పటికే తీవ్ర విమర్శలు చేస్తున్న కవిత.. ఇకపై మరింత ఎక్కువగా ఆ పార్టీని టార్గెట్ చేసుకోవచ్చనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. తాను అధికారంలోకి రాలేకపోవచ్చు, కానీ తాను టార్గెట్ చేసిన వాళ్లను కూడా అధికారంలోకి రాకుండా చూడాలనే పంతంతో కవిత పని చేసే అవకాశాలు కనిపిస్తున్నాయి.బీఆర్ఎస్ పార్టీ నుంచి కవిత సస్పెండ్ కావడం ఇప్పుడు ఎవరికి లాభం అనే చర్చ కూడా ప్రస్తుతం తెలంగాణలో జరుగుతోంది. కవిత ఎపిసోడ్ కచ్చితంగా బీఆర్ఎస్ పార్టీకి నష్టం చేకూరుస్తుందని, విపక్ష ఓటు బ్యాంకు చీలిపోవడం కాంగ్రెస్ పార్టీకి కలిసొస్తుందని రాజకీయ విశ్లేషకులు ప్రొఫెసర్ నాగేశ్వర్ అంచనా వేస్తున్నారు. అయితే బీఆర్ఎస్ పార్టీ ఓటు బ్యాంక్‌ను కవిత ఎంత మేర చీల్చగలరనే ప్రశ్న కూడా తలెత్తుతోంది. కేసీఆర్ నీడ నుంచి బయటకొచ్చిన కవిత తన ఉనికిని నిలబెట్టుకోవడం అంత ఈజీ కాదనే విశ్లేషణలు వినిపిస్తున్నాయి.అయితే ఇక మీదట కవిత వేయబోయే ప్రతి అడుగు బీఆర్ఎస్‌ను దెబ్బతీసే దిశగానే ఉంటుందని.. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో గులాబీ జెండా ఎగరకుండా చేయడమే ఆమె అంతిమ లక్ష్యం కావొచ్చని కూడా రాజకీయ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. అయితే రాజకీయాలు చాలా వేగంగా మారుతుంటాయి. మరో రెండేళ్ల తర్వాత పరిస్థితులు ఎలా ఉంటాయో ఇప్పుడే అంచనా వేయడం కష్టం. అప్పటికి మళ్లీ కవిత తన తండ్రి పంచన చేరినా ఆశ్చర్యపోవాల్సిన అవసరం ఉండదు. ఇప్పటి వరకైతే కవిత, కేసీఆర్ పార్టీ దారులు వేరయ్యాయని.. ఇద్దరి టార్గెట్ వేరనేది సుస్పష్టం.

# జగన్ తప్పు చేస్తున్నారా,,, రైట్ చేస్తున్నారా?

**విజయవాడ, సెప్టెంబర్ 3, (లక్ష్యంన్యూస్)**

వైసీపీ చీఫ్ జగన్ తప్పు చేస్తున్నారు. అసెంబ్లీకి గైర్హాజరవుతూ ఆయన తనకు వచ్చే సానుభూతిని కూడా కాదనుకుంటున్నారు. గతంలో వైఎస్ రాజశేఖర్ రెడ్డితో సమాన వయస్కుడు, రాజకీయంలో సహచరుడు అయిన చంద్రబాబు తనకంటే వయసులోనూ, అనుభవంలోనూ చిన్నవాడైన జగన్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో దాదాపు మూడున్నరేళ్ల పాటు శాసనసభ సమావేశాలకు హాజరయ్యారు. అవమానాలను భరించారు. జగన్ కాకపోయినా వైసీపీ నేతలు చాలా మంది చంద్రబాబుపై దుర్భాషలాడుతున్నా ఆయన నవ్వుతూ స్వీకరించారు. అదే ఆయనకు వరంగా మారింది. 2024 శాసనసభ ఎన్నికల్లో ఆయనకు సింపతీ తెచ్చి పెట్టడానికి అసెంబ్లీ సమావేశాల్లో మాటలు పడటం కూడా ఒక కారణమని అంగీకరించాలి. ఒక పొరుగున ఉన్న తెలంగాణలోనూ కేసీఆర్ శాసనసభకు వెళ్లడం లేదు. అక్కడ కూడా తన కంటే వయసులో, అనుభవంలో చిన్నవాడైన రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉండటంతో కేసీఆర్ శాసనసభ సమావేశాలకు దూరంగా ఉన్నారు. అయితే కేసీఆర్ కు ఒక అడ్వాంటేజీ ఉంది. కేసీఆర్ రాకపోయినా బలమైన గొంతుకలు వినిపించే నేతలు బీఆర్ఎస్ లో ఉన్నారు. కేసీఆర్ కు దీటుగా మాట్లాడే పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి హరీశ్ రావు,



జగదీశ్వర్ రెడ్డి వంటి వారు అధికార పక్షాన్ని ఇరుకున పెట్టగలరు. కానీ జగన్ కు ఉన్న పది మంది శాసనసభ్యుల్లో అటువంటి వారు లేకపోవడం కొంత ఇబ్బందికరమే. అయినా జగన్ శాసనసభకు వచ్చి అవమానాలు పడినా తర్వాత ఆనందం దక్కుతుందని వైసీపీ నేతలే ఆఫ్ ది రికార్డుగా వ్యాఖ్యానిస్తున్నారు. వైసీపీ అధినేత వైఎస్ జగన్ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విసిరిన సవాల్ కు ఏ మేరకు స్పందించాలన్నది చూడాలి. చంద్రబాబు దమ్ముంటే అసెంబ్లీలో చర్చకు రావాలని చంద్రబాబు వైసీపీ నేతలకు సవాల్ విసిరారు. ఎవరిది విధ్వంసమో? ఎవరిది అభివృద్ధో తేల్చుకుందామని అన్నారు. జగన్ శాసనసభకు వచ్చినా ఎద్దేవా చేస్తారు. ఆయన ప్రభుత్వ హయాంలో ప్రవేశపెట్టిన పథకాలు, అభివృద్ధి పనులలో జరిగిన అవినీతిని ప్రశ్నిస్తారు. పవన్ కల్యాణ్, లోకేశ్ లు మాత్రమే కాకుండా చంద్రబాబు ప్రాపకం పొందేందుకు, లోకేశ్ నుంచి మన్ననలను పొందేందుకు టీడీపీ నేతలు ఖచ్చితంగా రెచ్చిపోతారు. అది జగన్ కు అడ్వాంటేజీ అవుతుంది. కొద్ది సమయం అవమానాలు పడినా భవిష్యత్ లో రాజకీయంగా లాభం చేకూరుతుంది. కానీ జగన్ తన మొండి పట్టు వీడటం లేదు. తనకు ప్రతిపక్ష హోదా ఇస్తే తప్ప శాసనసభకు వెళ్లనని భీష్మించుకుని కూర్చున్నారు. కూటమి ప్రభుత్వం మాత్రం ప్రతిపక్ష హోదా నాలుగేళ్లు ఇవ్వను కాక ఇవ్వదు. కానీ జనం దృష్టిలో జగన్ శాసనసభకు గైర్హాజరవుతున్నారన్న పేరు మాత్రం మూటగట్టుకోక తప్పదు. దాని కంటే కొన్ని రోజులు అవమానాలు భరించడానికి జగన్ సిద్ధమయితే అది తమకు లాభిస్తుందని కొందరు వైసీపీ నేతలు చెబుతున్నప్పటికీ జగన్ చుట్టూ ఉన్న కోటరీ మాత్రం పడనివ్వడం లేదని తెలిసింది. జగన్ శాసనసభ కు వెళ్లనంత వరకూ కూటమి పార్టీ నేతలు సవాళ్ల మీద సవాళ్లు విసురుతూనే ఉంటారు. అంది వచ్చే అవకాశాన్ని జగన్ కావాలని కాదనుకుంటన్నట్లే కనిపిస్తుంది.

# సీబీఐకి సుగాలి ప్రీతి కేసు

**విజయవాడ, సెప్టెంబర్ 3, (లక్ష్యంన్యూస్)**

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సంచలన నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలో సంచలనం రేపిన సుగాలి ప్రీతి కేసును ఏపీ ప్రభుత్వం మరోసారి కేంద్ర దర్యాప్తు సంస్థకు (సీబీఐ) అప్పగిస్తూ నిర్ణయం తీసుకుంది. 2017 ఆగస్టు 18న సుగాలి ప్రీతి మృతదేహం.. కర్నూలులోని పాఠశాల వసతి గృహంలో ఫ్యాన్‌కు వేలాడుతూ కనిపించింది. ఈ ఘటన అప్పట్లో రాష్ట్రవ్యాప్తంగా సంచలనం రేపింది. ఆ తర్వాత వైసీపీ హయాంలో సుగాలి ప్రీతి కేసు సీబీఐకు అప్పగించారు. అయితే దర్యాప్తు తీరు సరిగా జరగకపోవటంతో.. ఈ కేసును మరోసారి రాష్ట్రంలో సంచలనం రేపిన సుగాలి ప్రీతి కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. సుగాలి ప్రీతి కేసును సీబీఐకు అప్పగించాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్ణయించింది. వైసీపీ హయాంలో ఈ కేసును సీబీఐకు అప్పగించారు. అయితే దర్యాప్తు సరిగా జరగలేదని భావిస్తున్న నేపథ్యంలో మరోసారి సీబీఐకు అప్పగించాలని నిర్ణయించింది. ఈ మేరకు కేంద్ర దర్యాప్తు సంస్థకు లేఖ రాయాలని ప్రభుత్వం భావిస్తున్నట్లు సమాచారం. గురువారం రోజున జరిగే ఏపీ కేబినెట్ సమావేశంలోనూ ఈ విషయంపై చర్చించనున్నట్లు సమాచారం. మరోవైపు 2017 ఆగస్టు 18వ తేదీన సుగాలి ప్రీతి మృతదేహం.. కర్నూలులోని పాఠశాల వసతి గృహంలో కనిపించింది. సీలింగ్ ఫ్యాన్‌కు వేలాడుతూ సుగాలి ప్రీతి మృతదేహం కనిపించడం అప్పట్లో సంచలనం రేపింది.మరోవైపు సుగాలి ప్రీతి తల్లి పార్వతి కూడా ఇటీవల ఈ విషయంపై ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ మీద సంచలన వ్యాఖ్యలు చేస్తున్న సంగతి తెలిసిందే. సుగాలి ప్రీతి కేసు వెలుగులోకి తీసుకురావటంలో పవన్ కళ్యాణ్ పాత్ర ఉంది. కర్నూలులో జనసేన కార్యకర్తలతో కలిసి పవన్ కళ్యాణ్ పోరాటంతోనే సుగాలి ప్రీతి కేసు చర్చనీయాంశమైంది. అయితే అప్పట్లో తనకు అండగా నిలిచిన, తన పోరాటానికి మద్దతుగా నిలిచిన పవన్ కళ్యాణ్ ఇప్పుడు పట్టించుకోవడం లేదంటూ సుగాలి ప్రీతి తల్లి పార్వతి ఆరోపిస్తున్నారు. అయితే జనసేన పోరాటంతోనే ఈ కేసు సీబీఐకు అప్పగించారని.. తమ పోరాటంతోనే సుగాలి ప్రీతి కుటుంబానికి స్థలం, పొలం . ఉద్యోగం కూడా వచ్చాయని పవన్ కళ్యాణ్ ఇటీవల ఓ సందర్భంలో వ్యాఖ్యానించారు. అలాంటి తమపై సుగాలి ప్రీతి తల్లి విమర్శలు చేయడం బాధకరమంటూ పవన్ కళ్యాణ్ కీలక వ్యాఖ్యలు చేశారు.సబ్బు, లిక్విడ్ అవసరమే లేదు గిన్నెలు క్లీన్ చేయడానికి బిర్యానీ ఆకులు ఉంటే చాలు,ఎలా వాడితే



వంటసామాన్లు మెరుస్తాయో తెలుసానేను చేసిన పోరాటాన్ని సుగాలి ప్రీతి తల్లి మర్చిపోవడం బాధాకరం: పవన్ కళ్యాణ్ఈ నేపథ్యంలో సుగాలి ప్రీతి తల్లి కూడా స్పందించారు. పవన్ కళ్యాణ్ వ్యాఖ్యలను ఉద్దేశిస్తూ ప్రభుత్వం ఇచ్చిన స్థలం, పొలం, ఉద్యోగం అన్నీ వెనక్కి ఇచ్చేస్తానని.. తన కుమార్తెను వెనక్కి తీసుకురాగలరా అని ప్రశ్నించారు. పవన్ కళ్యాణ్ తనకు అపాయింట్మెంట్ కూడా ఇవ్వటం లేదని ఆరోపించారు. ఈ పరిణామాల నేపథ్యంలో సుగాలి ప్రీతి కేసును సీబీఐకు అప్పగించాలంటూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్ణయం తీసుకోవటం ప్రాధాన్యం సంతరించుకుంది.

# విశాఖ చుట్టూ పార్టీల చక్కెర్లు

**విశాఖపట్టణం, సెప్టెంబర్ 3, (లక్ష్యంన్యూస్)**

సరిగ్గా గమనిస్తే ఏపీలోని ప్రధాన పొలిటికల్ పార్టీలన్నీ వైజాగ్ మీదే పూర్తి ఫోకస్‌తో పని చేస్తున్నాయి. వ్యూహాలు రచిస్తున్నాయి. ఇప్పటికే రాష్ట్రంలోని కొన్ని ప్రాంతాల్లో బలమైన ముద్ర వేసిన ఆయా పార్టీలు ఇప్పుడు వైజాగ్ తమ కార్య స్థానంగా చేసుకోవాలని చూస్తున్నాయి. వైజాగ్ నుంచి ఉత్తరాంధ్ర మొత్తం వ్యాపించాలనేది వాటి వ్యూహంగా స్పష్టం అవుతోంది. ప్రస్తుతం ఏపీలో టిడిపికి అత్యంత బలమైన ప్రాంతం ఏది అంటే అమరావతి అనే చెప్పాలి. 2019 నుంచి 2424 మధ్యలో జరిగిన పరిణామాలు అమరావతి ప్రాంతంలో టిడిపిని బలమైన శక్తిగా మార్చాయి. అక్కడ రైతులు గ్రామస్తులు టిడిపికి పూర్తి పట్టం కట్టారు. దానితో పాటు వైజాగ్‌ను కూడా తమ గుప్పెట్లో పెట్టుకుంటే రాజకీయంగా తిరుగు ఉండదని టిడిపి భావిస్తోంది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, టిడిపి భావి అధినేత నారా లోకేష్ పదే పదే వైజాగ్ వెళ్లడం పెద్ద కార్యక్రమాలన్నిటికీ వైజాగ్‌ని వేదిక చేసుకోవడం ఆ పార్టీ వ్యూహంపై స్పష్టతనిస్తోంది. అలాగే గూగుల్ టిసిఎస్ లాంటి కార్పొరేట్ కంపెనీలకు వైజాగ్‌ని కేంద్రంగా చేస్తూ ఈ రాష్ట్రంలో మరో సైబరాబాద్‌గా విశాఖకు గుర్తింపు తెచ్చే ప్రయత్నంలో తెలుగుదేశం ఉంది. అమరావతి తోపాటు వైజాగ్‌పై కూడా పూర్తి పట్టు సాధిస్తే భవిష్యత్తులో అడ్డే ఉండదనేది టిడిపి వ్యూహం అంటున్నారు ఎనలిస్ట్ లు రాయలసీమ జిల్లాల్లో బలంగా ఉన్న వైసిపి రాజధాని ప్రాంతంలో మాత్రం బాగా దెబ్బతింది. మూడు రాజధానుల బిల్లు తేవడం, అమరావతి రైతులపై నిర్బంధం వంటివి ఆ ప్రాంత ప్రజలు వైసిపికి దూరం జరిగేలా చేశాయి. ఇప్పటికీ అమరావతిపై పార్టీ స్టాండ్ ఏమిటి అనేది కింది స్థాయి నేతలకూ అర్థం కావడం లేదు. కానీ వైజాగ్‌ను మాత్రం తమ కార్యక్రమాలకు వేదికగా చేసుకోవాలని ఆ పార్టీ తీవ్రంగా ప్రయత్నించింది. తాము అధికారంలో ఉన్న ఐదేళ్లు వైజాగ్ చాలా ప్రాధాన్యత కల్పించింది. ఒకవేళ ఈ ఎన్నికల్లో వైసిపి గెలిచుంటే వైజాగ్‌నే ఏపీకి రాజధానిగా మార్చేసి ఉండేది. ఆ




మేరకు ఎన్నికల సమయంలో జగన్ మోహన్ రెడ్డి ఒకటికి రెండుసార్లు ప్రస్తావించారు కూడా.అయితే 2019-24 మధ్య పార్టీ కీలక నేతలు విజయసాయిరెడ్డి, ఎంపీ ఎంవీవీ సత్యనారాయణ లాంటి వాళ్ళ మధ్య కీచులాటలు రియల్ ఎస్టేట్ గొడవలు విశాఖలో పార్టీని దెబ్బతీశాయి. తర్వాత వైవీ సుబ్బారెడ్డిని అక్కడ కీలక నేతగా ఎస్టాబ్లిష్ చేసే ప్రయత్నం చేసినా అప్పటికే ప్రజల్లో వ్యతిరేకత వచ్చేసింది. 24 ఎన్నికల తర్వాత కొంతకాలం సైలెంట్‌గా ఉన్న వైసీపీ ఈమధ్య మళ్లీ దూకుడు పెంచుతోంది. బొత్స సత్యనారాయణ, గుడివాడ అమర్నాథ్ లాంటి మాజీ మంత్రులు విశాఖ నుంచే ప్రస్తుత ప్రభుత్వంపై ఎదురుదాడి మొదలుపెట్టారు. ఎలాగైనా ఉత్తరాంధ్రలో మళ్ళీ బలపడాలనేది వైసీపీ ఆలోచన. రాయలసీమలో తాము బలంగా ఉన్నామని ఉత్తరాంధ్రలో కూడా బలపడితే తమ కొట్టే ఉండదనేది వైసిపి వ్యూహంగా కనిపిస్తోంది అనే విశ్లేషణలు వెలువడుతున్నాయి.జనసేన మొదటి నుంచి వైజాగ్ మీద పూర్తి స్థాయిలో దృష్టి పెట్టింది. గోదావరి జిల్లాలు జనసేనకు అంతకుముందు ప్రజారాజ్యానికి అండగా ఉన్న మాట వాస్తవం. 2019 ఎన్నికల్లో ఆ పార్టీకి వచ్చిన ఒక్క సీటు కూడా తూర్పుగోదావరి జిల్లా నుంచి. అయినప్పటికీ విశాఖపై పవన్ కళ్యాణ్ ప్రత్యేక ప్రేమ చూపిస్తున్నారు. ఆ ఎన్నికల్లో ఆయన భీమవరంతోపాటుగా గాజువాక నుంచి కూడా పోటీ చేశారు. కానీ గెలిస్తే ఆయన అక్కడ స్థానికంగా ఉండరు అనే ప్రచారం ఎక్కువగా జరగడంతో గాజువాకలో ప్రజలు ఓటు వేయలేదు అని జనసేన చెబుతోంది.2019-2024 మధ్య పవన్ కల్యాణ్ వైజాగ్‌లో ముఖ్యమైన కార్యక్రమాలు చేపట్టే ప్రయత్నం చేశారు. అప్పట్లో నోవాటెల్ ఇన్సిడెంట్ ఆయనకు పెద్ద ప్రచారం కల్పించింది. ఇప్పుడు ఉప ముఖ్యమంత్రి అయిన తర్వాత కూడా ఆయన ఫోకస్ ఎక్కువగా ఉత్తరాంధ్ర మన్యం ప్రాంతాలపైన ఉంది. స్వయంగా అక్కడ పర్యటించడం, రోడ్లు వేయించడం వంటి కార్యక్రమాలతో పాటుగా ఇటీవల "సేన తో సేనాని" కార్యక్రమాన్ని కూడా వైజాగ్ లోనే నిర్వహించారు పవన్ కల్యాణ్. మెట్రోపాలిటన్ సిటీ అయినందన అన్ని అవకాశాలు ఉన్న విశాఖలో యంగ్ జనరేషన్ ని ఆకట్టుకుంటే జనసేనకు అడ్డే ఉండదనేది ఆయన ఆలోచన. గోదావరి జిల్లాల నుంచి ఉత్తరాంధ్ర వరకు జనసేన ముద్ర బలంగా వేసే వ్యూహంలో పవన్ కల్యాణ్ ఉన్నట్టు రాజకీయ విశ్లేషకుల అంచనా.ఎలాగైనా ఏపీలో బలపడాలని చూస్తున్న బిజెపికి మిగిలిన ఏకైక మార్గంగా వైజాగ్ కనిపిస్తోంది. అందుకే గతంలో కన్నా లక్ష్మీనారాయణ సోము వీర్రాజు ఇలాంటి వాళ్లకు బీజేపీ అధ్యక్ష పదవి కట్టబెట్టిన కమలం పార్టీ మొన్నటి వరకు ఒకప్పుడు వైజాగ్ ఎంపీగా పని చేసిన పురందేశ్వరి, ప్రస్తుతం వైజాగ్ వాసి మాధవ్‌కు రాష్ట్ర అధ్యక్ష పదవి ఇచ్చింది. వైజాగ్‌లో ఉత్తరాది రాష్ట్రాలకు సంబంధించిన జనాభా ఎక్కువగా ఉండటం వాళ్లలో బిజెపికి పట్టు ఉండడంతో ముందు ఆ ప్రాంతంలో బలపడితే తర్వాత నెమ్మదిగా ఏపీలోని మిగతా ప్రాంతాలకు విస్తరించ వచ్చనేది వారి ఆలోచన.ఉమ్మడి చిత్తూరు మినహా రాయలసీమలో వైసిపి, అమరావతి ప్రాంతంలో టీడీపీ, గోదావరి జిల్లాల్లో జనసేన బలంగా కనిపిస్తున్న ప్రస్తుత తరుణంలో వైజాగ్‌ను ఒక అవకాశంగా బీజేపీ భావిస్తోంది అన్న మాట వినిపిస్తోంది. జీవీఎల్ నరసింహారావు లాంటి బీజేపీ నేతలు కూడా నెమ్మదిగా వైజాగ్‌లో పార్టీని విస్తరించే ప్రయత్నం ఎప్పటి నుంచో చేస్తున్నారు. ఇలా అన్ని పార్టీలూ రాజకీయంగా వైజాగ్‌లో ముద్ర వేసే ప్రయత్నంలో పోటీ పడుతున్నాయి. ఇంతకూ వైజాగ్ సహా ఉత్తరాంధ్ర వాసులు ఏ పార్టీని అక్కున చేర్చుకుంటారో కాలమే తేల్చాలి.

## ప్రాణం కాపాడిన పచ్చబొట్టు

**మహబూబ్ నగర్, సెప్టెంబర్ 3, (లక్ష్యంన్యూస్)**

భూమి మీద నూకలు ఉంటే.. చావు చివరి అంచుదాక వెళ్ళినా సరే బతుకుదారు అంటారు పెద్దలు. ఇతడి విషయంలో కూడా అదే జరిగింది. అతడు తన చాతి మీద పొడిపించుకున్న నాయకుడి పచ్చబొట్టు ప్రాణాలు కాపాడింది. ఈ సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. రాజకీయాభిమానం ఒక్కోసారి ప్రాణాలు కూడా కాపాడుతుందని ఈ సంఘటన నిరూపించింది.ఉమ్మడి పాలమూరు జిల్లా వనపర్తి పట్టణంలో పీర్ల గుట్ట అనే ఓ ప్రాంతం ఉంది. ఈ ప్రాంతానికి చెందిన తైలం రమేష్ తెలంగాణ ఉద్యమకారుడు. పైగా ఇతడికి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అంటే ప్రాణం. అతని మీద ఉన్న ఇష్టంతో చాతి మీద పచ్చబొట్టు పొడిపించుకున్నారు. సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అని కూడా రాయించుకున్నారు. తెలంగాణ ఉద్యమంలో చురుకుగా పాల్గొన్న రమేష్.. భారత రాష్ట్ర సమితిలో కీలక కార్యకర్తగా పనిచేస్తున్నారు. కొంతకాలంగా రమేష్ హైదరాబాద్ లో ఉంటున్నారు. అక్కడ చిన్న చిన్న పనులు చేసుకుంటూ జీవిస్తున్నారు. సరిగ్గా మూడు రోజుల క్రితం వనపర్తి వచ్చారు. పీర్లగుట్ట ప్రాంతంలో డబుల్ బెడ్ రూమ్ కాలనీలో తమ బంధువులు నివాసం ఉంటుంటే అక్కడికి వెళ్లారు. ఆదివారం వారు టిఫిన్ పెట్టడంతో తిన్నారు. ఆ తర్వాత ఒకసారి అస్వాస్థతకు గురయ్యారు. కుటుంబ సభ్యులు కదిలించినప్పటికీ చలనం లేకపోవడంతో చనిపోయారని భావించారు.రమేష్ చనిపోయాడని కుటుంబ సభ్యులందరూ బంధువులకు సమాచారం అందించారు. అందరూ వచ్చిన తర్వాత అంత్యక్రియలకు ఏర్పాట్లు చేశారు. ఇదే విషయాన్ని నిరంజన్ రెడ్డికి కూడా చెప్పారు. రమేష్ గురించి నిరంజన్ రెడ్డికి తెలుసు కాబట్టి.. ఆయన అంత్యక్రియలకు హాజరు కావడానికి వచ్చారు. అయితే రమేష్ మృతదేహం పై తన పచ్చబొట్టు ఉండడాన్ని చూసి నిరంజన్ రెడ్డి చలించి పోయారు. అంతేకాదు రమేష్ శ్వాస తీసుకుంటున్నట్టు పచ్చబొట్టు ద్వారా నిరంజన్ రెడ్డికి అనిపించింది. వెంటనే అనుమానం వచ్చి.. రమేష్ మృతదేహం మీద ఉన్న పూలమాలలు మొత్తం తీయించారు. అతని పేరు పెట్టి పిలువగా కనురెప్పలు కదిలించినట్టు కనిపించింది. వెంటనే అతడిని ఆసుపత్రికి తరలించారు. ఆస్పత్రికి తీసుకెళ్లిన గంట తర్వాత రమేష్ కళ్ళు తెరిచాడు. దీంతో కుటుంబ సభ్యులు ఒక్కసారిగా ఆనందం వ్యక్తం చేశారు. మెరుగైన వైద్యం కోసం వనపర్తి నుంచి నిమ్స్ కు తరలించారు. ప్రస్తుతం ఆయన ఆరోగ్యం నిలకడగా ఉన్నట్టు తెలుస్తోంది. ఇదే విషయాన్ని నిరంజన్ రెడ్డి తన అంతరంగికులతో చెప్పుకుంటూ భావోద్వేగానికి గురయ్యారు. ఈ సంఘటన తర్వాత రాజకీయాభిమానం కూడా ఒక్కోసారి ప్రాణాలు కాపాడుతుందని నిరూపితమైంది. నిరంజన్ రెడ్డి ఆ సమయానికి రాకపోతే.. రమేష్ చాతి మీద ఉన్న పచ్చబొట్టు చూడకపోతే.. అతడు బతికేవాడు కాదు. బతికి ఉండగానే చితిమంటల్లో కాలేవాడు. అందుకే అంటారు భూమి మీద నూకలు ఉంటే స్మశానం వెళ్ళినా సరే తిరిగి వస్తారని.. రమేష్ విషయంలో అదే నిరూపితమైంది. ఎందుకంటే అతడికి భూమ్మీద నూకలు ఉన్నాయి.

# జీఎస్టీ వసూళ్లలో ఆంధ్రా రికార్డ్

**విజయవాడ, సెప్టెంబర్ 3, (లక్ష్యంన్యూస్)**
ఏపీలో కూటమి ప్రభుత్వం మరో సరికొత్త రికార్డు సృష్టించింది. జీఎస్టీ వసూళ్లలో గణనీయమైన వృద్ధి సాధించింది. గత ఏడాదితో పోల్చితే రికార్డు స్థాయిలో జీఎస్టీ వృద్ధి నమోదు అయింది. దేశ సగటు వృద్ధి పది శాతం కాగా.. ఏపీలో రెట్టింపు వృద్ధి ఉంది. కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత జీఎస్టి వసూళ్లలో వెనుకబడి ఉంది. దీంతో విపక్షం సైతం దీనిని ప్రచారాస్త్రంగా మార్చుకుంది. దానికి కారణం లేకపోలేదు. అధికారంలోకి వస్తే సంపద సృష్టిస్తామని చంద్రబాబు హామీ ఇచ్చారు. జీఎస్టీ వసూళ్లలో వెనుకబాటు కనిపించడంతో.. ఇదే నా సంపద సృష్టి అని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రశ్నించడం ప్రారంభించింది. దీనికి సమాధానం కూడా ఇవ్వలేకపోయింది కూటమి. అయితే గత ఏడాదిగా చేసిన ప్రయత్నం గత నెల నుంచి కనిపించింది. జూలై నెలలో జీఎస్టీ వసూళ్లలో పురోగతి ప్రారంభం అయింది. ఆగస్టు నెలకు సంబంధించి ఏకంగా 21% వృద్ధి కనిపించడం విశేషం.దేశంలో జీఎస్టీ వృద్ధి గత ఏడాదితో పోల్చుకుంటే 10% పెరిగింది. కానీ ఏపీకి వచ్చేసరికి 21 శాతానికి పెరగడం మాత్రం గుర్తించాల్సిన అంశం. 2025 ఆగస్టులో రూ.3989 కోట్ల రాబడి వచ్చింది జిఎస్టి ద్వారా. దేశంలో జీఎస్టీ అమల్లోకి వచ్చాక ఇదే అత్యధిక రాబడి అని అధికారులు చెబుతున్నారు. దేశంలో ఇతర రాష్ట్రాల కంటే చాలా ఎక్కువ. సిక్కిం, అరుణాచల్ ప్రదేశ్, మేఘాలయ, అండమాన్ నికోబార్ దీవులను మినహాయిస్తే జీఎస్టీ వసూళ్లలో ఏపీ అగ్రస్థానంలో ఉంది. గత ఏడాది ఆగస్టులో జిఎస్టి వసూలు రూ.3298 కోట్లు రాగా.. ఈ ఏడాది అదే ఆగస్టులో రూ.3989 కోట్లు రావడం విశేషం.2018 నుంచి జిఎస్టి అమల్లోకి వచ్చింది. అయితే కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత సంపద సృష్టిస్తామని చంద్రబాబు ప్రకటనలు చేశారు. క్షేత్రస్థాయిలో జీఎస్టీ వసూలు చూస్తుంటే మాత్రం ఇబ్బందికరంగా ఉన్నాయి. వాస్తవానికి 2023 ఆగస్టు తో పోలిస్తే.. 2024 ఆగస్టులో నికర జీఎస్టీ వసూలు 14.38 శాతానికి పెరిగాయి. స్థూల జీఎస్టీ వసూళ్లు అయితే 14.67% వృద్ధిని నమోదు చేశాయి. అయినా సరే రాష్ట్ర ప్రభుత్వం పై విమర్శలు తప్పలేదు. 2024 ఏప్రిల్ నుంచి ఆగస్టు వరకు జీఎస్టీ ద్వారా రూ.21,164 కోట్ల ఆదాయం వచ్చింది.. అదే 2025లో ఇది రూ.22352 కోట్లకు చేరింది. అదే సమయంలో ఇంధన రంగంలో కూడా వృద్ధి పెరిగింది. ఆగస్టు నెలలో జీఎస్టీ వసూళ్ల వివరాలు చెప్పేందుకు ముందుకు వచ్చారు వాణిజ్య పనుల శాఖ చీఫ్ కమిషనర్ బాబు. గత ఏడాదితో పోలిస్తే వసూళ్లు బాగా పెరిగాయని.. పెట్రోల్ అమ్మకాలు పెరగడం వల్ల కూడా ప్రభుత్వానికి ఆదాయం పెరిగిందని చెప్పుకొచ్చారు. ఈ ఏడాది ఏప్రిల్ నుంచి ఆగస్టు వరకు జీఎస్టీ పెరుగుతూ వచ్చిందని గుర్తు చేశారు. వాస్తవానికి కూటమి అధికారంలోకి వచ్చిన తరువాత జీఎస్టీ వసూళ్లు కొన్ని నెలల పాటు తగ్గాయి. దీనిపై విమర్శలు రావడంతో సీఎం చంద్రబాబు స్పందించారు. వరుసగా సమీక్షలు నిర్వహించారు. అవి ఫలితం ఇవ్వడం ప్రారంభించాయి. జీఎస్టీ లో పెరుగుదల మొదలైంది.

# భగ్గుమంటున్న బంగారం

**హైదరాబాద్, సెప్టెంబర్ 3, (లక్ష్యంన్యూస్)**
బాబోయ్ బంగారం భగ్గుమంటోంది. సామాన్యులకు అందనంత ఎత్తుకు ఎగబాకుతోంది. ఆగస్టు నెల చివరి పది రోజుల్లోనే భారతదేశంలో బంగారం ధర 100 గ్రాములకు రూ. 30,000 కంటే ఎక్కువ పెరిగింది. ఇది ఇటీవలి నెలల్లో జరిగిన అతిపెద్ద ర్యాలీలలో ఒకటి అని పలువురు మార్కెట్ విశ్లేషకులు చెబుతున్నారు.. వచ్చే సీజన్‌కు ముందు ఎక్కువ మంది బంగారం, వెండిని కొనుగోలు చేస్తారనే అంచనాలు ప్రధానంగా బంగారం ధరలు పెరగడానికి కారణం. అంతేకాదు.. దసరా, దీపావళి వంటి పండుగలు వస్తున్నందున వినియోగదారుల డిమాండ్ పెరగడం వల్ల భారతదేశంలో బంగారం ధరలు చారిత్రాత్మక స్థాయికి పెరుగుతాయని నిపుణులు అంచనా వేస్తున్నారు. 24 క్యారెట్ల బంగారం అత్యంత ఖరీదైన బంగారం. దీనిని సాధారణంగా పెట్టుబడి ప్రయోజనాల కోసం ఉపయోగిస్తారు. ఇకపోతే, 22 క్యారెట్ల బంగారం, 18 క్యారెట్ల బంగారం ప్రధానంగా ఆభరణాల కోసం ఉపయోగిస్తారు. ఈ క్రమంలోనే చరిత్రలో ఎన్నడూ లేని విధంగా బంగారం ధర లక్షా పదివేల రూపాయల చేరువకు వచ్చేసింది. బంగారం ధర విపరీతంగా పెరగడానికి ప్రధానంగా అంతర్జాతీయ మార్కెట్లలో నెలకొన్నటువంటి పరిస్థితులే కారణమని చెప్పవచ్చు.సెప్టెంబర్ మూడవ తేదీ బుధవారం బంగారం ధర సరికొత్త రికార్డును సృష్టించింది. 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర ఏకంగా రూ.1,06,100లకు చేరింది. 22 క్యారెట్ల 10గ్రాముల బంగారం ధర రూ.97,260లుగా ఉంది. 18 క్యారెట్లతో ఉండే 10గ్రాముల బంగారం ధర రూ. 79,580లు పలుకుతోంది.ఢిల్లీలో 24 క్యారెట్ల పసిడి ధర రూ.1,06,250లుగా ఉంది. అదే 22 క్యారెట్ల 10గ్రాముల బంగారం ధర రూ.97,410లుగా ఉంది.ముంబైలో 24 క్యారెట్ల పసిడి ధర రూ.1,06,100లుగా ఉంది. అదే 22 క్యారెట్ల ధర రూ.97,260 ఉంది.చెన్నైలో 24 క్యారెట్ల ధర రూ.1,06,100ఉండగా.. 22 క్యారెట్ల ధర రూ.97,260 గా ఉంది.బెంగళూరులో 24 క్యారెట్ల ధర రూ.1,06,100లు ఉండగా, అదే 22 క్యారెట్ల ధర రూ.97,260 గా ఉంది. హైదరాబాద్‌లో 24 క్యారెట్ల బంగారం పదిగ్రాముల ధర



రూ.1,06,100 ఉంటే.. 22 క్యారెట్ల ధర రూ.97,260 లుగా ఉంది. విజయవాడ, విశాఖపట్నంలో 24 క్యారెట్ల గోల్డ్ ధర రూ.1,06,100 ఉంటే.. 22 క్యారెట్ల ధర రూ.97,260 లుగా ఉంది.ఇక, ఇవాళ్టి వెండి ధర విషయానికి వస్తే.. పసిడితో పాటుగానే వెండి కూడా పరుగులు పెడుతోంది. వెండి గ్రాము ధర రూ.136.20లు ఉండగా, కిలో వెండి ధర రూ. 1,36,200లు ధర పలుకుతోంది.

## గంజాయి స్మగ్లింగ్

# ఆధారంగా ఘాటి


బాహుబలి, అరుంధతి తర్వాత 'ఘాటి'తో మరోసారి తన పవర్ చూపేందుకు అనుష్క సిద్ధమయ్యారు. క్రిష్ జాగర్లమూడి దర్శకత్వంలో ఆమె నటించిన ఈ చిత్రం సెప్టెంబర్ 5న ప్రేక్షకుల ముందుకురానుంది. అయితే, ఈ సినిమా ట్ఐలర్ విడుదలైన నాటినుంచి అనుష్క నటనను పుష్పలోని అల్లు అర్జున్ పాత్రతో పోలుస్తూ కొన్ని పోస్టులు వెలువెడుతున్నాయి.ఈ సినిమాలో అనుష్క గంజాయి స్మగ్లింగ్ చేసే ఘాటి శీలావతిగా కనిపించున్నారు. తాము చేస్తున్న పని తప్పని తెలుసుకొని ఆ నేర వృత్తి నుంచి బయటకొచ్చి.. గంజాయి ముఠాను నడిపించే వ్యవస్థపై తిరుగుబాటు- చేసే పవర్‌ఫుల్ పాత్రగా క్రిష్ దీన్ని తీర్చిదిద్దారు. 'పుష్ప'లోనూ ఎర్ర చందనం స్మగ్లింగ్ చేసే పాత్రలో అల్లు అర్జున్ కనిపించిన విషయం తెలిసిందే. తాజా ఇంటర్వ్యూలో అనుష్క ఈ క్రాస్ ఓవర్‌పై స్పందించారు. ఇది చాలా మంచి ఐడియా అని.. అదే జరిగితే ఆడియన్స్‌కు థ్రిల్ ఖాయమన్నారు. క్రిష్ దర్శకత్వంలో మరోసారి నటించడంపై అనుష్క స్పందించారు. వేదం సినిమాలో సరోజ పాత్ర ఇప్పుడు 'ఘాటి'లో శీలావతి.. రెండింటినీ నేను ఎప్పటికీ మర్చిపోలేను. క్రిష్ నన్ను నమ్మి ఇలాంటి అవకాశం ఇవ్వడం గౌరవంగా ఉంది. 2023లో నాకు 'ఘాటి' గురించి చెప్పారు. ఆసక్తిగా అనిపించింది. నా కెరీర్‌లో గుర్తుండిపోయే పాత్రల్లో ఇదీ ఒకటవుతుందని తెలిపారు. 'పుష్ప', 'ఘాటి'లపై దర్శకుడు క్రిష్ తాజాగా ఓ ఇంటర్వ్యూలో మాట్లాడారు. నేను ఏ సినిమా తీసినా సొసైటీపై నిబద్ధతతోనే తీస్తాను. 'పుష్ప' సినిమా ఒక వ్యక్తి స్వాగ్‌ను చూపుతూ తీసిన చిత్రం. అల్లు అర్జున్ అందులో అద్భుతంగా నటించారు. సుకుమార్ దాన్ని గొప్పగా చిత్రీకరించారు. వైల్డ్‌ఫైర్ అనే దాన్ని ప్రపంచానికి చూపించారు. అది ఒకతరహా.. 'ఘాటి' మరో రకమైన




చిత్రం. ప్రస్తుతం సమాజంలో గంజాయి వల్ల ఎన్నో ఘోరాలు జరుగుతున్నాయి. ఈ గంజాయి స్మగ్లింగ్ వెనక చాలా జరుగుతుంది. దీనికి ఎంతోమంది బలైపోతున్నారు. ఈ అంశంపై నేను దీన్ని రూపొందించానని తెలిపారు.

## మార్పు మన ఇంటినుంచే

# మొదలు కావాలి




## - నటి కృతి సనన్ వెల్లడి

హీరోయిన్ కృతి సనన్ మరో ఘనత సాధించారు. 'ఐక్యరాజ్యసమితి పాపులేషన్ ఫండ్' ఇండియాకు లింగ సమానత్వ గౌరవ ా య ి బా రి గా ఎం పి క య్యా రు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ చిత్ర పరిశ్రమలో లింగ వివక్షపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఇండస్ట్రీలో హీరోలకు ఉన్నన్ని సౌకర్యాలు వీ ా రో ం ు న్ ల క ు ఉండవని ఆమె తెలిపారు. సౌకర్యాల విషయంలోనే కాదు.. నటీనటులను గౌరవించడంలోనూ అసమానత చూపుతారు. హీరోలకు పెద్దకార్లు, విలాసవంతమైన గదులు కేటాయిస్తారు. ఇది చాలా చిన్న విషయాలే కావచ్చు. కానీ, అలా ఎందుకు చేస్తారని బాధపడతాను. కేవలం కార్లు, సౌకర్యాల గురించే కాదు మహిళలను తక్కువ చేసి చూడడం గురించి నేను మాట్లాడుతున్నాను. హీరోలతో సమానమైన గౌరవానికి మేం కూడా అర్హులమే. షూటింగ్ విషయంలోనూ ఇలానే జరుగుతుంది. హీరోలు సెట్స్‌కు ఆలస్యంగా వస్తారు. కానీ, హీరోయిన్లు మాత్రం -టైం కంటే ముందే వెళ్లి వారి కోసం ఎదురుచూస్తూ ఉండాలి. అసిస్టెంట్ డైరెక్టర్లు నన్ను ముందే సెట్స్‌కు రావాలని పిలుస్తారు. హీరోలకు మాత్రం ఆ మాట చెప్పలేరు. ఇలాంటి ఆలోచనా విధానంలోనే మార్పు రావాలని కృతిసనన్ అభిప్రాయపడ్డారు. ఇక తన తల్లి గురించి కృతి కొన్ని విషయాలను ప్రస్తావించారు. ఆమె ఎంతో కష్టపడి ఉన్నతస్థాయికి వచ్చినట్లు- తెలిపారు. మా అమ్మ పెరిగిన వాతావరణంలో పురుషులను ఎక్కువగా గౌరవించేవారు. మహిళలు అంటే కేవలం వంట గదికే పరిమితం అని భావించేవారు. ఈత, నృత్యం నేర్చుకోవాలని ఆమె అప్పట్లో ఎన్నో కలలు కన్నది.. కానీ, కుదర్లేదు. చదువు కోసం పోరాటం చేసింది. ఇప్పుడు ఆమె ప్రొఫెసర్. ఆ పోరాటస్ఫూర్తితోనే నన్ను, నా సోదరిని పెంచింది. మాకు ఎలాంటి నిబంధనలు పెట్టకుండా స్వేచ్ఛనిచ్చిందఅని తెలిపారు. మార్పు ముందు ఇంట్లో నుంచే ప్రారంభం కావాలని కృతి అన్నారు.

# ఇక అమరావతి పరుగులు



**అమరావతి, సెప్టెంబర్ 3, (లక్ష్యంన్యూస్)**
అమరావతి నిర్మాణ పనులను వేగవంతం చేయాలని ఏపీ సర్కారు నిర్ణయించింది. ఇందుకోసం స్పెషల్ పర్పస్ వెహికల్ ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకుంది. సీఎం నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన సీఆర్డీఏ అథారిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో మొత్తం ఏడు అంశాలకు ఆమోదం తెలిపారు. అలాగే స్పెషల్ పర్పస్ వెహికల్ పరిధిలోకి బయో డిజైన్ ప్రాజెక్టును కూడా చేర్చాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు.ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిని ప్రపంచస్థాయి నగరంగా తీర్చిదిద్దేలా ఏపీ సర్కారు అడుగులు వేస్తోంది. ఈ క్రమంలోనే ఏపీ ప్రభుత్వం తాజాగా కీలక నిర్ణయం తీసుకుంది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన మంగళవారం 52వ సీఆర్డీఏ అథారిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో అమరావతి నిర్మాణ పనులపై ప్రధానంగా దృష్టి సారించారు. రాజధాని అమరావతిలో కీలక నిర్మాణాలను వేగంగా పూర్తి చేయాలని చంద్రబాబు ఈ సందర్భంగా అధికారులను ఆదేశించారు. అలాగే సీఆర్డీఏ అథారిటీ సమావేశంలో ఏడు అంశాలకు ఆమోదం లభించింది. అమరావతిలో కీలక ప్రాజెక్టులు త్వరితగతిన కార్యరూపం దాల్చేలా స్పెషల్ పర్పస్ వెహికల్ ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ఈ క్రమంలోనే సీఎం నారా చంద్రబాబు నాయుడు కీలక నిర్ణయం తీసుకున్నారు.ఈ స్పెషల్ పర్పస్ వెహికల్ పరిధిలోకి బయో డిజైన్ ప్రాజెక్టును కూడా తీసుకురావాలని సీఆర్డీఏ అధికారులను ఆదేశించారు. అమరావతిలో హెల్త్ సిటీ నిర్మాణం చేపట్టాలని నిర్ణయించిన సంగతి తెలిసిందే. ఈ హెల్త్ సిటీ పరిధిలోనే బయో డిజైన్ ప్రాజెక్టు ఏర్పాటు కానుంది. ఈ బయో డిజైన్ ప్రాజెక్టు ద్వారా ప్రజారోగ్య సేవలు అందిస్తారు. ఈ ప్రాజెక్టులో భాగస్వామ్యులు అయ్యేందుకు ఏడు దేశాల నిపుణులు, సంస్థలు సిద్ధంగా ఉన్నాయని చంద్రబాబు వివరించారు. ఈ నేపథ్యంలో బయో డిజైన్ ప్రాజెక్టును కూడా స్పెషల్ పర్పస్ వెహికల్ పరిధిలోకి తేవాలని ఆదేశించారు.మరోవైపు అమరావతిలో గ్రీన్ ఫీల్డ్ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టు, ఎన్టీఆర్ విగ్రహం, స్పోర్ట్స్ సిటీ, ఐకానిక్ బ్రిడ్జి, స్మార్ట్ ఇండస్ట్రీస్, రోప్ వే, రివర్ ఫ్రంట్, ఇన్నర్ రింగ్ రోడ్ వంటి ప్రాజెక్టులు చేపడుతున్న సంగతి తెలిసిందే. ఈ ప్రాజెక్టుల కోసం స్పెషల్ పర్పస్ వెహికల్ దోహదపడుతుంది. ఆయా ప్రాజెక్టుల డిజైన్ దగ్గర నుంచి రెవెన్యూ జనరేషన్, నిర్మాణం పూర్తి అయ్యేంత వరకు ఎస్పీవీనే పూర్తి బాధ్యత వహించనుంది.మరోవైపు అమరావతి రాజధాని ప్రాంతంలో అర్బన్ డిజైన్లు, ఆర్కిటెక్చరల్ గైడ్ లైన్స్ మీద చంద్రబాబు కీలక సూచనలు చేశారు. డిజైన్లను ఆమోదించే సమయంలో జాగ్రత్తలు తీసుకోవాలని.. అమరావతి ఆకర్షణీయంగా కన్పించేలా ఉండాలని సూచించారు. ప్రతి కట్టడమూ ప్రజలను ఆకర్షించేలా ఉండాలని స్పష్టం చేశారు. రాజధాని పరిధిలో కన్వెన్షన్ సెంటర్ల నిర్మాణం కోసం ముందుకొచ్చిన సంస్థలకు భూములు ఇచ్చేందుకు సీఎం అంగీకారం తెలిపారు. మాస్టర్ ప్లాన్ అవసరాలకు అనుగుణంగా భూ సేకరణ చేపట్టాలంటే రైతులతో మాట్లాడి.. వారికి ఎలాంటి ఇబ్బంది కలిగించకుండా చేపట్టాలని స్పష్టం చేశారు.

## ట్విట్టర్ లో

# మోడీ తర్వాత జూనియరే...

**హైదరాబాద్, సెప్టెంబర్ 3, (లక్ష్యంన్యూస్)**
అప్పట్లో తెలంగాణ రాష్ట్రంలో శాసనసభ ఎన్నికలకు ముందు కేంద్ర హోంశాఖ మంత్రి హైదరాబాద్ వచ్చారు. పార్టీకి సంబంధించిన మీటింగ్ నిర్వహించారు. ఆ తర్వాత జూనియర్ ఎన్టీఆర్ ను కలుసుకున్నారు. ఆయనతో చాలాసేపు మాట్లాడారు. అప్పట్లో ఈ చర్చ సంచలనం కలిగించింది. ఒకానొక దశలో జూనియర్ ఎన్టీఆర్ రాజకీయ ప్రవేశం చేస్తారని వార్తలు కూడా వచ్చాయి. కానీ అవి అంతటితోనే ఆగిపోయాయి. అయితే ఇప్పుడు జూనియర్ ఎన్టీఆర్ ఏకంగా నేషనల్ వైడ్ సెలబ్రిటీ అయిపోయారు. అంతేకాదు నరేంద్ర మోడీ తర్వాత స్థానాన్ని ఆక్రమించారు.ఇటీవల ఓ ఎమ్మెల్యే జూనియర్ ఎన్టీఆర్ మీద తీవ్రస్థాయిలో వ్యాఖ్యలు చేసిన నేపథ్యంలో.. ఆయన గురించి చర్చ జరిగింది. ఒకానొక దశలో జూనియర్ ఎన్టీఆర్ అభిమానులు తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేసి.. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఎదుట ఆందోళన నిర్వహించారు.. ఆ వ్యవహారం వల్ల జూనియర్ ఎన్టీఆర్ గురించి తీవ్రస్థాయిలో చర్చ జరిగింది. వైసిపి ఈ గొడవ మీద పెట్రోల్ పోసింది. ఫలితంగా కొద్దిరోజులపాటు మీడియాలో చర్చనీయాంశంగా మారింది. జాతీయ మీడియా సంస్థలు ఈ వార్తకు విపరీతమైన ప్రయారిటీ ఇచ్చాయి. ఎందుకంటే అప్పటికే వార్ సినిమా విడుదలైన నేపథ్యంలో.. నేషనల్ మీడియా ఎక్కువగా ఈ విషయం మీద ఫోకస్ చేసింది.జరిగిన గొడవను పక్కనపెడితే ఈ వ్యవహారం వల్ల జూనియర్ ఎన్టీఆర్ ఒకసారిగా నేషనల్ లెవెల్ లో సెలబ్రిటీ అయిపోయారు. ట్విట్టర్ వేదికగా ఆగస్టు నెలలో మనదేశంలో అత్యధికంగా చర్చించుకున్న ప్రముఖుల జాబితాలో నరేంద్ర మోడీ ఫస్ట్ ప్లేస్ లో నిలిచారు. ఇక జూలైలో మూడో స్థానంలో ఉన్న జూనియర్ ఎన్టీఆర్.. ఆగస్టు నెలలో రెండవ స్థానానికి వచ్చారు. ఆగస్టు ఒకటి నుంచి 31 వరకు ఎక్స్ సమాచారాన్ని.. దేశంలో ఉన్న యూజర్ల పోస్టులను లెక్కలోకి తీసుకుంటే ఈ ర్యాంకులు ఇచ్చినట్టు తెలుస్తోంది. జూనియర్ ఎన్టీఆర్ తర్వాత తమిళ హీరో విజయ్.. ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్.. టీమిండియా ఆటగాడు గిల్.. కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీ.. స్టార్ క్రికెటర్ విరాట్ కోహ్లీ.. టాలీవుడ్ నటుడు మహేష్ బాబు.. లెజెండరీ క్రికెటర్ ధోని.. తమిళ దిగ్గజ కథానాయకుడు రజనీకాంత్ అన్నారు. జూనియర్ ఎన్టీఆర్ ఏకంగా ట్విట్టర్లో నరేంద్ర మోడీ తర్వాత స్థానంలో నిలవడం పట్ల ఆయన అభిమానులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.ఇటీవల ఓ ఎమ్మెల్యే చేసిన వ్యాఖ్యల నేపథ్యంలో జూనియర్ ఎన్టీఆర్ అభిమానులు తీవ్రంగా స్పందించారు.. సామాజిక మాధ్యమాలలో ఒక యుద్ధాన్ని నడిపారు. జూనియర్ ఎన్టీఆర్ కు వ్యతిరేకంగా వ్యాఖ్యల చేసిన వారిని ఒక ఆట ఆడుకున్నారు. పైగా ఆ సమయంలో వార్ సినిమా కూడా విడుదల కావడంతో జూనియర్ ఎన్టీఆర్ అభిమానులు రెచ్చిపోయారు. అందువల్లే ఆయన ట్విట్టర్లో సెకండ్ స్థానాన్ని దక్కించుకున్నారు.

# లాభాల్లో స్టాక్ మార్కెట్..



భారత దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు బుధవారం నాడు లాభాలతో ముగిశాయి. లోహరంగంలో కొనుగోళ్లు, జీఎస్టీ సానుకూల ప్రభావం, అంతర్జాతీయ మార్కెట్ ధోరణి వంటి అంశాలను మార్కెట్ ను బలపర్చాయి.సెన్సెక్స్ 409 పాయింట్లు పెరగ్గా.. నిఫ్టీ 24,700 సూచికను దాటింది.

Printed,Published and owned by CHALLA MADHUSUDHANA RAO,and Printed at VEERENDRA GRAPHICSD.NO.8-25-33, NTR Nagar, 2nd Line, Guntur - 522001. Guntur Dist, A.P. and Published at D.No.8-25-33, NTR Nagar, 2nd Line, Guntur - 522001, Guntur Dist, A.P. R.N.I. No. APTEL/2013/48712 Editor : CHALLA MADHUSUDHANA RAO